ప్రతినిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గుతేలుస్తూ సమకాలిన అంశాలను విశ్లేషణతో ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు(అడ్వర్టైస్‌మెంట్స్ ) కొరకు సంప్రదించండి.
Publisher & Editior:9391690609,office:7893003409
aksharamtsnews@gmail.com https://www.facebook.com/aksharamnewspaper/ https://epaper.aksharamtelugudaily.com/

www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
శనివారం 4 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 228 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సీఈఓ వికాస్‌రాజ్‌ని కలిసిన జూపల్లి కృష్ణారావు




2లో..

# విచక్షణ జ్ఞానంతో ఓటు వేయాలి.. లేదంటే
# ఐదేండ్లు బాధపడాలి



డాక్టర్ సంజయ్ నా ప్రాణాలు కాపాడిండు.. ఆయనకు మీ ఆశీర్వాదం కావాలె
బీడీ కార్మికులు రంది పడొద్దు.. ఎమోషనల్ అయిన సీఎం కేసీఆర్
ఇది ఆర్మూర్ జనమా.. ప్రభంజనమా.. జీవన్ రెడ్డిపై సీఎం కేసీఆర్ ప్రశంసల వర్షం






ముథోల్ (అక్షరం న్యూస్)
ఎన్నికల్లో విచక్షణ జ్ఞానంతో ఓటు వేయాలి.. లేదంటే ఐదేండ్లు బాధపడాల్సి వస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. సరైన పార్టీకి ఓటు వేస్తేనే సరైన భవిష్యత్ ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. ముథోల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పార్టీ అభ్యర్థి విఠల్ రెడ్డికి మద్దతుగా కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

మన దేశంలో ప్రజాస్వామ్యం వచ్చి 75 ఏండ్లు అవుతుందని కేసీఆర్ తెలిపారు. ఎన్నికలు రాగానే ఆగమాగం అవుతున్నారు. అబద్ధాలు చెప్పుడు, నిందలు వేయడం సహజమైంది. ప్రజాస్వామ్య ప్రక్రియకు రావాల్సిన పరిణితి మన దేశంలో రావడం లేదు. ఏ దేశంలో అయితే ప్రజాస్వామ్య పరిణితి వచ్చిందో ఆ దేశాలు బాగా పురోగతి చెంది ముందుకు పోతున్నాయి. ఎన్నికలు చాలా వస్తాయి. చాలా పోతాయి. ఓట్లు పడుతాయి. ఎవరో ఒకరు గెలుస్తరు. పార్టీకి ఒక్కరే నిలబడుతారు. బీఆర్ఎస్ తరపున విఠల్ రెడ్డి ఉన్నారు. వేరే పార్టీలో కూడా ఎవరో ఒకరు ఉంటారు. 30న ఓట్లు వేస్తరు. 3న లెక్క అయిపోతాయి. ఎవరో ఒకరు గెలుస్తరు. అది తప్పదు అని కేసీఆర్ అన్నారు. కానీ మీ బిడ్డగా తెలంగాణ తెచ్చిన నాయకుడిగా, బాధ్యత ఉంది కాబట్టి చెబుతున్నా.. ఎందంటే.. ఎన్నికల్లో ఒక వ్యక్తి నిలబడుతాడు. మంచి, చెడు, అతని గుణగణాలు ఆలోచించాలి.

మిగతా 2లో..

## తెలంగాణ ద్రోహులంతా ఏకమైండ్రు.

### వాళ్లతో జాగ్రత్త.. సంగారెడ్డిలో హరీష్‌రావు సంచలన వ్యాఖ్యలు!



సంగారెడ్డి: కాంగ్రెస్, బీజేపీలపై మంత్రి హరీష్‌రావు విమర్శల వర్షం కురిపించారు. సంగారెడ్డిలో పార్టీ శ్రేణులతో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మంత్రి ఇంకా ఏమన్నారంటే.. 'ఖర్గే సంగారెడ్డికి వస్తే ఆయన బహిరంగసభకు ఇప్పుడు మన పార్టీ మీటింగ్‌కు వచ్చిన కార్యకర్తలంత మంది గూడా రాలేరు. అది మన బలం. మనం గట్టిగ కార్యరంగంలోకి దిగితే జగ్గారెడ్డి గాల్లో కొట్టుకుపోతడు. సంగారెడ్డిలో అభివృద్ధి కొనసాగాలంటే గులాబీ జెండా ఎగరాలె. ఇటీవల రాష్ట్రంల కొన్ని సర్వేలు వచ్చినయ్. ఆ సర్వేలు హ్యాట్రిక్ సీఎం కేసీఆరే అని చెప్పినయ్. సంగారెడ్డిలో గులాబీ జెండా ఉంటే అభివృద్ధిలో దూసుకుపోవచ్చు' అని చెప్పారు.'జగ్గారెడ్డి గత ఎన్నికలప్పుడు మందుతాగి సత్తనని చెప్పి ఓట్లు దండుకున్నడు. గల్లీకి ఒక ఏటీఎం పెడుత, ఇంటికో కార్డు ఇస్త, ఎన్ని పైసలు కావాలంటే అన్ని డ్రా చేసుకోవచ్చు అని చెప్పిండు. మరి ఏటీఎంలు పెట్టిండ్రా..? కార్డులు వచ్చినయా..?

మిగతా 2లో..

## గంగవ్వకు అర్థమైనట్లు.. కాంగ్రెస్,
# బీజేపోళ్లకు అర్థమైతలే



హైదరాబాద్ : హైదరాబాద్ నగరం అమెరికా, న్యూయార్క్‌లా తయారైందని రజనీకాంత్, సన్నీడియోల్, లయ అంటుంటే.. కాంగ్రెస్, బీజేపోళ్లకు మాత్రం అర్థమైతలేదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. చివరకు గంగవ్వ కూడా దుబాయ్ కంటే హైదరాబాదే బాగుందని అన్నారని కేటీఆర్ తెలిపారు. ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన గోవర్ధన్, హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, దాసోజు శ్రవణ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. తొమ్మిదిన్నరేండ్ల కింద రాష్ట్రం ఏర్పడ్డప్పుడు హైదరాబాద్‌లో చాలా మందికి అనుమానాలు ఉండే. ఏం జరుగుతది, ఎట్లయితది అని.. హైదరాబాద్ మహానగరం విశ్వనగరంగా ఎదిగే క్రమంలో ఒక్కొక్కటి చేసుకుంటూ పోతున్నాం. కరెంట్ సమస్యను పరిష్కరించుకున్నాం.

మిగతా 2లో..

## సీపీఎం బాటలోనే సీపీఐ

పొత్తు నిర్ణయం అధిష్టానానిదే..
పొత్తు ధర్మం పాటించని కాంగ్రెస్: కూనంనేని సాంబశివరావు



2లో..

9 వరకు వర్షాలు పలు జిల్లాల్లో
## తేలికపాటి వానలు



2లో..

## ముదిరాజ్‌లకు సముచితస్థానం

కాసానితో సహా పార్టీలో చేరిన అందరికీ మంచి అవకాశాలు
ఈటల రాజేందర్ వెళ్లినా అంతకంటే పెద్ద నాయకులొచ్చారు
బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్
బీఆర్ఎస్‌లో చేరిన కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ తదితరులు
గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన సీఎం కేసీఆర్



2లో..

## విచక్షణ జ్ఞానంతో ఓటు వేయాలి.. లేదంటే

# ఐదేండ్లు బాధపడాలి

అంతే కాకుండా ఆ వ్యక్తి వెనుకాల ఏ పార్టీ ఉంది. పార్టీకి చరిత్ర ఉంటుంది. ఆ చరిత్ర ఏందో మీకు తెలుసు. ప్రజలు, రైతుల గురించి ఏం ఆలోచిస్తున్నారు అనేది ఆలోచించాలి. ఇవన్నీ మీరు విచారించి ఓటు వేయాలి. అలాంటప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతంది. విచక్షణ జ్ఞానంతో ఓటు వేయాలి. ప్రజాస్వామ్యంలో ప్రజల వద్ద ఉంటే వజ్రాయుధం ఓటు. సరైన పార్టీకి ఓటేస్తేనే భవిష్యత్ సరైన పద్ధతిలో ఉంటుంది. లేదంటే వచ్చే ఐదేండ్లు బాధపడాలి అని కేసీఆర్ అన్నారు.

అందుకే మీరందరూ నేను చెప్పే మాటలను గ్రామాల్లో చర్చ పెట్టాలి అని సీఎం సూచించారు. పార్టీ వైఖరి, దృక్పథం, నడవడి గురించి ఆలోచించి పరిగణనలోకి తీసుకొని ఓటు వేయాలి. సరైన ప్రభుత్వం ఏర్పడితేనే మనం మంచిగా ఉంటాం. లేదంటే మనం దెబ్బతింటాం. ఒకసారి ఓటు చేతిలో నుంచి జారిపోతే చేసేదేమీ ఉండదు. ఐదేండ్ల దాకా ఏం చేయలేం. ప్రజలందరూ ఒక నిర్ణయానికి వచ్చి ఓటు వేయాలి అని కేసీఆర్ కోరారు.

డాక్టర్ సంజయ్ నా ప్రాణాలు కాపాడిండు.. ఆయనకు మీ ఆశీర్వాదం కావాలె: సీఎం కేసీఆర్

కోరుట్ల: రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో శరవేగంగా దూసుకుపోతున్నారు. రోజుకు రెండు, మూడు సభలతో బీఆర్‌ఎస్ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల తీరును, మాటలను ఎక్కడికక్కడ ఎండగడుతూ ఏకిపారేస్తున్నారు. తాజాగా శుక్రవారం సాయంత్రం సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన.. 'దేశంలో పరిశ్రమలు, వ్యవసాయం సహా అన్ని రంగాలకు 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఇప్పుడు రైతులను కరెంటు బిల్లుల గురించి ఒత్తిడి చేసే అధికారులు లేరు. రైతుల నుంచి పన్నులు వసూలు చేసే వ్యవస్థ లేదు. మరి దీనికంతటికి కారణం ఎవరు..? బీఆర్‌ఎస్ పార్టీ కారణం. బీఆర్‌ఎస్ ప్రభుత్వం కారణం' అని చెప్పారు.

'వ్యవసాయాన్ని స్థిరీకరణ చేయాలె, పల్లెలు బాగుండాలె, పల్లెల్లోకి సంపద రావాలె, రైతు మంచిగుంటే గ్రామాలు బాగుంటయని ఆలోచించి మేం ఒక పాలసీని పెట్టుకున్నం. అందుకే రైతులకు గుదిబండగా మారిన అన్ని రకాల శిస్తులను రద్దు చేసినం. గత ప్రభుత్వాలు నీటి తీరువా వసూలు చేసేవి. కరెంటుపైన పన్నులు వేసేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నీళ్లకు ట్యాక్సులు లేవు. కరెంటుకు ట్యాక్సులు లేవు. పైగా రైతు బంధు ఇస్తున్నం. రైతు బీమా ఇస్తున్నం. ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తున్నది. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా రైతుల ఖాతాల్లో రైతుబంధు పడుతున్నది. దాంతో రైతుల అప్పులు తీరుతున్నయ్. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునే అవసరం తప్పింది' అని సీఎం తెలిపారు.

'రాష్ట్రంలో రెండుసార్లు రైతు రుణాలు మాఫీ చేసినం. ఈసారి కూడా లక్ష రూపాయల వరకు రైతు రుణాలు మాఫీ అయినయ్. లక్షకు పైన ఉన్న రుణాలు కూడా మాఫీ చేసేలోగా ఎలక్షన్ కోడ్ వచ్చి మాఫీ ఆగిపోయింది. ఎన్నికల తర్వాత లక్షకు పైన ఉన్న రుణాలను కూడా మాఫీ చేస్తం. అదేవిధంగా రైతుల భూముల్లో అక్రమాలకు తావు లేకుండా ధరణిని తెచ్చినం. ధరణి వల్లనే రైతుబంధు వస్తున్నది. రైతు బీమా వస్తున్నది. ధరణి తీసేస్తే రైతుబంధు ఇవ్వడం సాధ్యం కాదు. రైతు బీమా ఇవ్వడం కుదరదు. రాహుల్‌గాంధీ సహా కాంగ్రెసోళ్లు ధరణిని బంగాళాఖాతంలో వేస్తం అంటున్నరు. ధరణిని కాదు, కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో వేయాలి' అని సీఎం అన్నారు.

'బీఆర్‌ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం ఇస్తం. కాంగ్రెస్, బీజేపీలను నమ్మవద్దు. నమ్మి మోసపోవద్దు. సంజయ్ మంచి వైద్యుడు. ఆయన తలుచుకుంటే వృత్తి ద్వారా కోట్లు సంపాదించుకోవచ్చు. కానీ నేను నా గడ్డకు సేవ చేసుకుంటా అనే సంకల్పంతో పోటీకి సిద్ధమైండు. నేను నిరాహార దీక్ష చేసిన సమయంలో డాక్టర్ సంజయ్ నన్ను దగ్గరుండి చూసుకున్నడు. నా ప్రాణాలు కాపాడిండు. డాక్టర్ సంజయ్ నాకు బిడ్డ లాంటి వాడు. రాష్ట్రంగానీ, దేశంగానీ బాగుపడ్డదా..? వెనుపడ్డదా..? అని తెలుసుకునేందు రెండే గీటురాళ్లు. అందులో ఒకటి ఆ రాష్ట్రం లేదా దేశం తలసరి ఆదాయం. 2014లో తెలంగాణ 18వ స్థానంలో ఉండె. ఇప్పుడు అద్భుతమైన పంటలతో ఆర్థికంగా ఎదిగి రూ.3.18 లక్షల తలసరి ఆదాయంతో దేశంలో నెంబర్ వన్‌గా ఉన్నది. కరెంటు సప్లయ్‌లో కూడా తెలంగాణ నెంబర్ వన్‌గా ఉన్నది. కాబట్టి మీ అందరి సహకారంతో తెలంగాణ ఇదేవిధంగా ఇంకా ముందుకు పోవాలి. డాక్టర్ సంజయ్ స్థానిక బిడ్డ. ఆయనను మీరంతా ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలి' అని సీఎం కేసీఆర్ కోరారు.

బీడీ కార్మికులు రంది పడొద్దు.. ఎమోషనల్ అయిన సీఎం కేసీఆర్

కోరుట్ల : బీడీ కార్మికులు కష్టజీవులు.. వారి బాధలను కండ్లారా చూశాను అని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమోషనల్ అయ్యారు. ఎవరూ దరఖాస్తు పెట్టకముందే బీడీ కార్మికులకు పెన్షన్‌లు మంజూరు చేశాను. కొత్తగా నమోదైన బీడీ కార్మికులకు తప్పకుండా పెన్షన్ మంజూరు చేస్తాను.. ఇది నా వాగ్దానం, రంది పడాల్సిన అవసరం లేదని కేసీఆర్ పేర్కొన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని పార్టీ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కు మద్దతుగా ప్రసంగించారు.

కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఎన్నో ఏండ్ల నుంచి మీ సేవలో ఉన్నారని కేసీఆర్ గుర్తు చేశారు. పార్టీల యొక్క నడవడిక, వైఖరి గురించి ఆలోచించాలి. గతంలో అవకాశం ఇస్తే ఏం చేశారో ఆలోచించాలి. ఉద్యమం ప్రారంభించినప్పుడు మీరు చాలా మంది ఉన్నారు. మెట్‌పల్లి, కోరుట్లకు వచ్చాను. మీరంతా కలిసి ఉద్యమాన్ని ముందుకు నడిపారు. బీఆర్‌ఎస్ పదేండ్ల ప్రభుత్వంలో, 50 ఏండ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏం జరిగిందో మీ సొంత అనుభవంలో ఉంది. అవన్నీ బేరీజు వేసుకోవాలి. ఆలోచించి ఓటేయాలని కేసీఆర్ సూచించారు.



అప్పుడున్న సీఎంకు దండం పెట్టి బతిమాలిడితే.. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు..

చేనేత కార్మికులు సిరిసిల్ల, భూదాన్ పోచంపల్లి, దుబ్బాకలో ఆరేడుగురు చనిపోవడం.. మేం పోయి ఆ శవాలను పట్టుకొని ఏడ్వడం జరిగాయని కేసీఆర్ గుర్తు చేశారు. పోచంపల్లిలో ఏడుగురు నేతన్నలు చనిపోతే నేను పోయి ఆ శవాలను పట్టుకొని అప్పుడున్న సీఎంకు రెండు చేతల దండం పెట్టి బతిమాలిడాను. ఒక యాభై వేలో, లక్ష రూపాయాలో ఇవ్వమని అడిగితే ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు అని కేసీఆర్ గుర్తు చేశారు.

19 రాష్ట్రాల్లో బీడీ కార్మికులు.. కానీ ఒక్క రాష్ట్రంలో కూడా పెన్షన్లు ఇవ్వరు..

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని తెలంగాణ కష్టాలు ఏమున్నాయి అని మేధావులతో నాలుగు మాసాలు ఆలోచించినట్లు కేసీఆర్ తెలిపారు. మన కర్తవ్యం ఏందని కష్టపడి ఆలోచించి ఓ దారి పెట్టుకుని ముందుకు పోతున్నాం. మొదటగా పేదల సంక్షేమం గురించి ఆలోచించాం. అంతకు ముందు తమాషా కోసం పెన్షన్లు ఇచ్చేవారు. 70, 40, 200 పెన్షన్ చూశాం. కానీ వేల రూపాయాలకు తీసుకుపోయింది ఒక కేసీఆర్, బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాత్రమే. నేను కొంతకాలం కేంద్రంలో కార్మిక శాఖ మంత్రిగా పని చేశాను. బీడీ కార్మికులు 19 రాష్ట్రాల్లో ఉన్నారు. బెంగాల్, మహారాష్ట్ర చాలా రాష్ట్రాల్లో ఉంటారు. కానీ పెన్షన్ ఇవ్వరు అని కేసీఆర్ గుర్తు చేశారు.

నా అంతకు నేను ఆలోచించి.. బీడీ కార్మికులకు పెన్షన్లు ఇస్తున్నా..

నేను హైస్కూల్ చదువుకున్నప్పుడు దుబ్బాకలో బీడీలు చేసే వారి ఇండ్లో ఉన్నాను అని సీఎం తెలిపారు. అక్కడ నాలోకి రెండు అనుభవాలు వచ్చాయి. వారు చేనేత కార్మికులు కూడా. మగాయన చీరలు నేసేది.. నాకు అన్నం పెట్టే అమ్మ బీడీలు చేసేది. వారు తినే తిండి, అవస్థలు చూశాను. వాళ్ల బాధలు కండ్లారా చూశాను. వాళ్లకు వచ్చే రోగాలు ఏవో కూడా తెలుసు. బీడీ కార్మికులు కష్టజీవులు అని తెలుసు కాబట్టే.. నాకు ఎవరూ దరఖాస్తు పెట్టకముందే.. నా అంతకు నేను ఆలోచించి బీడీ కార్మికులకు పెన్షన్లు ఇస్తున్నాం. ఓట్ల కోసం, మోసం చేసేందుకు పెన్షన్లు ఇవ్వడం లేదు. ఎన్నికల ప్రణాళికలో చెప్పినవీ పది అయితే చెప్పకుండా చేసింది 100 కార్యక్రమాలు. బీడీ కార్మికుల పెన్షన్ రూ. 2 వేల నుంచి రూ. 5 వేలకు పోతది. గవర్నమెంట్ రాగానే మార్చిలో రూ. 3 వేలు అయితది. ఆ తర్వాత ఏడాదికి రూ. 500 పెరుగుతూ రూ. 5 వేలకు పోతది. బీడీ కార్మికులు ఎక్కడైతే ఉన్నారో.. కొత్త కార్మికులకు కూడా వంద శాతం పెన్షన్ మంజూరు చేస్తాను. ఇది నా వాగ్దానం.. రందీ పడాల్సిన అసవరం లేదు. ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తాను అని కేసీఆర్ స్పష్టం చేశారు.

ఇది ఆర్మూర్ జనమా.. ప్రభంజనమా.. జీవన్ రెడ్డిపై సీఎం కేసీఆర్ ప్రశంసల వర్షం

ఆర్మూర్ : ఆర్మూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. జీవన్ రెడ్డి ఏదైనా కావాలంటే పట్టుదలతో సాధిస్తడు. అందుకే నమ్ముకున్న ప్రజల కోసం పనులు చేయిస్తడు. అందుకే మీ అభిమానం ఇవాళ కనబడుతుంది అని కేసీఆర్ పేర్కొన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ఇది ఆర్మూరు జనమా.. ప్రభంజనమా.. అని కేసీఆర్ పేర్కొన్నారు. ఆర్మూర్‌లో ఒక విషయం అయితే తేలిపోయింది. ఈ సభ సముద్రాన్ని చూసిన తర్వాత జీనవ్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిచిపోతారని స్పష్టంగా తేలిపోయింది. జీవన్ రెడ్డి ప్రత్యేకత ఏంటంటే.. తెలంగాణ ఉద్యమంలో ఉండి.. ఎర్ర జొన్న రైతులకు కోసం ఆరమణ దీక్ష చేశారు. ఫైరింగ్ జరిగింది. ఆనాడు కాంగ్రెస్ పార్టీ పోలీసు కాల్పులు జరిపింది. నేను ఎక్కడ్నో కరీంనగర్ పర్యటనలో ఉన్నాను. ఇక్కడ కాల్పులు జరిగాయిని తెలిస్తే హుటాహుటిన ఆర్మూర్‌కు వచ్చాను. అప్పట్నుంచి నాకు సన్నిహితుడై కుటుంబంలో ఓ సభ్యుడిగలా ఉండి, పార్టీని ముందుకు తీసుకుపోతున్నారు జీవన్ రెడ్డి. ఏదైనా కావాలంటే.. వెంబడి పడి సాధిస్తడు జీవన్ రెడ్డి. మండలాలు కావాలంటే అవసరమా అని ప్రశ్నించాను. జీవన్ రెడ్డి మూడు రోజులు అలిగి కూర్చుండు. అలా పట్టుదలతో, పంథాతో నమ్ముకున్న ప్రజల కోసం పనులు చేయిస్తడు. అందుకే మీ అభిమానం ఇవాళ కనబడుతుంది. మీ కోసమే పని చేసే వ్యక్తి.. భారీ మెజార్టీతో గెలిపించాలి. కొందరు ఇప్పుడొచ్చి ఆపదమొక్కులు మొక్కుతారు. అవన్నీ నమ్మకండి. ప్రజల కోసం పని చేసే వ్యక్తి.. తన నియోజకవర్గం కోసం పాటు పడే వ్యక్తి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి అని కోరుతూ కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

నాకు అంకాపూర్ అంటే ప్రాణంతో సమానం : సీఎం కేసీఆర్

ఆర్మూర్ : నాకు అంకాపూర్ అంటే ప్రాణంతో సమానం.. బహుషా ఈ ప్రపంచంలో అంకాపూర్ గురించి నేను చేసినంత ప్రచారం ఎవరూ చేయలేదు అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ఎన్నికలు వస్తాయి పోతాయి.. పార్టీకి ఒకరు నిలబడుతారు. బీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్ బరిలో ఉందని కేసీఆర్ పేర్కొన్నారు. మీ అందర్నీ ప్రార్థించేది ఒక్కటే. ఇక్కడ రైతాంగం అధికంగా ఉంటది. పంటలు బ్రహ్మాండంగా పండిస్తారు. నాకు అంకాపూర్ అంటే ప్రాణంతో సమానం. బహుషా అంకాపూర్ గురించి నేను చేసినంత ప్రచారం ఈ ప్రపంచంలో ఎవరూ చేయలేదు. అంతమంచి అభ్యుదయమైన రైతులు. అంకాపూర్ రైతుల చైతన్యంతో, వారిని స్ఫూర్తిగా తీసుకొని వందలాది గ్రామాలు ఆర్థికంగా ఎదుగుతున్నాయి అని కేసీఆర్ తెలిపారు.

## గంగవ్వకు అర్థమైనట్లు.. కాంగ్రెస్,

# బీజేపోళ్లకు అర్థమైతలే

14 రోజులకు ఒకసారి నీళ్లు వచ్చే పరిస్థితి నుంచి, ట్యాంకర్లు బుక్ చేసుకునే పరిస్థితి నుంచి ఇవాళ రోజు తప్పించి రోజు నీళ్లు ఇచ్చుకుంటున్నాం. పంచాయితీలు, కొట్లాటలు అయితయి అనుకున్నకాడి నుంచి ఈ పదేండ్లలో కర్ఫ్యూ లేదు. చాలా పటిష్టంగా శాంతి భద్రతలు కాపాడుకున్నాం. హైదరాబాద్‌ను ప్రపంచంలోనే ఒక మంచి నగరంగా తీర్చిదిద్దుకునేందుకు ఎన్నో కొత్త వసతులు, కార్యక్రమాలు చేసుకుంటున్నాం అని కేటీఆర్ తెలిపారు.

హుస్సేన్ సాగర్ ప్రాంతం ఎంతో అద్భుతం..

హుస్సేన్ సాగర్ వెంట పోతుంటే కొత్త నగరానికి వచ్చినట్లుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహం, సెక్రటేరియట్, అమరుల స్మారకం.. ఎంతో అద్భుతంగా ఆ ప్రాంతాన్ని మార్చాయి. ఖైరతాబాద్ నియోజకవర్గం గొప్పగా మారింది. పంజాగుట్ట స్మశాన వాటిక ఇదివరకు ఎట్ల ఉండే.. ఇప్పుడు ఎట్ల ఉందో చూడండి. రోడ్లు బాగయ్యాయి. మోరిలు, పార్కులు బాగా చేసుకుంటున్నాం అని తెలిపారు.

అమెరికా, న్యూయార్క్‌లా హైదరాబాద్..

హైదరాబాద్ నగరంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ వంటి కట్టడాలు అద్భుతంగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. అమెరికా, న్యూయార్కులా.. జోర్దార్ తయారైంది హైదరాబాద్. హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్, గబచ్చిబౌలి వెళ్తే హైదరాబాద్‌లో ఉన్నానా..? అమెరికాలోని న్యూయార్క్‌లో ఉన్నానా? అనే అనుభూతి కలిగిందని రజనీకాంత్ కూడా అన్నారు. బీజేపీ ఎంపీ సన్నీడియోల్ కూడా హైదరాబాద్‌కు వచ్చి.. హైదరాబాద్ ఎంత అందంగా అయిందంటే ఇల్లు కొనుక్కొని ఇక్కడే ఉండబుద్ది అవుతుందన్నారు. తెలుగు యాక్టర్ లయ కూడా.. అమెరికాలో ఉండే లాస్ ఏంజెల్స్, పెద్ద పెద్ద నగరాల కంటే హైదరాబాదే బాగుంది.. జోర్దార్‌గా ఉందని కితాబిచ్చారు. ఇటీవలే గంగవ్వను కలిశాను. దుబాయ్ పోయాను అని చెప్పింది గంగవ్వ.. దుబాయ్ ఎట్ల ఉందని అడిగాను.. మన హైదరాబాద్‌లాగా ఉందని చెప్పింది. అందరికీ అర్థమవుతుంది కానీ.. కాంగ్రెస్, బీజేపోళ్లకు హైదరాబాద్ అభివృద్ధి అర్థమైతలేదు. అప్పుడే పుట్టిన పసిగుడ్డును చూసుకున్నట్టే తెలంగాణను కేసీఆర్ చూసుకుంటున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు.



9 వరకు వర్షాలు పలు జిల్లాల్లో

# తేలికపాటి వానలు



హైదరాబాద్, నవంబర్ 3 (అక్షరం న్యూస్):

తెలంగాణలో వర్షాలపై హైదరాబాద్ వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. ఈ నెల 9 వరకు రాష్ట్రంలో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. బంగాళాఖాతం నుంచి దక్షిణ ద్వీపకల్ప భారతదేశం, అలాగే బం గాళాఖాతంపై ద్రోణి వరకు బలమైన తూర్పు, ఈశాన్య గాలుల ప్రభావంతో రానున్న రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది.

నాగర్‌కర్నూలు, వనపర్తి, జోగులాంబ-గద్వాల్, భద్రాద్రి-కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్లగొండ జిల్లా ల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఏపీకి ఈశాన్య, తూర్పు గాలులు వీస్తున్నందున ఈ నెల 6వ తేదీ వరకు వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది.

# తెలంగాణ ద్రోహులంతా ఏకమైండ్రు.

ఇండ్లు వస్తయన్నడు, ప్లాట్లు వస్తయన్నడు. వచ్చినయా..? ఒక్క పనన్న జరిగిందా..? ఈ ఐదేళ్లలో జగ్గారెడ్డి కనీసం ఒక్కసారి కూడా పోని ఊర్లు నియోజకవర్గంలో ఎన్నో ఉన్నయ్. కరోనా వచ్చినప్పుడు పోలే, మంచికి పోలే, చెడుకు పోలే. సంగారెడ్డి ప్రజలకు ఇప్పుడు జగ్గారెడ్డి సంగతి అర్థమయ్యింది. బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌రెడ్డిని గత ఎన్నికల్లో ఓడించినా కష్టకాలంలో ప్రజలకు అండగా ఉన్నడు. రెమిడిస్‌వేర్ ఇంజక్షన్‌లు తెప్పించి ప్రజలను కాపాడిండు. ప్రజలకు కరోనా సందర్భంగా ఎన్నో కిట్లు ఇచ్చిండు. గెలిచిన జగ్గారెడ్డి పత్తాలేకుండా పోయినా ఓడిన చింతా ప్రభాకర్ మాత్రం ప్రజల మధ్య ఉన్నడు' అని మంత్రి ప్రశంసించారు.

'మన సీఎం కేసీఆర్ రూ.570 కోట్లతో సంగారెడ్డికి మెడికల్ కాలేజీ ఇచ్చిండు. నర్సింగ్ కాలేజీ ఇచ్చిండు. ఇయ్యాల సంగారెడ్డి పట్టణంలో, సదాశివపేట పట్టణంలో ఎన్ని అభివృద్ధి పనులు జరిగినయో మీకందరికీ తెలుసు. జగ్గారెడ్డి తెలంగాణ ద్రోహి. నాడు సంగారెడ్డిని కర్ణాటకల కలపాలన్నడు. తెలంగాణ రాష్ట్రం వద్దంటే వద్దన్నడు. తెలంగాణ వ్యతిరేకులతోటి చేతులు కలిపిండు. తెలంగాణ ద్రోహులు పవన్ కళ్యాణ్, వైఎస్ శర్మిలతోటి బీజేపీ, కాంగ్రెస్ అంటకాగుతున్నయ్. బీజేపీతోటి పవన్ కళ్యాణ్ చేతులు కలుపుతున్నడు. కాంగ్రెస్‌తోటి శర్మిల చేతులు కలుపుతున్నది. చంద్రబాబు నాయుడు తెలంగాణలో పోటీ చేయకుండా లోపాయికారిగా బీజేపీకి, కాంగ్రెస్‌కు సహకరిస్తున్నడు. ఇప్పుడు తెలంగాణ ద్రోహులంతా కాంగ్రెస్, బీజేపీ ముసుగులో ఒక్కటయ్యిండ్రు. ఈ ద్రోహులతో మనం జాగ్రత్తగా ఉండాలి. లేదంటే తెలంగాణ ఆగమైతది' అని మంత్రి హరీష్‌రావు హెచ్చరించాడు.

# ముదిరాజ్‌లకు సముచితస్థానం

హైదరాబాద్, నవంబర్ 3 (అక్షరంన్యూస్): రాబోయే రోజుల్లో ముదిరాజ్ సామాజికవర్గ నాయకులకు బీఆర్‌ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు స్పష్టం చేశారు. రాజ్యసభ, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్తు చైర్మన్లు, మేయర్లు ఇలా ఎన్నో పదవులు వరిస్తాయి అని పేర్కొన్నారు. ముదిరాజ్ సామాజికవర్గానికి ప్రభుత్వపరంగా ఎన్నో పథకాలను అమలు చేశామని, రాజకీయంగానూ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ శుక్రవారం గజ్వేల్‌లోని ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాసానికి కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కేసీఆర్ మాట్లాడుతూ కాసాని జ్ఞానేశ్వర్ పార్టీలో చేరడం తనకు చాలా సంతోషంగా ఉన్నదని తెలిపారు. కాసాని తనకు పాత మిత్రుడని, పార్టీలోకి ఎప్పుడో రావాల్సింది గానీ, కాస్త ఆలస్యమైందని చెప్పారు. బండ ప్రకాశ్‌తోపాటు కాసానికి సముచితం స్థానం కల్పించేవాడినని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యులయ్యేందుకు బీఆర్‌ఎస్‌లోకి వచ్చినందుకు మనస్ఫూర్తిగా ఆహ్వానం పలుకుతున్నట్టు చెప్పారు. ఈటల రాజేందర్‌లాంటి వ్యక్తులు పార్టీ నుంచి వెళ్లినా అంతకంటే పెద్దనాయకులు కాసాని, మిగతా నాయకులు, అతని అనుచరులంతా బీఆర్‌ఎస్ కుటుంబంలోకి రావడం సంతోషంగా ఉన్నదని తెలిపారు.

కాసానితోపాటు బీఆర్‌ఎస్‌లోకి క్యూ

కాసానితోపాటు బీఆర్‌ఎస్‌లో చేరినవారిలో టీడీపీ మాజీ జాతీయ కార్యదర్శి కాసాని వీరేశ్, బోయినపల్లి మాజీ మారెట్ కమిటీ చైర్మన్ ముప్పిడి గోపాల్, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేసిన ప్రకాశ్ ముదిరాజ్, టీడీపీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బండారి వెంకటేశ్ ముదిరాజ్, పటాన్‌చెరు కాంగ్రెస్ లీడర్ సహదేవ్ ముదిరాజ్, టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు మేకల భిక్షపతి ముదిరాజ్, పుట్టిరాజ్ ముదిరాజ్, టీడీపీ కరీంనగర్ నియోజవర్గ ఇన్‌చార్జి కనకయ్యముదిరాజ్, టీడీపీ ముషీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి తలారి శ్రీకాంత్‌ముదిరాజ్, టీడీపీ బాన్సువాడ ఇన్‌చార్జి కరాటే రమేశ్ ముదిరాజ్, టీడీపీ స్టేట్ కల్చరల్ వింగ్ అధ్యక్షుడు చంద్రహాస్, ముదిరాజ్ మహాసభ స్టేట్ జనరల్ సెక్రటరీ డాక్టర్ జగదీశ్వర్ ప్రసాద్‌ముదిరాజ్, బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మంద శ్రీనివాస్‌ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ నిజాంపేట్ నాయకుడు ఆంజనేయులుముదిరాజ్, మేడ్చల్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంతి నర్సింహులుముదిరాజ్, టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జీ జగదీశ్ యాదవ్, టీడీపీ స్టేట్ సెక్రటరీ మన్నె రాజు, టీడీపీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ సెక్రటరీ దూసకంటి వెంకటేశ్, బాచుపల్లి మాజీ ఎంపీటీసీ నందిగామ సత్యనారాయణ, టీడీపీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మైనార్టీ అధ్యక్షుడు లషర్ అశోక్‌కుమార్, టీడీపీ గుడి మలాపూర్ అధ్యక్షుడు అకెర శివరాజుముదిరాజ్ ఉన్నారు.

# సీపీఎం బాటలోనే సీపీఐ

హైదరాబాద్, నవంబర్ 3 (అక్షరం న్యూస్ ): కాంగ్రెస్‌తో పొత్తు ప్రయత్నాలు బెడిసికొట్టడంతో సీపీఎం బాటలోనే నడవాలని సీపీఐ సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఈ మేరకు శుక్రవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశంలో కాంగ్రెస్ వైఖరిని ఆ పార్టీ నేతలు తప్పుబట్టారు.బీజేపీని ఓడించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వామపక్షాల పట్ల కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరు సరికాదని, రాష్ట్ర స్థాయిలో లౌకక పార్టీలకు అది ప్రాధాన్యం కల్పించడం లేదని తెలిపారు. కాంగ్రెస్ పొత్తు ధర్మం పాటించడం లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. వామపక్ష ప్రజాతంత్ర, లౌకిక కూటమి తరపున సీపీఎంతో కలిసి 45కి పైగా స్థానాల్లో పోటీ చేసేందుకు ఆ పార్టీ ముఖ్య నేతలు నిర్ణయించారు. దీనిపై సీపీఐ రాష్ట్ర సమితి కార్యవర్గ సమావేశం చేసిన తీర్మానంపై తుది నిర్ణయం తీసుకోవాల్సిందిగా ఆ పార్టీ కేంద్ర సమితికి నివేదించింది.

# సీఈఓ వికాస్‌రాజ్‌ని కలిసిన జూపల్లి కృష్ణారావు


**హైదరాబాద్, నవంబర్ 3 (అక్షరం న్యూస్)**

సీఈఓ వికాస్‌రాజ్ ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కలిశారు. కొల్లాపూర్‌లో పోలీస్ అధికారులు బీఆర్‌ఎస్ పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నారని ఎన్నికల సంఘానికి జూపల్లి ఫిర్యాధు చేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని కృష్ణారావు ఫిర్యాదు చేశారు. కొల్లాపూర్ సెగ్మెంట్‌లో చాలామంది సీఐలు, ఎస్‌ఐలు లాంగ్ స్టాండ్‌గా ఒకే ప్లేస్‌లో ఉన్నారని అక్కడి నుంచి బదిలీ చేయాలని వికాస్ రాజ్‌కు జూపల్లి కృష్ణారావు వినతి పత్రం ఇచ్చారు.

# నా జీవితం కాంగ్రెస్ పార్టీకే అంకితం...

- యూత్ కాంగ్రెస్ తో కొమ్మూరికి కలిసి వచ్చే అవకాశం...
- విద్యార్థి దశ నుండే క్రియాశీల నాయకుడిగా గుర్తింపు..
- విద్యా సమస్యల పై నిరంతర పోరాటం...
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపునకు కృషి..
- యువ నాయకులకు మార్గదర్శకం...
- జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట క్రాంతి కుమార్...

**బచ్చన్నపేట/నర్మెట/నవంబర్3/అక్షరం న్యూస్:**



కాంగ్రెస్ పార్టీలోనే కీలక నాయకుడిగా గుర్తింపు.. విద్యార్థి దశ నుండి అంచలంచెలుగా ఎదిగిన వ్యక్తి... అతను అంటే యువకులకు మార్గదర్శకం... ఇతనే జనగామ జిల్లా నర్మెట మండలంలోని హనుమంతపూర్ గ్రామానికి చెందిన యాట క్రాంతి కుమార్...
2000లో కాంగ్రెస్ పార్టీకి చెందిన పొన్నాల వైశాలి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. ఆ సమయంలో విద్యార్థి దశలో ఎన్.ఎస్.యు.ఐ నాయకుడిగా కీలక పాత్ర పోషించాడు. తన సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రెండు సంవత్సరాల తర్వాత గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేయుటకు తన వంతు కృషి చేశారు. అనంతరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కొనసాగారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అతనిపై ఎన్నో కేసులు అరెస్టులు ఉన్నాయి. 2017లో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అనంతరం 2022లో జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో 782 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

పొన్నాల పార్టీ మారిన.... ఆయన వెంట మారని కార్యకర్తలు...
ఇటీవల జనగామలో జరిగిన బి ఆర్ ఎస్ పార్టీ సమావేశంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అధికార పార్టీలో పొన్నాల లక్ష్మయ్య చేరారు. అయినా కూడా యాట క్రాంతి కాంగ్రెస్ లోనే కొనసాగుతున్నారు. పొన్నాల లక్ష్మయ్య పార్టీ మారడం కార్యకర్త మహాభావాలు దెబ్బతిన్నాయని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరున్నా గెలుపు కొరకు కృషి చేస్తాం...





జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరున్నా తమ గెలుపునకు యూత్ కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు తెలుపుతామని క్రాంతి కుమార్ తెలిపారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో మరింత గుర్తింపు ఇస్తే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పూర్తి స్థాయిలో పని చేస్తానన్నారు. స్థానికంగా క్రాంతికి మంచి పేరు ఉండటంతో పాటు ముదిరాజ్ నాయకుడిగా గుర్తింపు పొందిన వ్యక్తి కాబట్టి ఓటర్లను అభ్యర్థించడంలో ముందుకెళ్తు తగిన గుర్తింపు పొందుతున్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీలో భారీ చేరికలు.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా,) నవంబరు 3, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ మండలం గర్రేపల్లి గ్రామం లో రెండు వందలకు పైగా జనం బహుజన్ సమాజ్ పార్టీ లో చేరారు. వీరందరికి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ బీ.ఆర్.ఎస్, కాంగ్రెస్ పార్టీలు మహిళలను ఓటర్ల గానే చూశారే తప్ప స్వయంఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు 5 లక్షల ఉద్యోగాలు ఇస్తామని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మేనిఫెస్టోలో ప్రకటించినట్లు తెలిపారు. కుటీర పరిశ్రమలతో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. బి.ఆర్.ఎస్.కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కార్యవర్గ సభ్యులు కంపల్లి బాబు, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బోయిని రంజిత్, మండల కోశాధికారి ఆల్లపు చంద్రశేఖర్, మండల కార్యదర్శి యాదాసి రమేష్, బిఎస్పి నాయకులు రమేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేస్తా

### - ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి/నవంబర్ 3 (అక్షరం న్యూస్)**
ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే వారికి అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని నాగర్ కర్నూల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గోలగుండం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన 6 గ్యారెంటీ ప్రజా ఆకర్షిత పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసిలు సుమిత్ర, రోహిణి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మాజీ ఎంపీటీసీ మొగిలి నిరంజన్, మాజీ సర్పంచ్ లు వంశవర్ధన్ రావు, బాలగౌడ్, మండల పార్టీ నాయకులు గుగ్గిళ్ళ ప్రకాష్, సైదులు ,రామస్వామి, సుధాకర్ రావు, కార్యకర్తలు పాల్గొన్నా రు

# ములుగు అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గా సీపీఐఎంఎల్ డెమోక్రసీ అభ్యర్థి వజ్జ సమ్మక్క

### కామ్రేడ్ వజ్జ సమ్మక్కను గెలిపిద్దాం

### ఫాసిస్టు బిజెపి నియంతృత్వ, అవినీతి బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులను ఓడించండి

### సీపీఐఎం ఎల్ న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య




**మహబూబాబాద్/కొత్తగూడ /నవంబర్ 3/అక్షరం న్యూస్ :-**
మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో నీ స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ ముఖ్య కార్యకర్తల సమావేశం శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐఎంఎల్ న్యూడె మోక్రసీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లా డుతూ నేడు తెలంగాణ రాష్ట్ర శాసనసభకు నవంబర్ 30న ఎన్నికలు జరుగబోతున్నాయి, ఈ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి వరుసగా రెండుసార్లు అధి కారంలో ఉన్నా మూడవసారి కూడా అధికారం కోసం మళ్ళీ పోటీకి భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ జీవన్మరణ స్థాయిలో పోరాడుతున్నది ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో సుదీర్ఘకాలం అధికా రం సాగించిన కాంగ్రెస్ పార్టీ ఒక్కసారి అవకాశం యివ్వం డనీ అంటూ తీవ్రస్థాయిలో పోటీకి దిగుతున్నదనీ గత పదేళ్లుగా కేంద్రంలో అధికారం చలాయిస్తున్న భారతీయ జన తా పార్టీ బిజెపి సందిట్లో సడే మియా అన్నట్లు ఈసారి మేమే అధికారంలోకి వస్తాం అని కేంద్ర మంత్రులతో పాటు ప్రధాని తది తరులతో మిడతల దండులా రాష్ట్రం పైబడి ఎన్నికల పోరు లో మత విద్వేషంతో దూకుడు గా ముందుకొస్తున్నది,పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని గత తొమ్మిదిన్నరేళ్ళ కాలం లో టిఆ ర్ఎస్ నేటి బిఆర్ఎస్ పాలన అప్పుల పాలుజేసిందనీ అన్ని చోట్లా అవినీతి,లంచ గొండి తనం వికటాట్టహాసం చేస్తున్నా యనీ ప్రజాస్వామిక హక్కులు మృగ్యమయ్యాయనీ అన్నారు, గడీల పాలన, దొరల పాలన ఆధునిక రూపంలో కొనసాగు తున్నదనీ గత రెండు దఫాలు గా అధికారంలో ఉన్నా టిఆర్ ఎస్ లేదా నేటి బిఆర్ఎస్ ప్రజల కు యిచ్చిన ప్రధానమైన వాగ్దా నాలు, హామీల అమలు లో ఘోరంగా వైఫల్యం చెందిందనీ అన్నారు,దళితులకు యిస్తాన న్న మూడు ఎకరాల భూమి నినాదాన్ని నిలువెత్తు పాతర పెట్టింది, ప్రతి ఇంటికీ ఒక ఉద్యోగం అన్న నినాదం ఏనాడో గాలిలో కలిసిపోయిందన్నారు, కేజీ టు పీజీ ఉచిత విద్య మాయలేడిగా మారింది,విద్యా రంగం విధ్వంసమయ్యిదనీ వైద్య, ఆరోగ్య రంగాలు కార్పోరే ట్ ఆసుపత్రులకు వరాలుగా మారాయన్నారు,బువ్వ పెట్టే భూమి కబ్జాలకు గురవుతు న్నది,జీవితాన్నిచ్చే చదువు పూర్తిగా వ్యాపారమయ్యిందనీ అడవులు,




కొండలు, గుట్టలు, యిసుక, చివరికి మట్టి కూడా మాఫియాల కబంధ హస్తాలలో కి వెళ్లిపోతున్నాయనీ అన్నారు, అర్హులైన అందరికీ పోడు భూములకు పట్టాలు యివ్వ కుండా మళ్ళీ మోసం చేస్తున్న దనీ,మద్యం ఏరులై పారుతున్న రైతాంగం గిట్టుబాటు ధరలు కాదు కదా కనీస మద్దతు ధర లులేక అల్లాడిపోతున్న ఆత్మ హత్యలనే రైతుల బలవన్మర ణాలు యింకా కొనసాగుతూనే వున్నా కార్మికుల మెడపై ప్రైవేటీకరణ కత్తి వేలాడుతూనే వున్నదనీ అన్నారు,ఇలా అన్ని వర్గాల ప్రజానీకం తొమ్మిదిన్నరేళ్ళ కెసిఆర్ పాలనలో బ్రతుకు దుర్భరమై, భవిష్యత్తు అంధకా రమై,పుట్టెడు కష్టాలు, కడగళ్ళ తో జీవితం వెళ్లదీస్తున్నారనీ అన్నారు,ఇలాంటి దుస్థితికి కారణమైన టిఆర్ఎస్ లేదా నేటి బిఆర్ఎస్ పరిపాలన బడా భూస్వాముల,బడా పెట్టుబడి దారుల,కార్పోరేట్ శక్తుల ప్రయోజనాల పరిరక్షణ కొరకే సాగిందనీ ఈ స్థితిలో ముందు కొచ్చిన ఎన్నికలలో తెలంగాణ వనరులను, సహజ సంపద లను కాపాడుకునేందుకు ప్రధా నంగా దున్నేవానికే భూమి దక్కాలని పోరాడటం తప్ప మరో మార్గం లేదని విప్లవ పార్టీ సిపిఐ ఎంఎల్ న్యూడె మోక్రసీ స్పష్టంగా ప్రకటిస్తుందనీ అన్నారు,కేంద్రంలోని బిజెపి హిందూత్వ సర్కార్ మత విద్వేషాన్ని రెచ్చగొడుతున్న మణిపూర్లో ఆదివాసీ మహిళ లను నగ్నంగా వూరేగించినా ఎలాంటి చర్యలూ లేవనీ దేశ సంపదలను తన కార్పోరేట్ మిత్రులైన అదాని,అంబాని తదితరులకు దోచిపెడుతున్న బిజెపికి యిక్కడి బిఆర్ఎస్ ప్రభుత్వం తోడై యిద్దరి కిద్దరూ తోడు దొంగలుగా తెలంగాణ ప్రజలపై సాగిస్తున్న దోపిడీ, పీడ నలకు వ్యతిరేకంగా రానున్న ఎన్నికలలో యీ రెండు పార్టీల ను ఓడించాలని,మా రెండు పార్టీలు పిలుపునిస్తున్నాయనీ ఈ మేరకు రాష్ట్రంలోని ఏడు శాసనసభా స్థానాలలో ఉమ్మడి గా కలిసి పోటీ చేస్తున్న కేంద్రం లో బిజెపి,రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీల పదేళ్ల పరిపాలనలో అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలివ్వ కుండా ఆదివాసి గిరిజనులను అనేక ఇబ్బందులకు గురి చేశా రు,మహబూబాబాద్,ములుగు,భూపాలపల్లి తదితర జిల్లాల్లో కూలీలకు రావాల్సిన కోట్లాది రూపాయల తునికాకు బోనస్ ను ఫారెస్ట్ అధికారులు కాజేసి న ఏ ఒక్క పార్టీకి సంబంధించి న ప్రజా ప్రతినిధులు మాట్లాడ లేదు అందుకే మాపార్టీ ములు గు ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపిం చవలసినదిగా మాపార్టీ ప్రజల కు విజ్ఞప్తి చేస్తుందనీ అన్నారు, ప్రజలందరూ ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ. బూర్కా వెంకటయ్య, ఆగబో యిన నర్సక్క,బూర్కా బుచ్చి రాములు,గట్టి సురేందర్,గజ్జి సోమన్న,సిద్ధబోయిన జీవన్, యాదగిరి యుగంధర్, పసు నూరి రాజమల్లు,జగ్గారావు,ఈ సం సారన్న,గుంట రామారావు, మొల్కం పొతక్క,సుభద్ర, దేవు లపల్లి మంగన్న.తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే-7 గనిలో గ్యాస్ లీక్ తో వెంకటేష్ ఫిట్టర్ కార్మికుడు మృతి

### కుటుంబ సభ్యులను ఓదార్చిన డిసిసి అధ్యక్షురాలు సురేఖ





**మంచిర్యాల బ్యూరో,నవంబరు3, (అక్షరం న్యూస్)**
సింగరేణి కాలరీస్ లోని శ్రీరాంపూర్ డివిజన్ పరిధిలో గల సింగరేణి ఆర్కే-7 భూగర్భ గనిలో శుక్రవారం చోటుచేసుకున్న సంఘటనలో గ్యాస్ లీక్ అవ్వడంతో ఫిట్టర్ సుదమల్ల వెంకటేష్ అనే ఫిట్టర్ కార్మికుడు మరణించారు.ఆ విషయం తెలిసిన వెంటనే మంచిర్యాల డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు అక్కడికి చేరుకొన్నారు.ఆ నేపథ్యంలోనే సంబంధిత గని ప్రమాదానికి గల కారణం తెలుసుకొని ఆరోజు మృతి చెందిన కార్మిక బాధిత కుటుంబ సభ్యులను ఆమె ఓదార్చారు.దాంతో ఆ మృతుని కుటుంబపక్షాన తప్పకుండా కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని తెలిపారు.

**కార్మికులపట్ల నిర్లక్ష్యవైఖరి సరికాదు**
**- సిఐటియు**

ఆర్కే-7 గనిలో ఎస్.వెంకటేష్ అనే ఫిట్టర్ మృతిని సింగరేణి యాజమాన్యం గని ప్రమాదంగా గుర్తించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి సాంబారు వెంకటస్వామి డిమాండు చేశారు.ముఖ్యంగా గనులలో సూపర్వైజర్ తనిఖీలు చేయకుండానే అక్కడి పనులను చేయించడం వలన ఆ ప్రదేశంలో గ్యాస్ ఉందో లేదో ఇంకా సరైన సేఫ్టీ ఉన్నదో లేదో తెలుసుకోకుండా పనిచేయడం వల్లనే హాలర్ పనులను చేసే సమయంలో వెంకటేష్ కార్మికుడు క్రింద పడటం వలన బలమైన గాయం తగిలి ఆసుపత్రికి పంపడం జరిగిందన్నారు.ఆ తర్వాత వైద్యుల నిర్లక్ష్యం మూలంగా కార్మికుడు చనిపోవడం చాలా బాధాకరమైన విషయమని మూడు ఏరియాలకు ముఖ్యమైన ఏరియా ఆసుపత్రిలోనే సరైన స్పెషలిస్టు డాక్టర్లు లేకపోవడం,వ్యాధిని గుర్తించే సరైన పరికరాలు లేకపోవడం మూలంగా మెరుగైన ట్రీట్మెంట్ కోసం కార్పొరేట్ ఆసుపత్రికి పంపకుండా చివరి సమయంలో స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి పంపినట్లు దాంతో ఆ కార్మికుని ప్రాణాలు పోయేలా చేసిన యాజమాన్య తీరు సరికాదన్నారు. ఆ కార్మికుని మృతి పట్ల వెంటనే గని ప్రమాదంగా గుర్తించి కార్మికుని కుటుంబానికి రావలసిన అన్ని బెనిఫిట్స్ వెంటనే అందించ మృతుని కుటుంబంలో డిపెండెంట్ కు సూటబుల్ జాబును ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియుగా డిమాండ్ చేస్తున్నామన్నారు.అసలు కార్మికుడు క్రింద పడిపోవడానికి గల కారణాలను ఆసుపత్రిలో ట్రీట్మెంట్ జరిగిన తీరుపై విచారణ జరిపించాలని తెలిపారు.కేవలం సేఫ్టీ అంటే రేడియం జాకెట్ హెల్మెట్లే కాకుండా గని లోపల సూపర్వైజర్ షిప్టు ముందు సమయంలో గ్యాస్ సేఫ్టీ గురించి తనిఖీలు నిర్వహించిన తర్వాతనే ఆ పనులు చేయించకుండా ఉత్పత్తి వేటలో సూపర్వైజర్లు లేకుండా ఫ్రీ షిఫ్టులు పెడుతూ కార్మికులకు ఇబ్బంది చేయడం మానుకోవాలని పేర్కొన్నారు.

## అబద్దాల ముఖ్యమంత్రి కెసిఆర్ ను గద్దె దించాలి

### స్టేషన్ ఘనాపూర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి విజయ రామారావు.

**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబర్ 3 :**
ప్రజలు ఆలోచించి ఓటు వేసి నిత్యం అబద్దాలు చెప్పే ముఖ్యమంత్రి కేసీఆర్ ను గద్దె దింపాలని స్టేషన్ ఘనపూర్ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ విజయరామారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖిలా షాపూర్ రోడ్డు లోని ఎల్లమ్మ టెంపుల్ నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గురించి తనకు పూర్తిగా తెలుసునని తెలంగాణ ఉద్యమ సమయం నుండి నిత్యం అబద్ధాలు చెబుతూ తను తన కుటుంబ కోసమే మేలు జరిగేలా చేసుకుంటున్న ముఖ్యమంత్రిని గద్దె దింపాలన్నారు. గడి లాంటి ప్రగతి భవనం నిర్మించుకొని అందులోకి ఎవరినీ అనుమతించకుండా నైజాం పరిపాలన చేస్తున్నాడని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన బడ్జెట్ను పూర్తిస్థాయిలో ఖర్చు పెట్టకుండా కేంద్రాన్ని బద్నానం చేస్తున్నాడని అన్నారు. దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న బిజెపికి ఓటు వేసి తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కల్ప గూరి ప్రభాకర్, మార్కల వెంకటరెడ్డి, కావటి ముత్యాలు యాదవ్,మంద వెంకటేష్ యాదవ్, వల్లాల వెంకటేష్ యాదవ్, వల్లాల ఉపేందర్, పడకంటి రవీందర్, రంగు రాజశేఖర గౌడ్, మారపాక దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మైనారిటీల హామీలను నేరవేర్చాలి...



**జనగామ జిల్లా/జఫర్ గడ్/నవంబర్03/అక్షరం న్యూస్ :**
తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుండి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోని వచ్చినప్పటి నుండి మైనార్టీలను ఏ విధంగా ఆదుకోలేదని ఇప్పుడు ఎన్నికలు వచ్చేసరికి మైనార్టీలను ప్రలోభాలకు గురి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జఫర్గడ్ మండల అధ్యక్షులు ఎండీ. ముక్తర్ అలీ ఆరోపించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఉప ముఖ్యమంత్రిగా, విద్యా శాఖ మంత్రిగా, ఎమ్మెల్సీగా ఉన్న కడియం శ్రీహరి మైనారిటీలకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. నేడు కడియం బంధువు ఎండీ. నజీర్ జఫర్గడ్ కు వచ్చి మైనారిటీలను ప్రలోబాలకు గురి చేస్తున్నారని తెలిపారు. మైనార్టీలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని అన్నారు. ఇప్పటివరకు మైనార్టీలకు జఫర్గడ్ మండల వ్యాప్తంగా ఏలాంటి రుణాలు సైతం రాలేదని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో పని చేసిన మైనారిటీలకు మాత్రమే మైనార్టీ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. అదేవిధంగా కొన్ని రోజుల క్రితం మైనార్టీ బంధు అని ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం జఫర్గడ్ మండలంలో ఉన్న దాదాపు 5 వేల మందికి మైనారిటీ బంధు అమలు చేయలేదని విమర్శించారు. ఇంతక ముందు ఉన్న మైనారిటీ రిజర్వేషన్ ను ముఖ్యమంత్రి కేసీఆర్ తొలగించడం మైనారిటీలను కించపరిచినట్లే అని అన్నారు. ఇన్ని సంవత్సరాలుగా కనిపించాని మైనార్టీలు ఇప్పుడు ఓట్ల కోసం కనిపిస్తున్నారా అని మండిపడ్డారు.

# వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధి మరిచిన బి ఆర్ ఎస్

**కొత్తకొండ కు రేవంత్ రెడ్డి వచ్చాడు... కెసిఆర్ ఎక్కడా..?**
**కొత్తకొండ ను మండలం చేసే బాధ్యత నాది..**
**హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్**





**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 3 (అక్షరం న్యూస్)**
ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధికి బి.ఆర్.ఎస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ చేసిందేమీ లేదని, ఆలయ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని కొత్తకొండ, మల్లారం, వీర్లగడ్డ తండా, ధర్మారం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. ముందుగా కొత్తకొండ వీరభద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కొత్తకొండ ను మండలం గా ఏర్పాటు చేసే బాధ్యత నాది అని స్పష్టం చేశారు. కొత్తకొండ గ్రామానికి టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.కానీ కెసిఆర్ మాత్రం ఎందుకు రాలేదని ప్రశ్నించారు."సంకకు రాడు... దిగితే నడువడు"అనే తీరుగా ఉంటుంది స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ వ్యవహారం అని వ్యంగ్యంగా అన్నారు.10 ఏండ్లుగా భీమదేవరపల్లి మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా కట్టించని అసమర్ధుడు అని, డబుల్ బెడ్ రూమ్ ఇస్తే నేను ఓట్లు అడగనని చెప్పుకొచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గం లో అభివృద్ధిపై చర్చకు రావాలని ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు సవాల్ విసిరారు. గౌరవెల్లి ప్రాజెక్టును కుర్చీ వేసుకుని కట్టిస్తానన్న కేసీఆర్ కు కుర్చీ దొరకలేదో ఏమో...అని విమర్శించారు. అర్ధరాత్రి గౌరవెల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులపై దాడి చేయించి, వారిపై అక్రమ కేసులు బనాయించారన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. అందులో రూ.500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళలకు రూ.2500 , రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని, తెలంగాణ ఇస్తామని చెప్పి సోనియాగాంధీ మాట నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు. ఇందులో చంద్రశేఖర్ గుప్తా, చిదురాల స్వరూప, కనుకయ్య, కోడూరు సరోజన, బొజ్జపురి అశోక్ ముఖర్జీ, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, వీరన్న నాయక్, మాడుగుల గోపి, ఎదులాపురం తిరుపతి, ఊస కోయిల ప్రకాష్, గజ్జల సురేష్, లింగయ్య, యాదగిరి, మీస మహేష్, నేతుల మోహన్, శ్రీ రామోజీ సమ్మయ్య, తాళ్లపల్లి పవన్, అలుగు సంపత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు,దొంగలు,మోసగాళ్లు ప్రవర్తన మార్చుకోవాలి

**- ఎన్నికలలో అవాంఛనీయ సంఘటనలు చేయకూడదు**
**- మంచిర్యాల డిసిపి సుధీర్ రామ్నాథ్ కేకన్**



**మంచిర్యాల బ్యూరో,నవంబరు3, (అక్షరం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా రౌడీ షీటర్లు దొంగలు మోసగాళు పాతనేరస్తులు అందరూ కూడా వాళ్ల యొక్క పాత చరిత్రను మార్చుకోవాలని మంచిర్యాల డిసిపి సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపిఎస్ తెలిపారు.ఆ క్రమంలో చూస్తే..రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాలు మేరకు శుక్రవారం జిల్లాలోని మందమర్రి పోలీసు సర్కిల్ కార్యాలయ ఆవరణలో మందమర్రి,రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్నటువంటి ఇదివరకు గతంలో వేర్వేరు కేసులలో ఉన్న సస్పెక్ట్,హిస్టరీ షీటర్లు,రౌడీ షీటర్లకు ఆరోజు కౌన్సిలింగ్ చేశారు.దాంతో వాళ్ళ యొక్క ప్రవర్తన మార్చుకోవాలని,ప్రతి ఒక్కరి కదలికలపై నిఘా పెట్టామన్నారు.ఎక్కడైనా గొడవలకు దిగితే ఉపేక్షించేది లేదని,నేరప్రవృత్తి వీడి మంచి ప్రవర్తనతో కుటుంబాలతో కలిసి జీవించాలన్నారు.ఆ నేర ప్రవృత్తి వీడకపోతే పీడీ యాక్టు తప్పదని డీసీపీ హెచ్చరించారు.ప్రజా జీవనానికి,శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెదగాలన్నారు.అనవసరమైన గొడవలకు,కొట్లాటల జోలికి పోయి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు.రాబోయే ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడకుండా సత్రువర్తన తో ఉండాలని సూచిస్తూ ముందస్తు చర్యలలో భాగంగా వాళ్లను మందమర్రి తహసీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేసారు.ఆ కార్యక్రమంలో మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి,మందమర్రి ఎస్ఐ చంద్ర కుమార్,హరీశేఖర్,రామకృష్ణపూర్ ఎస్ఐ రాజశేఖర్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**సొంతగూటికి చేరుకున్న ఊస కోయిల ప్రకాష్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 3 (అక్షరం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ భీమదేవరపల్లి మండలంలో బిజెపి పార్టీ నుండి భారీ చేరికలు జరిగాయి.బిజెపి పార్టీకి గురువారం రాజీనామా చేసిన ఊస కోయిల ప్రకాష్ అనుచరులు శుక్రవారం మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆశీస్సులతో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో కి వెళ్లిన ఊస కోయిల ప్రకాష్ తన అనుచరులతో మళ్లీ సొంతగూటికి చేరుకోవడంతో పార్టీలో నూతన ఉత్తేజం కలిగించింది. ఈ సందర్భంగా ఊస కోయిల ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం పొన్నం ప్రభాకర్ సొంత పార్టీతో విభేదించి సోనియా గాంధీతో కొట్లాడి రాష్ట్రాన్ని సాధించుకున్నారు.పొన్నం ప్రభాకర్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కొత్తకొండ గ్రామంలో ప్రచారం ముమ్మరం చేశారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఊసకోయిల ప్రకాష్, గోపగోని లింగయ్య, మీస మహేష్, ఒద్దుల సంపత్, పాతపల్లి యాదగిరి, మేకల వెంకన్న, నేతుల మోహన్, కొత్తకొండ ఉపసర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ, గరిగే శ్రీనివాస్, కిరణ్, రవీంద్ర చారి, రాజయ్య తదితరులు ఉన్నారు.

## రేపు జేఏసీ ఆధ్వర్యంలో చెప్యాల జ్యోతి సంతాప సభ



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 3 (అక్షరం న్యూస్)**
ఇటీవల మృతి చెందిన బహుజన ఉద్యమకారిణి, అంగన్వాడి కార్యకర్త చెప్యాల జ్యోతి సంతాప సభ ఆదివారం మండలంలోని ధర్మారం గ్రామంలో జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు భీమదేవరపల్లి మండల జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో విశేష సేవలు అందించిన జ్యోతక్క కు సభాముఖంగా నివాళులర్పించడానికి కవులు, కళాకారులు, తెలంగాణ ఉద్యమకారులు, అంగన్వాడి కార్యకర్తలు, దళిత, ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీలకతీతంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,టీజేఏసీ రాష్ట్ర చైర్మన్ ఆచార్య కోదండరాం హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో చెప్యాల ప్రకాష్, రేణికుంట్ల బిక్షపతి, మాట్ల వెంకటస్వామి, కండె సుధాకర్, పొన్నాల వినోద్ కుమార్, ఉప్పుల కుమార్ స్వామి, మాడుగుల స్వామి, టేకుల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ అధికారులపై ఒత్తిడి పెంచిన


**-త్వరలో ఆర్డీఎస్ కేనాలుకు నీటి విడుదలకు మార్గం సుగమం**
**-ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్03/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోఇరిగేషన్ అధికారులపై ఒత్తిడి పెంచిన ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం. త్వరలో ఆర్డీఎస్ కేనాలు కు నీటి విడుదలకు మార్గం సుగమం. అలంపూర్ నియోజకవర్గం లోని రైతులకు శుభవార్త. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ ఇఎన్సి మురళిదర్ తో, సిఇ రఘునాథ రావు తో, ఎస్ఈ శ్రీనివాస రావు తో మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ శశిభూషణ్ ఐఏఎస్ తో, ఇఎన్సి నారాయణ రెడ్డి,కర్నూల్ ఎస్ఇ శేఖర్ రెడ్డి తో చరవాణిలో మాట్లాడి రైతులకు 4000 లకు తగ్గకుండా ఇండెడ్ ఏర్పాటు చేయాలనీ గతంలో ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడటం జరిగింది. రైతులకు తీసుకుని గత కొద్దీ రోజుల క్రితం ఎస్ఇ కర్నూల్ నీటి పారుదల శాఖ ని కలిసి అదే రోజు ప్రిన్సిపల్ సెక్రటరీ తో మాట్లాడటం జరిగింది. ఇరు రాష్ట్రాల అధికారులు నిర్ణయం తీసుకొని త్వరలో నియోజకవర్గ ప్రజలకు మేలు చేకూరె విధంగా ఇండెంట్ పెట్టి రైతులకు నీరు అందించాలని నిర్ణయించి ఎమ్మెల్యే కి చరవాణిలో తెలిపారు. నియోజకవర్గ రైతుల తరపున ఎమ్మెల్యే అధికారులకు ధన్యవాదములు తెలిపారు. ఎవరు అధైర్యపడవద్దని. మొదట 15 రోజులు ఇండెడ్ ఏర్పాటు చేస్తారని తర్వాత దానిని పొడగించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఆర్డీఎస్ చైర్మన్ తనగల సీతారామి రెడ్డి ఉన్నారు

## పొన్నం, అలిగిరెడ్డి కలయికతో ఊపందుకోనున్న ప్రచారం

**పొన్నంతో ప్రచారం ముమ్మరం చేసిన అలిగిరెడ్డి వర్గం**
**కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్తేజం**



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 3 (అక్షరం న్యూస్)**
హుస్నాబాద్ నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సహకరించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కి సూచించినట్లు తెలుస్తోంది. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ టికెట్ రాకపోవడంతో కొన్ని రోజులుగా ఆసంతృప్తిలో ఉన్నారు. సీటు కేటాయించలేదని అలక వహించిన ఆయనను గురువారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం హైదరాబాదులోని పార్టీ ప్రధాన కార్యాలయానికి పిలిపించి మాట్లాడారు. ఏఐసీసీ ఇంచార్జ్ మానిక్ రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి, దీపా దాస్ మున్షి, బోసు రాజులతో సమావేశం నిర్వహించి బుజ్జగించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సముచిత స్థానాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.కాగా హుస్నాబాద్ నియోజవర్గంలో పొన్నం ప్రభాకర్ కి సహకరించి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ప్రవీణ్ రెడ్డికి అధిష్టానం సూచించినట్లు సమాచారం. మండలంలో ప్రవీణ్ రెడ్డి అనుచరులు, పార్టీ సీనియర్ నాయకులు సైతం పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రచారం ముమ్మరం చేశారు. పొన్నం ప్రభాకర్ గెలుపుకోసం ప్రవీణ్ రెడ్డి ప్రచారంలో పాల్గొంటారని కాంగ్రెస్ శ్రేణులు ఆశాభావంతో ఉన్నారు. పొన్నం, అలిగిరెడ్డి కలిసి పని చేసి, కాంగ్రెస్ పార్టీ జెండా ను హుస్నాబాద్ గడ్డపై ఎగరవేయడం ఖాయమని పార్టీ కార్యకర్తలు చెప్తున్నారు.

## తప్పిపోయిన బాలుడుని కుటుంబ సభ్యులకు అప్పగించిన ఏ. హెచ్. టి. యు



**హన్మకొండ బ్యూరో/నవంబర్ 03 (అక్షరం న్యూస్)**
ఎనిమిది నెలల క్రితం ఇంటి నుండి నుండి పారిపోయిన బాలుడుని తిరిగి కుటుంబ సభ్యులకు అప్పగించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు చెందిన యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ విభాగం పోలీసులు. ఈ సంఘటన కు సంబందించి వరంగల్ డీసీపీ బోనాల కిషన్ వివరాలను వెల్లడిస్తూ అంధ్రప్రదేశ్, ఎన్. టి. ఆర్ జిల్లాకు చెందిన తొమ్మిది సంవత్సరాల బాలుడి తండ్రి మరణించడంతో తల్లి వేరొకరిని వివాహం చేసుకోవడంతో నానమ్మ వద్ద వుంటున్న బాలుడు గత మార్చ్ నెల ఇంటి నుండి పారిపోయి రైలులో వరంగల్ కు చేరుకున్న బాలుడుని రైల్వే పోలీసులు చైల్డ్ లైన్ వసతి గృహానికి తరలించారు. అక్కడి నుండి బాలుడు తప్పించు కొని పోవడంతో కేసు నమోదు చేసుకున్న ఇంతేజార్ గంజ్ పోలీస్ కేసు నమోదు చేశారు. తప్పించుకొని పోయిన బాలుడు ఆచూకీ కనుగొనెందుకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు దర్యాప్తు చెపట్టిన ఏ. హెచ్. టి. యు పోలీసులు పారిపోయిన బాలుడు విజయవాడలో బిక్షటన చేస్తూ పోలీసులకు చిక్కడంతో బాలుడుని వరంగల్ తీసుకవచ్చి వరంగల్ ఏ. సి. పి సమక్షంలో బాలుని అతని నాయనమ్మకు అప్పగించారు. బాలుడ్ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఏ హెచ్ టి యు ఇన్స్పెక్టర్ వెంకట్రాం, ఎస్. ఐ లు ఫసీ, మల్లేశం, ఏ. ఎస్. ఐ భాగ్యలక్ష్మి, కానిస్టేబుల్ శ్రీనివాస్ లను ఏసీపీ అభినందించ్చారు.

## 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరణ

**-ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కు సమయం కేటాయింపు**
**-నామినేషన్లు ప్రక్రియపై అవగాహన కల్పనకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్కులు ఏర్పాటు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్: ప్రియాంక అల**
**-పోలింగ్ శాతం పెంచేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు జిల్లా ఎస్పీ డాక్టర్: వినిత్ జి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ నవంబర్.03/ అక్షరం న్యూస్**
శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్‌ను కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల విడుదల చేశారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలపై ఎస్పీ డాక్టర్ వినీత్‌తో కలిసి పాత్రికేయుల మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు నామినేషన్లు వేసేందుకు ఐదు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. నామినేషన్లు దాఖలు చేయుటకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు సమయం కేటాయించినట్లు పేర్కొన్నారు. 5వ కేదీ ప్రభుత్వ సెలవు కావడంతో నామినేషన్లు వేసేందుకు అవకాశం లేదని పేర్కొన్నారు. కొత్తగూడెం నియోజకవర్గానికి కొత్తగూడెం ఆర్టీఓ కార్యాలయం నందు, అశ్వారావుపేటకు అశ్వారావుపేట తహసిల్దార్ కార్యాలయంలోను, ఇల్లందుకు ఇల్లందు తహసిల్దార్ కార్యాలయంలోను. పినపాకకు మణుగూరు తహసిల్దార్ కార్యాలయంలోను భద్రాచలంనకు భద్రాచలం ఆర్టీఓ కార్యాలయంలోను నామినేషన్లు స్వీకరిస్తారని వివరించారు. ప్రతి రిటర్నింగ్ అధికారి కార్యాలయాలలో నామినేషన్లుకు సంబంధించి అన్ని ఫారాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నామినేషన్లు ప్రక్రియపై అవగాహన కల్పనకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్కులు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100 మీటర్లు దూరం వరకు ఎవరకి అనుమతి లేదని పేర్కొన్నారు. నామినేషన్ వేసేందుకు ఐదుగురికి అలాగే మూడు వాహనాలకు మాత్రమే అనుమతిస్తారని చెప్పారు, ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు ఎన్నికల సంఘం 40 లక్షల రూపాయలు వరకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారని, 13వ తేదీ పరిశీలన ఉంటుందని, తుది జాబితా 15వ తేదీ వరకు ఉపసంహరణకు అవకాశం ఉన్నట్లు చెప్పారు. నవంబర్ 30వ లేదీన పోలింగ్. డిసెంబర్ 2వ తేదీన ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో మహిళలకు 5 పోలింగ్ కేంద్రాలు, దివ్యాంగులకు 1. 5 ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు, 5 కేంద్రాలు యువతకు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఏ1 సంవత్సరాలు పైబడిన వారికి, 40 శాతం వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఇంటివద్ద నుండే ఫారం 12డి ద్వారా ఓటుహక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. సి విజిల్‌యాప్‌కు 96 పిర్యాదులు రాగా అన్నింటిని పరిష్కరించినట్లు చెప్పారు. ఎస్పి డాక్టర్ వినీత్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన తదుపరి నుండి ఇప్పటి వరకు 2,54,61,291 నగదు, 32,417 లీటర్ల మద్యం, 20539 కేజీల డ్రగ్స్, 2635 గ్రాముల వెండి. ఫ్రీ బీస్ సీజెడ్ ఐటెమ్స్ 5534 మొత్తం 4,81,70,963 విలువగలవి సీజ్ చేసినట్లు చెప్పారు. సీజ్ చేసినవాటిలో 92 కేసులకు సంబంధించి 191.15 లక్షలు విడుదల చేశామని, ఇంకనూ 6 కేసులకు సంబంధించి 18 లక్షలు విడుదల చేయాల్సి ఉన్నట్లు చెప్పారు. 2018 ఎన్నికల్లో పోలింగ్ తక్కువగా జరిగినట్లు గుర్తించిన 164 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ శాతం పెంచేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా అయిజ లో వాహనాలు తనిఖీ

**-అయిజ ఎస్సై నరేష్ కుమార్**

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్03/ అక్షరం న్యూస్:-**
పకడ్బందీగా అయిజ లో వాహనాలు తనిఖీ. జోగులంబా గద్వాల జిల్లా అయిజ ఎన్నికల తనిఖీలలో భాగంగా కర్నూలు రోడ్డు సమీపంలో వాహనలను తనిఖీలు నిర్వహించిన అయిజ ఎస్సై నరేష్ కుమార్.అయిజ లో ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. పట్టణంలో కర్నూల్ రోడ్ సమీపంలో శుక్రవారం ఆయన వాహనాలని తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా ఎస్సై నరేష్ కుమార్ మాట్లాడుతూ వాహనాల తనిఖీ విషయంలో ఎవ్వరికీ మినహాయింపు లేదని ప్రతీ వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆయన అన్నారు. అనంతరం డబ్బు, మద్యం,ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వస్తువులపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. రూ.50వేలకు మించి తీసుకెళ్లే నగదుకు తప్పనిసరిగా అవసరమైన పత్రాలు చూపించాలని కోరారు. ఈ తనిఖీ లో హెడ్ కానిస్టేబుల్ జయన్న, భాస్కర్ రాజ్,కృష్ణ యం శ్రీనివాస్,స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఫిరోజ్‌కు సన్మానం




**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్03/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోఅయిజ మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అయిజ మున్సిపాలిటీకి చెందిన ఫిరోజ్ ను ఘనంగా సన్మానించి స్వీట్లు పంచుకున్నారు. అయిజ మున్సిపాలిటీ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్వహించారు.ఈ సన్మాన కార్యక్రమంలో అయిజ మున్సిపాలిటీ టౌన్ మైనార్టీ అధ్యక్షులు శాలి పైల్వాన్ మరియు మైనార్టీ సీనియర్ నాయకులు బాషు, షబ్బీర్,రహీం షఫీ చాందు పరశురాముడు యాకోబు రమేష్ తదితరులు పాల్గొన్నారు,

# జోరందుకున్న కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

### కాంగ్రెస్ 6 గ్యారంటీలను ప్రజలకు వివరించిన - జాడి వెంకటేశ్వర్లు



మహబూబాబాద్ జిల్లా/గంగారం/నవంబర్ 3 (అక్షరం న్యూస్)ములుగు నియోజకవర్గంలో గంగారం మండలం లో ని కోమట్లగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం జోరందుకుంది. గురువారం గంగారం మండలం కోమట్లగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే సితక్క ఆదేశాల మేరకు భారీ గా చేరికలు జరిగాయి మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోకు సంబంధించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ కోసం అసెంబ్లీలో పోరాడిన దనసరి సితక్క ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఖచ్చితంగా అమలు చేస్తుందని తెలిపారు.మహాలక్ష్మి స్కీమ్ కింద మహిళలకు ప్రతి నెలా రూ. 2,000 సాయం చేస్తూ,ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. రూ.500కే వంట గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నట్లు తెలిపారు.రైతుభరోసా %--% రైతులు, కౌలు రైతులకు ఏటా రూ. 15,000 పంట పెట్టుబడి సాయం,వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12,000 సాయం,వరి పంటకు ప్రతి క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. గృహజ్యోతి %--% ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు %--% ఇల్లు లేనివారికి ఇంటి స్థలంలో నిర్మాణానికి రూ. 5 లక్షల సాయం,ఉద్యమకారుల కుటుంబాలకు 250 చ.గజాల స్థలం కేటాయించనున్నట్లు తెలిపారు.యువ వికాసం %--% విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. చేయూత %--% నెలకు రూ. 4,000 చొప్పున పింఛను. రూ. 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా సౌకర్యం కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అందించే 6 గ్యారంటీల ద్వారా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధించనున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు కాంగ్రెస్ పార్టీతోనే అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి గంగారం మండల ఇన్చార్జి సుంకర బోయిన మెగిళి వైఎస్ ఎంపిపి ముడిగె వీరభద్ర యుత్ అధ్యక్షుడు ముడిగె విజయ్ కుమార్ ఉపాధ్యక్షుడు ఈసం అశోక్ దుర్గం మహేష్ సురేష్ ముడిగె సందీప్ మెడ లక్ష్మిన్ రావు పిడపోయిన హరికృష్ణ జోగ రాజు సిద్దబోయిన విష్ణు మేడ పాపారావు గోగ్గెల బ(దయ్య సూరయ్య స్వామి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సునీతాలక్ష్మారెడ్డికి వంశీచంద్, రాజిరెడ్డి కోవర్టులు

- నర్సాపూర్ టికెట్ రూ.20 కోట్లకు అమ్ముకున్నరు
- నర్సాపూర్ టికెట్ పై అధిష్ఠానం పునరాలోచించాలి
- బీసీ నేతకు టికెట్ ఇస్తే గెలిపించి అధిష్ఠానానికి గిఫ్ట్ ఇస్తాం
- కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు...






**మెదక్ బ్యూరో/నర్సాపూర్ /నవంబర్ 03(అక్షరం న్యూస్ ):**

కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ అసెంబ్లీ టికెట్ ను కాంగ్రెస్ నేత వంశీచంద్ రెడ్డి రూ.20కోట్లకు అమ్ముకున్నాడని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆరోపించారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ వంశీచంద్ రెడ్డికి నర్సాపూర్ కు సంబంధం ఏంటని ప్రశ్నించారు. కల్వకుర్తికి చెందిన వంశీ అక్కడ రాజకీయం చేయకుండా తమ నియోజకవర్గంలో పనేంటని మండిపడ్డారు. నర్సాపూర్ టికెట్ ఆవుల రాజిరెడ్డికి ఇప్పించేందుకు వంశీచంద్ రెడ్డి రూ.20 కోట్ల నగదుతో పాటు రంగారెడ్డి జిల్లా మోకిలలో కొంత భూమిని కూడా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. ఢిల్లీ పెద్ద నాయకులకు పర్సనల్ సెక్రటరీగా ఉంటూ ఇలాంటి పనులు చేస్తూ పార్టీ పరువుకు భంగం కలిగిస్తున్నాడన్నారు. ఇలాంటి వారి వల్ల పార్టీకి ఎంతో నష్టం జరుగుతున్నానన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డికి రాజిరెడ్డి, వంశీచంద్ రెడ్డి కోవర్టులన్నారు. ఇప్పటికైనా పార్టీ అధిష్ఠానం నర్సాపూర్ టికెట్ విషయంలో పునరాలోంచించాలని కోరారు. బీసీ నేతకు టికెట్ ఇస్తే తామంతా పార్టీ కోసం కష్టపడి పనిచేస్తామన్నారు. ఇక్కడి సీటు గెలిపించి అధిష్ఠానానికి గిఫ్ట్ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ వెల్దుర్తి మండల ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్ రుస్తుంపేట సర్పంచ్ రాజు, నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు అంజి మాజీ యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ భరత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింగరావు రవిశంకర్ దేవి నాయక్ శివంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మన్నె శ్రీనివాస్ ఉపాధ్యక్షులు నరసింహ చారి, శివంపేట్ అధ్యక్షులు ప్రశాంత్ నర్సాపూర్ మండల్ ఎస్సీ సెల్ అశోక్ నర్సాపూర్ మండల్ బీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్ మైనార్టీ నాయకులు అజ్మత్ ఆఫీస్ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు..

# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చూపెట్టుతా...

### ప్రచారంలో దూసుకుపోతున్న రేవూరి ప్రకాష్ రెడ్డి.
### రేవూరికి బోనాలతో స్వాగతం పలికిన మహిళా సోదరీమణులు.







**హనుమకొండ /పరకాల/నవంబర్ 03, అక్షరం న్యూస్**

ఆత్మకూరు మండలంలోని హౌస్బుజురు, కటాక్షపూర్ ,కందిబండ, నిరుకుళ్ళ గ్రామలలో ఎన్నికల ప్రచారంలో పరకాల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి,పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు, మహిళ సోదరిమణులు బోనాలతో,మంగళ హారతులతో బ్రహ్మరథం పట్టారు. అనంతరం వారితో కలిసి డప్పు సప్పులుతో ఆడబిడ్డలతో కలిసి డాన్స్ చేశారు. అనంతరం ఊర్లో ఉన్న సమస్యలపై మాట్లాడి ప్రభుత్వం రాగానే మొదలుగా నిరుపేద సోదరులను ఆదుకుంటానాని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి ఇరు గ్రామాల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాలేశ్వరంలో అవినీతి జరిగిందని చెప్పినప్పుడు కేసీఆర్ సవాల్ విసిరారని,నిన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కాలేశ్వరం ప్రాజెక్టును సందర్శించారని.. లక్షకోట్లతో నిర్మించిన ప్రాజెక్టులో లక్ష్మీ ప్రాజెక్ట్ వద్ద మూడు పిల్లర్లు కూలిపోవడం, అన్నారంలో పగుళ్లు వచ్చి నీరు బయటకు వచ్చిన ఘటనలు అత్యంత దారుణం అని అన్నారు, కేసీఆర్ అవినీతితోనే కాళేశ్వరం ప్రాజెక్ట్ విఫలం అయిందని మండిపడ్డారు. రైతులకు ఎకరాకు 15 వేలు, రైతు కూలీలకు 12 వేలు, మద్దతు ధరకు రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని. తెలంగాణ రైతులకు కాంగ్రెస్ అండగా ఉంటుందని రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మరో నెల రోజుల్లో రానున్న కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. నియంత పాలనకు చరమగీతం పాడేందుకు తెలంగాణ ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. ఈ సందర్బంగా పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి పట్టని చల్లా ధర్మారెడ్డిని 50వేల ఓట్ల తేడాతో ఓడించి, పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డిని గెలిపించాలని వారు కోరారు. పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తామని దిమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,జిల్లా నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఆత్మకూరు మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాసాల పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ పై మండిపడ్డ డైరెక్టర్లు..!

**మెదక్ బ్యూరో/హత్నూర/నవంబర్ 03(అక్షరం న్యూస్):**




హత్నూర మండలంలోని కాసాల గ్రామ పి.ఎ.సి.ఎస్(ప్రాథమిక సహకార సంఘం) చైర్మన్ దామోదర్ రెడ్డి ఒంటెద్దు పోకడబై అసహనం వ్యక్తం చేశారుకాసాల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ దామోదర్ రెడ్డి వ్యవహార శైలితో ప్రతి సంవత్సరం లక్షల రూపాయల నష్టం వాటిల్లే ప్రమాదం నెలకొందని ఓట్లు వేసిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారుకాసాల పిఎసిఎస్ సొసైటీ రెడ్డి ఖానాపూర్ కాసాల గ్రామాల మధ్య లాభాల్లో నడుస్తున్న సంఘాన్ని చైర్మన్ దామోదర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ అరబిందో కెమికల్ ఫ్యాక్టరీ(మార్క్ ) సహాయ సహకారాలతో నడిచే జై కిసాన్ ప్రైవేటు సంస్థకు మేలు కలిగేలా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాసాల పిఎసిఎస్ నుంచి బదిలాయించడం పట్ల స్థానికంగా గల డైరెక్టర్లు రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు అధికార బలంగా ఉన్న సన్నిహితుడైన దామోదర్ రెడ్డి తన పలుకుబడితో కాసాల సొసైటీని నీరుగారిస్తున్నారని స్థానికులు మండిపడ్డారు ఏకపక్షంగా అధికార బలంతో తీసుకున్న నిర్ణయాన్ని డైరెక్టర్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారుప్రభుత్వ రంగ సంస్థ అయిన కాసాల ప్రాథమిక సహకార సంస్థ చైర్మన్ గా కొనసాగుతూ ప్రైవేట్ రంగ సంస్థ అయిన మాస్ ఆధ్వర్యంలో నడుస్తున్న జై కిసాన్ చీఫ్ ప్రమోటర్గా కొనసాగుతూ ఆ సమస్యకు లబ్ధి చేకూరేలా నిర్ణయాలు తీసుకోవడం పట్ల స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకిస్తున్నారు దామోదర్ రెడ్డి నిర్ణయం వెనకకు తీసుకోకపోతే డైరెక్టర్లు రైతులు ధర్నా రాస్తారోకో చేయడంతో పాటు జిల్లావ్యాప్తంగా కార్యాచరణ చేపడతామని స్థానికులు హెచ్చరించారు....

## గెలుపే ప్రధమంగా యువతకు భారీ నజరానా



**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 3 -**

నవంబరు 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో గెలుపే పరమావధిగా వివిధ ప్రధాన పార్టీలు పోటాపోటీగా ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ గెలుపు కోసం గ్రామాలలోని యువతకు భారీగా నజరానాలను అందిస్తున్నట్లుగా తెలుస్తుంది. యువతను ఆకట్టు కొనడం కోసం క్రీడా సామాగ్రి ( క్రికెట్ కిడ్స్ వాలీబాల్ కిడ్స్ క్యారం బోర్డ్స్) అందిస్తున్నారు. యువతకు మంచి మంచి ఆఫర్లు ఇవ్వడం వల్ల గ్రామాలలో గొడవలు జరుగుతున్నాయని ఇలాంటి ఆఫర్లు ఇచ్చి యువతను పాడు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన పార్టీలు గెలుపే లక్ష్యంగా ఓటర్లకు ఆఫర్లు ఇస్తూ ప్రలోభాలకు గురి చేస్తున్నారని కొందరు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాలలో క్రీడా సామాగ్రిని యువతకు అందజేశారు. మరికొన్ని గ్రామాలలో క్రీడా సామాగ్రిని పంపిణీ చేసేందుకు గ్రామాలలో భారీగా నిల్వ చేసినట్లుగా తెలుస్తుంది. ఇట్టి విషయంపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రామగుండం నియోజకవర్గంలో మొదటి నామినేషన్ దాఖలు..మన్మోహన్ నామినేషన్ దాఖలు




**జ్యోతి నగర్ నవంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా విద్యార్థుల రాజకీయ పార్టీ కి చెందిన తమ్మెర మన్మోహన్ రిటర్నింగ్ అధికారికి శుక్రవారం నామినేషన్ పత్రాలు అందజేశారు. రామగుండం నియోజకవర్గంలో మొదటి నామినేషన్ దాఖలు అయింది. మన్మోహన్ పెద్ద ఎత్తున ఎన్టిపిసి నుంచి మహిళలతో ర్యాలీ నిర్వహించారు. టౌన్షిప్ లోని జడ్పీ స్కూల్లో ఏర్పాటుచేసిన ఎన్నికల కార్యాలయం వరకు ర్యాలీ జరిగింది అనంతరం ఆయన ఎన్నికల కార్యాలయంలో తన నామినేషన్ పత్రాలను అందజేశారు

## ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

### రామగుండం రిటర్నింగ్ అధికారి జే. అరుణశ్రీ

**రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నవంబర్ 10 వరకు (ప్రభుత్వ సెలవు రోజు తప్ప)**
**ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ**



**జ్యోతి నగర్, నవంబర్ -3: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 23-రామగుండం శాసనసభ నియోజకవర్గానికి ఎన్నికల నిర్వహణ నియమావళి 1961 లోని 3వ నియమం ప్రకారం రామగుండం రిటర్నింగ్ అధికారి జే. అరుణశ్రీ శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేశారు.ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి లేదా అతని ప్రతిపాదకులు నవంబర్ 10వ తేది వరకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు రామగుండంలోని ఎన్టిపిసి , జ్యోతి నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయం నందు రిటర్నింగ్ అధికారికి లేదా సహాయ రిటర్నింగ్ అధికారి, రామగుండం తహసిల్దార్ జి.కుమారస్వామి నకు నామినేషన్ పత్రాలు సమర్పించాలని, ప్రభుత్వ సెలవు దినములలో నామినేషన్ పత్రాలు సమర్పించడానికి వీలు లేదని రిటర్నింగ్ అధికారి తెలిపారు.నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పొందవచ్చని అన్నారు. నామినేషన్ పత్రాలను నవంబర్ 13 రోజున ఉదయం 11 గంటలకు రామగుండం శాసనసభ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పరిశీలించ బడతాయని అన్నారు.నామినేషన్ ఉపసంహరణకు అభ్యర్థి / ప్రతిపాదకుడు/ ఏజెంట్ ఉపసంహరణ నోటీసు నవంబర్ 15 సాయంత్రం మూడు గంటల్లోగా రిటర్నింగ్ అధికారికి లేదా సహాయ రిటర్నింగ్ అధికారికి అందించ వచ్చని, ఎన్నిక అనివార్యమైనచో అనగా పోటీ ఉన్న యెడల నవంబర్ 30 రోజున ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య పోలింగ్ జరుగుతుందని తెలిపారు .

## చాముండేశ్వరి తల్లి అండతో ముందుకు కదులుతున్న కాషాయ దళం



**మెదక్, బ్యూరో, చిలిపిచేడ్, నవంబర్, 3 ( అక్షరం న్యూస్)**

చిలిపి చెడు మండల్ చాముండేశ్వరి అమ్మవారి దర్శనం చేసుకుని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మురళి యాదవ్ గడపగడప ప్రచారం చిట్కుల్ నుంచి తండాలు గ్రామపంచాయతీలు ప్రచారం చేయడం జరిగింది ఇందులో బిజెపి ఎమ్మెల్యే మురళి యాదవ్ అజమరి నాగేష్ చండూర్ దశరథ మరియు శ్రీకాంత్ గౌడ్ మరియు నాయకులు కార్యకర్తలు పెద్దలు ప్రచారం చేయడం జరిగింది

## పరకాల ముస్లింలు చల్లా వెంటే.....

## ముఫీనా ఫాతిమా హమీద్.



**హనుమకొండ / పరకాల/ నవంబర్ 03, అక్షరం న్యూస్.**

తెలంగాణా రాష్ట్రం ఏర్పడిననాటి నుండి ముస్లిం మైనారిటీల కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. వారంతా బిఆర్ఎస్ వెంటే ఉంటారని పరకాల మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు ముఫీనా ఫాతిమా హమీద్ అన్నారు. గత పాలకులు ముస్లిం మైనారిటీలను ఓటర్లుగా మాత్రమే చూసే వారని, సిఎం కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తరువాత మైనారిటీల సంక్షేమనికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. దేశం లో ఎక్కడ లేని విదంగా పేద ముస్లిం ఆడ బిడ్డల వివాహానికి షాది ముబారక్ పథకం ద్వారా రూ,1,00,116 అందిస్తున్నారని తెలిపారు.మసీదు మౌజన్, ఇమామ్ లకు ప్రతి నెల రూ,5000 గౌరవ వేతనం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు.
రంజాన్ మాసంలో నిరుపేద ముస్లింలకు బట్టలు మరియు రంజాన్ విందును ఏర్పాటు చేస్తుందన్నారు. పేద ముస్లిం విద్యార్థులకు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థి పైన ఒక లక్ష 25 వేలు ఖర్చు చేస్తుందని తెలిపారు. చిరు వ్యాపారాలు చేసే పేద ముస్లిం కుటుంబాల కోసం 100%సబ్సిడీ తో ఒక లక్ష రూపాయల రుణం అందచేస్తున్నారని అలాగే పేద మహిళల కొరకు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా కుట్టు మిషన్లు అందిస్తున్నారని అన్నారు. ఇప్పుడు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గ ముస్లిం మైనారిటీలు చల్లా ధర్మారెడ్డికి తమ మద్దతు తెలిపి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి.

## జిల్లెల్ల మురళి మాదిగ.



**హనుమకొండ/ పరకాల/ నవంబర్ 03, అక్షరం న్యూస్.**

స్థానిక పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మార్పీఎస్ పరకాల హడక్ మండల అధ్యక్షుడు బొచ్చు అనంత్ మాదిగ అధ్యక్షతన వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ పరకాల మండల ఇంచార్జ్ జిల్లాల మురళి మాదిగ పాల్గొని మాట్లాడుతూ, ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ లక్ష్యసాధన కోసం ఈనెల 11న హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్ లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ నిర్వహించడం జరుగుతుంది. ఈ మహాసభ కి ముఖ్య అతిథిగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొంటున్నారని ఆయన అన్నారు. కావున మాదిగ, ఉప కులాల చిరకాల లక్ష్యం కోసం విద్యార్థిని విద్యార్థుల పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించబోయే సభకి ప్రతి మాదిగ, ఉపకులాల విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మేకల తేజ మాదిగ, వరుణ్ మాదిగ, గాంధీ మాదిగ ,రాజు మాదిగ, సాయి మాదిగ, కార్తీక్ మాదిగ, శృతి మాదిగ, సృజన మాదిగ, మానస మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే బిఆర్ఎస్ ఎజెండా.

**-ఆశీర్వదించి 3వ సారి ఎమ్మెల్యే గా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తా.**

**- ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి**





**నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి/నవంబర్ 3 (అక్షరం న్యూస్)**

తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రజలకు ఎన్నో రకాల సంక్షేమాలను అందించిందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని కారువంగ, జమిస్తాపూర్, చిన్న ముద్దునూరు, నడిగడ్డ, గౌరారం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని గ్రామాలలో మౌలిక వసతులు కల్పించి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దని,అన్నారు. మరింత అభివృద్ధి కోసం మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో సర్పంచులు పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి బి ఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమాలను వివరించి మరొకసారి ఎమ్మెల్యేగా మర్రి జనార్దన్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బైకాని శ్రీనివాస్ యాదవ్ ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు మాజీ జెడ్పిటిసి మండల పార్టీ అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి వివిధ గ్రామాల ఎంపిటిసిలు సర్పంచులు పార్టీ మండల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అబ్రహం కు భద్రత పెంపు

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్03/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోఎమ్మెల్యే అబ్రహం కు భద్రత పెంపు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రం లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే లకు భద్రత పెంచాలని ఆదేసించినందుకు గాను శుక్రవారం జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 4o4 భద్రతను పెంచారు. ఎమ్మెల్యే డాక్టర్ వియం అబ్రహం కు నిత్యం నలుగురు గన్మెన్లు ఉండనున్నారు. నూతనంగా కేటాయించిన గన్మెన్లు శుక్రవారం వారు ఎమ్మెల్యే డా వియం అబ్రహం దగ్గర రిపోర్ట్ చేశారు.



# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వియం అబ్రహం

-పచ్చర్ల గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న
-ఎమ్మెల్యే డా వియం అబ్రహం
-అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం
-మంచి చేసిన సీఎం మళ్లీ గెలుస్తారు ముచ్చటగా మూడోసారి సీఎం గా నిలుస్తారు
-ప్రజలందరూ కెసిఆర్ వెంటే ఉన్నారు
-అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమమే నా ధ్యేయం
-నియోజకవర్గ ప్రజలే నా కుటుంబం
-ప్రజాక్షేత్రంలోని నా ఆనందం కష్టం సుఖం
-పేద ప్రజల అభివృద్ధి నా అభిమతం
-కారు గుర్తుకు ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించగలరు
-రాబోయే కాలంలో మరింత అభివృద్ధిని కాంక్షిస్తూ మిగిలిన పనులన్నీ పూర్తి చేసుకుందాం







**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్03/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వియం అబ్రహం. పచ్చర్ల గ్రామంలో జోరుగా ప్రచారం. అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం.మంచి చేసిన సీఎం మళ్లీ గెలుస్తారు ముచ్చటగా మూడోసారి సీఎం గా నిలుస్తారు. ప్రజలందరూ కెసిఆర్ వెంటే ఉన్నారు. అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమమే నా ధ్యేయం. నియోజకవర్గ ప్రజలే నా కుటుంబం ప్రజాక్షేత్రంలోని నా ఆనందం కష్టం సుఖం.పేద ప్రజల అభివృద్ధి నా అభిమతం. కారు గుర్తుకు ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించగలరు. రాబోయే కాలంలో మరింత అభివృద్ధిని కాంక్షిస్తూ మిగిలిన పనులన్నీ పూర్తి చేసుకుందాం. అలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ వియం అబ్రహం రాజోలి మండలం పచ్చర్ల గ్రామంలో ముఖ్య నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.ప్రతి ఒక్కరికి సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ మహిళలను ముసలివారిని వ్యాపారస్తులను ప్రతి ఒక్కరిని కలుస్తూ సంక్షేమ పథకాలను వివరిస్తూ సీఎం కేసీఆర్ నిలబెట్టినటువంటి టిఆర్ఎస్ అభ్యర్థి అయిన తనకు కారు గుర్తుపై ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని అంతేకాకుండా ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ ని గెలిపించుకుందామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశ చరిత్ర ఖ్యాతిని నిలబెట్టారని అభివృద్ధిలో దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టారని తెలిపారు. నియోజకవర్గంలో నేటికీ ఎవరు చేయనని అభివృద్ధి పనులు చేశానని నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను ఏదో ఒక రూపంలో సీఎం కేసీఆర్ ఇచ్చారని తెలిపారు. రాబోయే కాలంలో మిగిలిన పనులన్నీ పూర్తి చేసి అభివృద్ధి చేస్తూ అలంపూర్ నియోజకవర్గం చేస్తానని తెలిపారు కాబట్టి కారు గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించగలరని ప్రతి ఒక్కరికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఎన్నికల వ్యయ ఖర్చులు ఖచ్చితంగా నమోదు చేయాలి

**పర్యవేక్షణలో ఎలాంటి లోపం లేకుండా చూడాలి**
**- సెంట్రల్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ భేరా రామ్ చౌదరి**
**పేడ్ న్యూస్, సోషల్ మీడియా పై దృష్టి సారించాలి**
**అభ్యర్థులు ఇచ్చే ప్రకటనలు ఎంసిఎంసి ముందస్తు అనుమతి తప్పనిసరి**
**ప్రచారానికి వినియోగించే అనుమతి లేని వాహనాలను గుర్తించాలి.**
**జిల్లాలో ఓటర్ల ప్రలోభాల అంశాలపై పటిష్ట నిఘా**
**- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్.**



**నాగర్ కర్నూల్ నవంబర్ 3 (అక్షరం న్యూస్)**

నాగర్ కర్నూలు జిల్లాలో శాసనసభ నియోజకవర్గాల్లో ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసిన నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు ఖచ్చితంగా నమోదు చేయాలని భారత ఎన్నికల కమిషన్ నియమించిన జిల్లా వ్యయ పరిశీలకులు భేరా రామ చౌదరి అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ లతో కలిసి కేంద్ర ఎన్నికల వ్యయ పర్యవేక్షకులు భేరా రామ్ చౌదరి, శుక్రవారం ఐడిఓసి మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల పర్యవేక్షణ నోడల్ అధికారులు, నియోజకవర్గాల సహాయ వ్యయ పర్యవేక్షకులు, అకౌంటింగ్ టీంల సభ్యులతో సమావేశం నిర్వహించి వారి విధులపై సమీక్షించారు.ఈ సందర్భంగా సెంటర్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ మాట్లాడుతూ......

ఎన్నికల నిర్వహణ కోసం భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్ టీం, వీడియో సర్వేయలెన్స్ టీం, వీడియో పరిశీలన టీం, అకౌంటింగ్ టీమ్ ల సభ్యులు జిల్లాలో సమర్థవంతంగా తమ బాధ్యతలను నిర్వర్తించేలా చూడాలని నోడల్ అధికారులను ఆదేశించారు.నాగర్ కర్నూలు జిల్లాలో నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట శాసన సభ నియోజకవర్గాకు జరగనున్న ఎన్నికలలో పోటీ చేయు రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఆమోద, ఆమోద యోగ్యం కాని ఖర్చుల వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ టీమ్, వి.ఎస్.టి., వి.వి.టి లు చేపట్టే నమోదు ప్రక్రియను చేయాలని అన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ద్వారా నిర్వహించు ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్ షోలు అన్నింటిని వీడియో సర్వేయలెన్స్ టీం సభ్యులు రికార్డింగ్ చేసి వీడియో పరిశీలన సభ్యుల ద్వారా సదరు వీడియో పరిశీలించి వివరాలను అకౌంటింగ్ టీం సభ్యులకు సమన్వయం చేసుకోవాలన్నారు.అకౌంటింగ్ టీం సభ్యులు వివరాలను షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. అనంతరం పూర్తి వివరాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పించాలని అన్నారు. ర్యాలీ లు , సమావేశాలు ద్వారా నిర్వహించిన పార్టీ, ప్రచార ఖర్చులు నిర్ణయించిన రేట్ ల ప్రకారం నమోదు చేయాలని అన్నారు. పోటీ చేయుఅభ్యర్థులు తమ ప్రచార వ్యయ ఖర్చుల వ్యయ అకౌంట్ లు, రిజిస్టర్ లు సక్రమంగా నిర్వహించాలని అన్నారు.
వ్యయ పరిశీలకులు అభ్యర్థుల ఖర్చులను నామినేషన్ వేసిన తర్వాత ఎన్నికల సందర్భంగా, ఎన్నికల అనంతరం పరిశీలన చేయనున్నారని, పరిశీలనకు మధ్య మూడు రోజుల వ్యవధి ఉండాలని ఆయన స్పష్టం చేశారు .
అనుమతి తీసుకున్న వాహనాలు కంటే ఎక్కువ ఉపయోగించిన ఖర్చులు నమోదు చేసి అనుమతి రద్దు చేయాలని అన్నారు. ఒకరు అనుమతి తీసుకున్న వాహనం వేరే అభ్యర్థి ఉపయోగించ రాదని, ఆ అభ్యర్థి వ్యయం లో ఖర్చు నమోదు చేసి అనుమతులు రద్దు చేయాలని అన్నారు.కరపత్రాలు, పోస్టర్ లు, ఫ్లెక్స్ లు ముద్రించినపడు ప్రింటర్ మరియు ప్రచురణకర్తలు ఎన్నికల ప్రజా ప్రాతినిధ్య చట్టం1951 ప్రకారం నిబంధనలు పాటించాలని అన్నారు.ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ఎన్నికల లో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ ఆండ్ మానిటరింగ్కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్లు, ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా లో ప్రకటనలు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయడం జరగాలి అన్నారు.ఓటర్లను ప్రలోభ పరిచేలా డబ్బు,మద్యం పంపిణీ పై ఫ్లయింగ్ స్క్వాడ్ లు, ఎస్.ఎస్.టి లు తనిఖీ లు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.
అదే విధంగా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ఉచితంగా అంద చేసే కానుకలు అనగాచీరలు, కుట్టు మిషన్ లు, స్పోర్ట్స్ కిట్ లు, గడియారం లు, బొమ్మలు, టార్చి లైట్ లు, గొడుగు లు, ఆభరణాలు, సైకిల్స్, కాస్మెటిక్స్, స్కూల్ బ్యాగ్ లు, సెల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, టీ షర్ట్ లు, మిక్సీ గ్రైండర్ లు వంటివి పంపిణీ చేయకుండా కట్టు దిట్ట మైన చర్యలు తీసుకోవాలని అన్నారు.
జిల్లా వ్యయ పరిశీలన కమిటీ నోడల్ అధికారి జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ బాబు, సహాయ వ్యయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని, సహాయ వ్యయ పరిశీలన అధికారులు రిటర్నింగ్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు.అనుమానాస్పద బ్యాంక్ లావా దేవీ లు,10 లక్షల కంటే మించి నగదు జమ ,ఉపసంహరణ, ఆన్లైన్ ద్వారా మల్టిపుల్ లావా దేవీ లపై పర్యవేక్షణ చేయాలని అన్నారు.ఐన్ కం టాక్స్, వాణిజ్య పన్నుల శాఖ, వ్యయ పరిశీలన శాఖలు ఎన్నికల వ్యయం నమోదు లో సమన్వయము తో పని చేయాలని అన్నారు.ఎం సి ఎం సి కమిటీ ద్వారా రోజువారి దిన పత్రికల్లో వచ్చే ఫెడ్ న్యూస్ పై దృష్టి సారించాలన్నారు.సోషల్ మీడియా పై పటిష్టంగా ఉంచాలన్నారు.
సమావేశంలో జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.....జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో 10 చెక్పోస్టుల ద్వారా పటిష్టన్నిగా ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లావ్యాప్తంగా ఎస్ ఎస్ టి, వి ఎస్ టి, నియోజకవర్గానికి నాలుగు చొప్పున నియమించి తనిఖీలు ముమ్మరం చేయడం జరిగిందన్నారు.ప్రతి చెక్పోస్టు వద్ద నిర్వహించే తనిఖీలను కలెక్టరేట్ నుండి ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.ఎన్నికల్లో ఓటర్లకు ప్రలోభాలకు గురి చేసే అంశాలపై పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.
అంతకుముందు జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీలు సెంట్రల్ అబ్జర్వర్ను స్వాగతం పలికి మొక్కను బహుకరించారు.అనంతరం జిల్లా ఎన్నికలపై ఎస్పీ కలెక్టర్లతో ఆయన వివిధ అంశాలపై చర్చించారు.ఈ సమావేశం లో జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి శ్రీనివాస్ బాబు, ఎన్నికల జిల్లా పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారులు నర్సింగ్ రావు, రమాదేవి, ఏపీఆర్ఓ తిరుపతయ్య నాగర్ కర్నూల్ కొల్లాపూర్ అచ్చంపేట నియోజకవర్గల సహాయ వ్యయ పర్యవేక్షకులు, అకౌంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 60 ఏండ్ల గోసకు పదేళ్లలో పరిష్కారం..

## .మళ్లీ బీఆర్ఎస్దే అధికారం : మంత్రి తలసాని

హైదరాబాద్ : తెలంగాణ సమాజం 60 ఏండ్ల గోసకు పదేళ్లలో పరిష్కారం చూపిన మహానీయుడు సీఎం కేసీఆర్ అని సనత్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదం అన్నారు. నీళ్లు, నిధులు, నియామాకాలతోపాటు, పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించి రాష్ట్రాన్ని ఆర్థికంగా పురోగమనంలోకి తీసకెళ్లారని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైన తర్వాత తెలంగాణలో తాగు, సాగునీరు అవకాశాలు మెరుగుపడ్డాయని తెలిపారు.

%ఖఅఱఎశీం.ఱఅ
%ఇప్పటివరకు దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా పేదల కోసం సొంతింటిని పూర్తి స్థాయిలో నిర్మించలేకపోయింది. కానీ లబ్ధిదారులకు రూపాయి ఖర్చు చేయకుండానే లక్షలు విలువ చేసే డబుల్ బెడ్రూం ఇండ్లను సీఎం కేసీఆర్ నిర్మించడంతోపాటు, పంపిణీ చేశాడని వివరించారు. శుక్రవారం సోమాజీగూడలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటు, కేసీఆర్ పాలన, రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, పేదలకు చేకూరిన ప్రయోజనాలను వివరించారు.

తెలంగాణ అభివృద్ధి, కేసీఆర్ పాలన దక్షత ప్రతిపక్షాలకు పనిలేకుండా చేశాయని, అందుకే పనికిరాని ఆరోపణలు, చేతగాని హామీలతో జనాలను ఓట్లు అడుక్కుంటున్నారని ఎద్దేవా చేశారు. వారి మాటలు నమ్మి సుభిక్షంగా ఉన్న తెలంగాణను కట్టబెట్టొద్దని రాష్ట్ర ప్రజలకు సూచించారు. అతిపెద్ద ప్రాజెక్టుగా చెప్పే కాళేశ్వరంలో చిన్న చిన్న ఘటనలను ప్రతిపక్షాలు భూతద్దంలో చూస్తున్నాయని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టును జర్నలిస్ట్ సమాజం స్వయంగా పరిశీలించాలని సూచించారు.

కేటీఆర్ హయాంలో హైదరాబాద్ అనూహ్య రీతిలో అభివృద్ధి చెందిందన్నారు. అంతర్జాతీయ కంపెనీలు, వేల కోట్ల పెట్టుబడులే ఆయన పనితీరుకు నిదర్శనం అన్నారు. వరల్డ్ క్లాస్ ఇన్ ఫ్రాను అందించడమే లక్ష్యంగా చేపట్టిన ఎస్ఎన్డీ ప్రాజెక్టులతో విశ్వనగరానికి ఏమాత్రం తీసిపోని విధమైన అండర్ పాస్లు, ఎక్స్ప్రెస్వేలు, స్టీల్ బ్రిడ్జిలు, ఫ్లైఓవర్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఓడిపోయే సీట్లలో బీసీలకు అవకాశం ఇస్తున్నారని మండిపడ్డారు. 78 సీట్లతో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని, ఎవరి మద్ధతు అవసరం ఉండదన్నారు.



## గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### స్టేషన్ ఘనాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) నవంబరు 3: ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించి అవకాశమిస్తే స్టేషనఘన్పూర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని స్టేషనఘన్పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం పతేషాపూర్, ఇబ్రహీంపూర్, లక్ష్మీతండ, సోమయ్యకుంటతండ, మాచారం, దాసన్నగూడెం, ఖిలాషాపూర్ గ్రామాలలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. అంతకు ముందు అన్ని గ్రామాలలో ప్రజలు కోలాటాలు, బతుకమ్మలతో కడియం శ్రీహరికి ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం, సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్న ధీమాను ఆయన వ్యక్తం చేశారు. కాంగ్రెసు ఓటేస్తే కష్టాలుతప్పవని. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అంకిత భావంతో పని చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికే మరో సారి పట్టం కట్టాలని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం అజయ్ మణికంఠ, లింగాల ఘ ణపురం జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్, మారజోడు రాంబాబు, వై.కుమార్ గౌడ్, ఎంపీటీసీ శాగ నాగరాజు, దొరగొల్ల యాదగిరి, సర్పంచ్లు దొరగొల్ల అయిలమ్మ, లావణ్య, పార్వతి,గుడి రాంరెడ్డి, నాయకులు శ్యాంసుందర్, యాదగిరి, మహిపాల్ రెడ్డి, వీరస్వామి, కొడిదేటి శంకర్, లోకుంట్ల సుభాష్, బాబు, మహేందర్, కావ టి యాదగిరి, ఉప్పలయ్య, శ్రీనివాస్, బండ మీది కుమార్, శివరాత్రి రాజు, శాగ అశోక్, అల్లిబిల్లి నరసయ్య, అల్లిబిల్లి సుధాకర్, మహమ్మద్ గౌస్, నవీన్,బాల్నే రవీందర్, ఆలేటి నవీన్ తదితరులు పాల్గొన్నారు

## పాలకుర్తిలో స్వతంత్ర అభ్యర్థిగా మంద యాకామల్ల నామినేషన్




జనగామ/పాలకుర్తి /నవంబర్ 03 / అక్షరం న్యూస్ /పాలకుర్తి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా యాకమల్లు ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగినది. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్ కు శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థిగా మంద యాకమల్లు స్వతంత్ర అభ్యర్థిగా మొదటి నామినేషన్ పత్రాలలో సమర్పించడం జరిగినది. అనంతరం యాకమల్లు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లో అగ్రవర్ణాల అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలిచి వారు ఆస్తులు సంపాదించుకుంటూ వాళ్ళ వర్గాలకే పని చేస్తున్నారని, బహుజన కులాల అభ్యర్థిగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో నన్ను గెలిపించాలని, బహుజన కులాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ ఆసీఫ్ ఆధ్వర్యంలో ముస్లింల ఆత్మీయ సమ్మేళనం



కొడకండ్ల, నవంబర్03(అక్షరం న్యూస్):

కొడకండ్ల మండల కేంద్రంలో గల మసీదులో ముస్లింల ఆత్మీయ సమ్మేళనం మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండీ ఆసిఫ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ ఆసీఫ్ మాట్లాడుతూ ముస్లింలకు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్నిరకాల సంక్షేమ పథకాలు అందాయని,ముస్లింలు అందరం దయన్నకు మద్దతుగా ఉంటామని దయ్యన్న లక్ష ఓట్ల మెజారిటీతో గెలవాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి, ఇంచార్జి బాను కిరణ్ రావు, మండల పార్టీ అధ్యక్షులు సిందె రామోజీ, పేరం రాము,వెంకటేశ్వర్ రావు,సర్పంచ్ పసునూరి మధుసూదన్,గాంధీ నాయక్, అమరేందర్ రెడ్డి,కుమార్, బాబర్,శన్న,సతీష్,రమేష్,ప్రేమ్ కుమార్,ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు పాలాభిషేకం



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-ధర్మపురి మండల కేంద్రంలో గురువారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తే ధర్మపురి నియోజకవర్గంలోని దళితులందరికీ దళిత బంధు ఇస్తానని ప్రకటించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి ఈశ్వర్ చిత్రపటాలకు దళిత నాయకులు టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో దళిత బంధు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని దళితుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల వ్యవహరిస్తున్న డాక్టర్ రవి రాథోడ్

- తక్షణమే సస్పెండ్ చేయాలి
- వరంగల్ పార్లమెంటరీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉల్లెంగుల యాదగిరి,గబ్బేట బాబు
- శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారికి ఫిర్యాదు




జనగామ/పాలకుర్తి/,నవంబర్ 03/ అక్షరం న్యూస్/ నియోజకవర్గం కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డిప్యూటేషన్ పైన వైద్యాధికారిగా పనిచేస్తున్న రవిరాథోడ్ ను వెంటనే సస్పెండ్ చేయాలని ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉల్లేంగుల యాదగిరి,గబ్బేట బాబు లు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం తన సామాజిక వర్గానికి చెందిన గిరిజన నాయకులను మంత్రి కేటీఆర్ దగ్గరికి తీసుకువెళ్లి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా వ్యవహరించారని ఆరోపించారు. స్టేషన్ ఘనపూర్ మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించవలసి ఉండగా మంత్రి అండదండలతో పాలకుర్తిలో ప్రభుత్వ ఆసుపత్రిలో డిప్యూటేషన్ పైన పనిచేస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకుడిగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. గురువారం మంత్రి కేటీఆర్ దగ్గరికి తన సామాజిక వర్గాన్ని తీసుకొని వెళ్లి బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పనిచేస్తామని రవి రాథోడ్ హామీ ఇచ్చినట్లు వారు ఆరోపించారు. రవి రాథోడ్ గత కొంతకాలంగా సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణం పేరుతో రాజకీయాలు చేస్తూ మంత్రి ఎర్రబెల్లి అనుచరుడిగా వ్యవహరిస్తున్నారని తక్షణమే రవి రాథోడ్ ను ప్రభుత్వ విద్యాధికారిగా విధుల నుండి తొలగించాలని పాలకుర్తి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్ కు ఫిర్యాదు చేశారు. ఆధారాలతో తగు విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## తండాల తలరాతలు మార్చిన ఘనత కెసిఆర్

- గిరిజనులను విభజించే కుట్రకు పాల్పడుతున్న రేవంత్ రెడ్డి
- సీఎం కెసిఆర్ ను మరోసారి ముఖ్యమంత్రి చేయండి
- మంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు



జనగామ/పాలకుర్తి / నవంబర్ 03/ అక్షరం న్యూస్/ తండాల తలరాతలు మార్చిన ఘనత కెసిఆర్ దేనని, అలాంటి కెసిఆర్ ని మరోసారి ఆశీర్వదించలని బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సీఎం కెసిఆర్ నాయకత్వములో బి ఆర్ ఎస్ పాలనలో గ్రామాలకు మహర్దశ లభించి, నేడు స్వయం పాలనలో స్వతంత్ర పాలన సాగించుకుంటూ గ్రామ పంచాయతీలుగా వెలుగొందుతున్నాయన్నారు. 7 శాతం ఉన్న గిరిజనులకు 12శాతానికి రిజర్వేషన్లు పెంచిన్నది కెసిఆర్ అని, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గిరిజనుల మధ్య వర్గీకరణ చిచ్చు పెడుతున్నాడన్నారు. తండా వాసులు కెసిఆర్ కు రుణ పడి ఉండాలని అన్నారు. మండలంలోని దుబ్బ తండా, గుడి కుంట తండాల్లో తండా బాట నిర్వహించి,పార్టీ జెండాలు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ప్రచార సభలలో మంత్రి దయాకర్ రావు మాట్లాడారు. తెలంగాణ కు ముందు తండాలు సాగునీరు, లేక, మంచినీరు లేక, కనీస సదుపాయాలు లేక తండ్లాడేవి. కనీస సౌకర్యాలు లేక గిరిజనులు ఇబ్బందులు పడ్డారు. తెలంగాణ తర్వాత, కెసిఆర్ సీఎం అయ్యాక తండాల తండ్లాట తప్పించారు. ప్రతి తండాను గ్రామ పంచాయతీ గా మార్చారు. వారి తండాల్లో వారి రాజ్యాన్ని తెచ్చారు. దీంతో మంచినీటి కోసం కిలోమీటర్ల కొద్ది పోయే బాధ తప్పింది. సాగునీటితోపాటు భూగర్భ జలాలు పెరిగాయి. ఇతర గ్రామాల శివార్లుగా ఉండే తండాలకు కనీస సదుపాయాలు కలిగాయి. గ్రామాలకు దీటుగా గిరిజన తండాల అభివృద్ధి పరచిన ఘనత మన బి ఆర్ ఎస్ ప్రభుత్వానిది. ఒక్కో తండాకు రూ.కోటి తో అభివృద్ధి జరిగిందని,ఇంకా కోట్లాది రూపాయల సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ప్రతి తండాకు నూతన గ్రామ పంచాయతీ భవనం ఏర్పాటు అవుతున్నది. అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్ళీ కష్టాలు తప్పవు అన్నారు. రైతుల నడ్డి విరవడానికి 3 గంటల కరెంటు చాలంటోంది. 24 గంటల కరెంటు కావాలా? 3 గంటల కరెంటు కావాలా? 3 పంటల బిఆర్ఎస్ కావాలా? ప్రజలు తేల్చుకోవాలన్నారు. మన కోసం పాటుపడుతున్న సీఎం కెసిఆర్ కు, నాకు అండగా నిలవాలని, కష్టాల్లో సుఖాల్లో మీతో నేను ఉన్నాను. ఎప్పుడూ ముఖం తెలియని వాళ్ళు మీ దగ్గరకు వస్తున్నారు. ఈ ఎన్నికలు అయిపోతే వారు వెళ్ళిపోతారని ఆయన అన్నారు. మహిళలు సంప్రదాయ పద్ధతుల్లో డప్పు చప్పుళ్ళు, నృత్యాలతో బతుకమ్మలతో ఎదురేగి, కుంకుమ తిలకం దిద్ది, బైక్ ర్యాలీ నిర్వహిస్తూ మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. తండాల ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఉమ్మడి పరకాల మాలల ఆత్మీయ సమ్మేళనం..



హనుమకొండ/ పరకాల/ నవంబర్ 03, అక్షరం న్యూస్.

ఉమ్మడి పరకాల మండలల మాలల ఆత్మీయ సమ్మేళనం పరకాల పట్టణంలోని పద్మశాలి భవన్ లో శుక్రవారం నిర్వహించారు. ఇందులో బాగంగా తెలంగాణ మాలల పోరాట సమితి సీనియర్ నాయకులు దుబాసి వెంకట స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా తెలంగాణ మాలల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పేరుమాండ్ల వెంకటేశ్వర్లు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకేశ్వరపు రమేష్ లు పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడం జరిగింది . రాష్ట్ర అధ్యక్షులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోయే రోజులలో మాలలు అంత ఏకధాటిగా నిలబడి మనకు రావాల్సిన రాజకీయ, సామాజిక రిజర్వేషన్లు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో మాలల ఓట్లు కీలకం కాబట్టి ఈ తెలంగాణ రాష్ట్రంలో మాలలను గుర్తించలేని సమక్షంలో మా సామాజిక వర్గం అందరం ఏకమౌతామని హెచ్చరించారు. ఇప్పటికీ మా వర్గాన్ని ఎన్నికలలో వినియోగించుకుంటూ మమ్మలని అణగదొక్కాలని ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికీ రాజకీయ నాయకులు గెలవాలన్న ఎదైనా పండుగ అయిన మేము ముందుండి ప్రచారం చెయ్యనిధి ఏ ఒక్క రాజకీయ నాయకుడు ముందుకు పోలేదు ఏ ఒక్క పండుగ ముందుకు సాగదు అని తెలియ చేశారు . ఈ కార్యక్రమంలో దుబాసి కృష్ణ ప్రసాద్, శ్రీరాముల పైడి, కొనమాల పాపయ్య, బోగం శ్రీనివాస్, పంజాల సారంగపాణి, పసుల శంకర్, డా పి సంజీవ్ దండ్రి నారాయణ, దండ్రె సందీప్, మేకమల్ల వీరన్న, బందెల రఘుపతి మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వార్డ్ సభ్యులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## రామగుండం నియోజకవర్గంకు తొలి రోజు ఇద్దరి నామినేషన్లు





జ్యోతి నగర్ నవంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం శాసనసభ( జనరల్) నియోజకవర్గానికి మొదటి రోజు శుక్రవారం ఇద్దరు అభ్యర్థులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జై అరుణశ్రీ కి నామినేషన్ పత్రాలను అందజేశారు,శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించగానే విద్యార్థుల రాజకీయ పార్టీకి చెందిన అభ్యర్థి తమ్మెరా మన్మోహన్ రామగుండం నుండి తమ పార్టీ కార్యకర్తలతో ర్యాలీగా ఎన్ టి పి సి టి ఎస్ కాలనీ వరకు ర్యాలీగా తరలివచ్చారు అక్కడినుండి ఎన్నికల నిబంధనలు మేరకు రిటర్నింగ్ కార్యాలయం వరకు తమను బలపరిచే సభ్యులతో కలిసి వెళ్లి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు, అదేవిధంగా పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి పెరుమండ్ల వేద భూషణ్ గోదావరిఖని నుండి తమ కార్యకర్తలతో వచ్చి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ పత్రాలను అందజేశారు, ఎన్నికల్లో పోటీ పోటీకి నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు పూర్తి వివరాలతో అందజేశామని అన్నారు

### రిటర్నింగ్ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు

ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం వద్ద కేవలం పోటీ చేసే అభ్యర్థులు, రిటర్నింగ్ కార్యాలయ సిబ్బంది మినహా మీడియా ప్రతినిధులతో సహా ఎవరిని కూడా లోనికి అనుమతించకుండా 100 మీటర్ల దూరంలోనే నిలిపివేస్తూ భారీ బందోబస్తు ఏర్పాటు చేపట్టారు, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం సమయంలో పోలీసులచే భారీ బందోబస్తు కొనసాగుతుంది, పోటీ చేసే అభ్యర్థి తో పాటు అతనికి షూరిటీగా ఉండే సభ్యులను మాత్రమే అనుమతిస్తున్నారు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం పరిధిలోకి అనుమతించకుండా నిలిపిస్తున్నారు

## అభ్యర్థుల ఎన్నికల వ్యయ ఖర్చులు ఖచ్చితంగా నమోదు చేయాలి



కామారెడ్డి జిల్లా/కామారెడ్డి, ఎల్లారెడ్డి/నవంబర్3/అక్షరం న్యూస్: శాసనసభ నియోజకవర్గ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చు ల వివరాలను నామినేషన్ వేసిననాటినుం డి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు ఖచ్చితంగా న మోదు చేయాలని జిల్లాఎన్నికల వ్యయ ప రిశీలకులు పర శివమూర్తి అన్నారు శుక్ర వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స మావేశ మందిరంలో నోడల్ అధికారులు సహాయ వ్యయ పరిశీలకులు ఎఫ్ ఎస్ టి వి ఎస్ టి ఎస్ ఎస్ టి తదితర బృందాలు ఎన్నికల విభాగం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎన్నికల అధికా రి జిల్లా ఎస్పీ సింధు శర్మతో కలిసి పాల్గొ న్నారు ఈ సందర్భంగా అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ అభ్యర్థుల ఖర్చులకు సంబం ధించి పూర్తిసలహాలుసూచనలను అందించారు వీడియో సర్వేలన్స్ టీమ్ ఇచ్చే ఎవి డెన్స్ ఆధారంగా ఖర్చులు లెక్కించి జాగ్రత్త గా షాడో రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు అదేవిధంగా ఫ్లయింగ్ స్క్వా డ్ స్టాటిస్టికల్ సర్వేలెన్స్ టీం ఎంసిఎంసి తది తర కమిటీల నుండి సమాచారాన్ని సేక రించి వాటి ఆధారంగా ఖర్చులు లెక్కిస్తూ రోజువారి నివేదిక సమర్పించాలని సూచిం చారు అభ్యర్థి ఖర్చు రిజిస్టర్లోని అకౌంటింగ్ నిర్వహణ లోపాలను వెంటనే నివృత్తి చేసుకోవాలని ఎన్నికలదృశ్యనెలరోజులుఅత్యం త కీలకమని అకౌంటింగ్ టీం సమన్వయం తో పనిచేయాలని వ్యయ నిర్వహణకు సం బంధించి ఎన్నికల సంఘంసూచించిన మార్గదర్శకాలు సంగ్రహ పుస్తకంతెలుగులోము ద్రించి రాజకీయ పార్టీలకు అభ్యర్థులకు అందించాలని సూచించారు ఎన్నికల ని యమావళి ఉల్లంఘనకు సంబంధించి ప్ర జలు జిల్లా యంత్రానికి సమాచారం అం దించే విధంగా సి విజిల్ యాప్ 1950 టోల్ ఫ్రీ నెంబర్ తో పాటు వాట్సాప్ ద్వారా వా యిస్ మెసేజ్ లు ఇవ్వడానికి మెయిల్ ద్వా రా ఫిర్యాదు చేయడానికి కంట్రోల్ రూమ్ లు 24 గంటలు పనిచేసే విధంగా తగిన ఏ ర్పాట్లను చేయాలని సూచించారు అనంత రం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లా డుతూ జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ స్టాటిస్టికల్ సర్వేలెన్స్ బృంద వాహనాలకు సి సి కెమె రా జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేసి చెక్ పో స్ట్ ల వద్ద గట్టిగా ఏర్పాటు చేశామని కం ట్రోల్ ఫ్రీ సి విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదల ను కు తక్షణమే స్పందించి సమీపంలోని ఫ్లై న్స్ కార్డు బృందాలకు సమాచారం అందిం చి నిమిషాలలో చేరు కొని చర్యలు తీసు కుంటున్నామని ఇప్పటివరకు 21 ఫిర్యా దులందాయని అన్నారు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు సమా ధానం ఇస్తున్నామని ప్రింట్ అండ్ ఎలక్ట్రా నిక్ మీడియాతో పాటు సామాజిక మధ్య మాలలో వచ్చే రాజకీయ ప్రకటనలను ని రంతరం పర్యవేక్షిస్తున్నామని అన్నారు సు విధ యాప్ ద్వారా ఫస్ట్ కం ఫస్ట్ పద్ధతిలో అనుమతులు ఇస్తున్నామనిపేర్కొన్నారు జిల్లా ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ జి ల్లాలో నగదు మద్యం నార్కోటిక్ వంటి అక్ర మ రవాణా అరికట్టడానికి గట్టి చర్యలు చే పట్టామని ఇప్పటి వరకు1 కోటి 72 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపా రు జిల్లాలోనిమహారాష్ట్ర కర్ణాటక సరిహద్దు ప్రాంతాల వద్ద ఎనిమిది చెక్పోస్టుల వద్ద ని రంతర నిఘా ఉంచామని తెలిపారు ఈ స మావేశంలో నోడల్ అధికారులు అకౌంటింగ్ టీం ఎలక్షన్ సూపరింటెండెంట్ లు సంబం ధిత అధికారులు పాల్గొన్నారు

## వెల్గటూర్ మండల బిజెపి అధ్యక్షుడుగా గోపతి జనార్దన్



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా గోపతి జనార్ధన్ మరియు ఎండపల్లి మండలం అధ్యక్షులుగా శ్రీ రావు హనుమంతరావు లను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీ గెలుపుకై కృషి చేస్తానని అన్నారు.



# మానవీయ కోణంలో ఆలోచన చేసే మనసున్న మారాజు సీఎం కేసీఆర్..

- **నా ఆడబిడ్డల ఆరోగ్య రక్షణ కోసం మెడికల్ కళాశాలను ప్రారంభింపజేశా.**
- **ఆరు నెలలకు ఒకసారైనా మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి.**
- **ఎన్నికల్లో ఆదరించండి కార్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.**
- **రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.**

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 3/అక్షరం న్యూస్:

మానవీయ కోణంలో ఆలోచన చేసే మనసున్న మారాజు సీఎం కేసీఆర్ అని రామగుండం శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.

శుక్రవారం మున్సిపల్ మహిళ కార్మికు సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలువాలని మీ రుణం తీర్చుకోవడానికి మెడికల్ కళాశాల ఎర్పాటు చేయుంచానని అన్నారు. జిల్లా కెంద్రాల్లో మెడికల్ కళాశాలలు ప్రభుత్వం మాంజూరు చేసిన సందర్భంలో సిఎం కేసీఆర్ ని ఓప్పించి మెప్పించి మెడికల్ కళాశాలను 500 కోట్లతో ప్రారంభించి కార్పోరేట్ వైద్యం పేద కుటుంభాలకు అందుబాటులోకి తెచ్చామన్నారు.నా ఆడబిడ్డలంతా ఆరోగ్యాల పట్ల శ్రద్ద వహించాలని నా కుటుంబంలో జరిగిన విధంగా మరే కుటుంభంలో జరుగవద్దన్నారు. 6నెలలకోసారి మహిళలు వైద్య పరిక్షలు చేయుంచు కోవాలనీ మెడికల్ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ పేరిట పథకం తీసుకువచ్చిందన్నారు రామగుండం లో జరిగిన అభివృద్ధి చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గమైన ప్రచారాలు చేస్తుందన్నారు. ప్రజలందరు మళ్లీ తమకు మద్దతూగా నిలువాలనీ కారు గుర్తు కు ఓటు వేసిగెలిపించాలన్నారు.అనంతరం 5 వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వెముల శంకరయ్య అడిచెర్ల రాజేషం భూట్ల శంకర్ మహిళలు కవిత సావిత్రి కమలతో పాటు 30 మంది బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు.వారిని ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో రామగుండం బీ.ఆర్.ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మన్ రావు, రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్,నాయకులు కౌశిక హరి,డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు,కార్పోరేటర్లు కల్వచర్ల కృష్ణ వేణి,నాయకులు జె.వి.రాజు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఒక్క ఛాన్స్ ఇవ్వండి అభివృద్ధి చేస్తా -కేకే మహేందర్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల /ముస్తా బాద్/నవంబర్-03(అక్షరం న్యూస్)**

సిరిసిల్ల ప్రాంత బిడ్డ గా ఇక్కడే పుట్టిన వ్యక్తిని బతికిన సచ్చిన చివరి వరకు మన ప్రాంత అభివృద్ధి కి కట్టుబడి ఉన్నానని సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రస్తుతం ఎన్నికల బరిలో ప్రచారం చేస్తున్న కేకే మహేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యెల్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల తో కలిసి కేకే మహేందర్ రెడ్డి ముస్తా బాద్ పట్టణం లో ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 7 తేదీన సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ ల ప్రచారంలో భాగంగా ఇంటింటికి కాంగ్రెస్ పార్టీకి అనూహ్యంగా మద్దతు లభిస్తుంది అన్నారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పరిపాలనలో అవినీతి పాలన నడిచింది అని, ఆ బానిస సంకెళ్లు తెంచు కోవడానికి ప్రజాస్వామ్య బద్దంగా ముందుకు పోతామని ప్రజలు అంటున్నారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకులు మారుతాయి అని ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని అనుకున్నామని కానీ, తెలంగాణలో గడీల పాలన ప్రారంభమైందన్నారు .ప్రతి మండలంలో మంత్రి ముఖ్య అనుచరులుగా ఇద్దరు ముగ్గురు ఉంటూ బెదిరింపులకు పాల్పడి దోచుకొని తింటున్నారు అన్నారు. కేటీఆర్ ఎన్నికైన తర్వాత ఎక్కడ అభివృద్ధి జరగలేదని కేవలం కొంతమంది నాయకులకు మాత్రమే అభివృద్ధి జరిగిందన్నారు. ఇప్పటికే కేటీఆర్ ఓడిపోతానని భయం పట్టుకుందని ఈ భయంతో కూడిన బెదిరింపులకు పాల్పడుతున్నరని అన్నారు. ఇటీవల టిఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద వీడ్కోలు సభలో సభకు డబ్బులు పంచి తరలించారాని, దీనిలో నాయకులు డబ్బులు దోచుకుని, వచ్చినవారికి తక్కువ ఇవ్వడంతో విషయం తేటతెల్లమైందన్నారు.ఇప్పుడు ఓడిపోతానని తెలిసి అందరి ఇండ్ల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. గతంలో ఎలాంటి ఆస్తిపాస్తులు లేనటువంటి కొంతమంది నాయకులు మంత్రి కేటీఆర్ ప్రోత్బలంతో కార్లలో తిరుగుతూ డబ్బులు దోచుకుంటున్నారన్నారు టిఆర్ఎస్ పార్టీ నాయకులను కొనుగోలు చేయగలరు కానీ ఓటును, ప్రజలను కొనలేరన్నారు ,కాళేశ్వరం ప్రాజెక్టుతో అవినీతి బయటపడిందని కాళేశ్వరం పునాదిరాయి వేసినప్పుడు అది కాళేశ్వరం కాదు శనీశ్వరుని అని, అది మేడిగడ్డ కాదు తెలంగాణ పాటి గడ్డ అని అన్నారు కేవలం కాళేశ్వరం రీ డిజైనింగ్ పేరుతో ఒక కోటి . 25 లక్షల కోట్లు వెచ్చించారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం దోచుకోవడానికి పన్నాగమని, ప్రజల అవసరాల కోసం కాదన్నారు .తెలంగాణ రాష్ట్ర ఏర్పడినప్పుడు 60 కోట్ల మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ నేడు 5 లక్షల కోట్ల అప్పుల స్థితికి తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల ప్రాంత ప్రజలు ముక్త కంఠంతో స్థానికున్ని గెలిపించుకొని అవినీతి పాలనకు చరమ గీతం పాడాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లు కొండం రాజిరెడ్డి, మిరియాల కార్ శ్రీనివాస్, ఎస్సీ సెల్ కన్వీనర్ రమేష్, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ నిమ్మల రవి ,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శి వంగ మోహన్ రెడ్డి సారుగు రాకేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బరిలో, కరీంనగర్ లో మొట్ట మొదటి నామినేషన్



కరీంనగర్ జిల్లా బ్యూరో,03 నవంబర్ (అక్షరం న్యూస్):నిరంతరం ప్రజల సమస్యలపై పోరాడుతూ, ఎర్ర మందుకు, పచ్చ నోటుకు అంతరించి పోతున్న నిజాయితీ "ఓటు" ని కాపాడడమే లక్ష్యంగా పెట్టుకొని ప్రజలను, యువతి-యువకులను రాజకీయాలపై చైతన్య పరుస్తూ కరీంనగర్ భారతీయుడుగా పేరు తెచ్చుకున్న కోట శ్యామ్ కుమార్ కరీంనగర్ యం యల్ ఎ ( ఇండిపెండెంట్) అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది. అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ ఒంటి నిండా విషం ఉన్న పాము కాటు వేసిన బ్రతుక వచ్చు "కానీ" మద్యం మత్తులో, పైసల మాయలో బట్టల, బిర్యానీ ల మోజులో ఓటు వేస్తే మాత్రం బ్రతకడం కష్టం. అని ఆయన తెలియజేస్తూ ఓటు వేసే ముందు జనగణమన అని తలుచుకొని నీతిగా నిజాయితీగా ఓటు వేస్తూ ఈ సారి కరీంనగర్ ఎమ్మెల్యే గా తనను బారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి**



కరీంనగర్ జిల్లా బ్యూరో, హుజురాబాద్/ నవంబర్ 3 (అక్షరం న్యూస్): 2023 అసెంబ్లీ సాధారణ ఎన్నికల కొరకు అభ్యర్థులు నామినేషన్ లను దాఖలు చేసినప్పుడు ఆర్వోలు ప్రతి డాక్యుమెంట్ ను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పర్వం శుక్రవారం నుండి ప్రారంభం కావడంతో మొదటి రోజు హుజూరాబాద్ రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో జరిగే నామినేషన్ ల ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నామినేషన్ దాఖలుకు వచ్చే అభ్యర్థులకు నామినేషన్ పత్రాలు 2బి లను రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఉచితంగా అందించాలని, నియోజక వర్గానికి సంబంధించిన ఓటరు జాబితా లను అభ్యర్థులు పరిశీలించుకోవడానికి వీలుగా పోలింగ్ కేంద్రం వారీగా జాబితాను అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా ఆన్లైన్ ద్వారా కూడా పరిశీలించుకునే ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నామినేషన్ పత్రాల నమోదులో అభ్యర్థులకు సిబ్బంది సహకరించి ప్రతి కాలం నమోదు చేసేలా చూడాలని, ఒకవేళ ఏదైనా కాలంలో చెప్పాల్సింది ఏమి లేనప్పుడు లేదు/వర్తించదు అని ఖచ్చితంగా రాసేలా చూడాలని సూచించారు. సెక్యూరిటీ డిపాజిట్ అనంతరం రిటర్నింగ్ అధికారికి అభ్యర్థి నామినేషన్ పత్రాలను సమర్పించినప్పుడు అనెగ్జర్-19, ఫార్మాట్-26 అఫిడవిట్, బ్యాంక్ ఖాతా, కుల ధ్రువీకరణ, ఫోటోలు, ఇతర నియోజకవర్గానికి చెందిన వారైతే వారి ఓటు వివరాలు తెలిపే సర్టిఫైడ్ కాపి, అభ్యర్థి పోటి చేసే పార్టీ గుర్తులను తెలియజేశార లేదా,మొదలైనవి క్షుణ్ణంగా పరిశీలించాలని,నామినేషన్ స్వీకరణ అనంతరం స్క్రూటీనికి సంబందించిన సమయాన్ని అభ్యర్థులకు తెలియజేయాలని అన్నారు. నామినేషన్ సమర్పించిన అనంతరం అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించిన వివరాలను తెలియజేస్తూ క్యాండిడేట్ హ్యాండ్ బుక్ మొదలైనవి అందించాలని, నామినేషన్ తో పాటు అభ్యర్థి సమర్పించిన పత్రాల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.అనంతరం కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పలు విభాగాలను పరిశీలించారు. నామినేషన్ నాటి నుండి అభ్యర్థుల ఖర్చులను రికార్డు లలో నమోదు చేయాలని, ఈ రికార్డుల నిర్వహణ ఎన్నికలు ముగిసే వరకు కోనసాగించాలని ఆదేశించారు. పార్టీలకు చెందిన వారి ఖర్చులను పార్టీ పేరుతో ఏర్పాటు చేసిన రిజిస్టర్ లో, ఇండిపెండెంట్ అభ్యర్థులకు సంబంధించిన ఖర్చులను షాడో రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. హుజూరాబాద్ రిటర్నింగ్ అధికారి రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మణికొండలో బీఆర్ ఎస్ పార్టీకి మెజారిటీ ఖాయం : రామకృష్ణారెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 03/ అక్షరం న్యూస్ :

మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ ఎస్ పార్టీ భారీ మెజారిటీని కట్టబెట్టేందుకు శ్రమిస్తున్నామని మణికొండ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మణికొండ మున్సిపాలిటీలో 3వ రోజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశానికి తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా మారిందని తెలిపారు. బీ.ఆర్.ఎస్ పార్టీ గెలుపుకు అందరూ శ్రమించాలని తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేయడంలో బీఆర్ ఎస్ పార్టీ సఫలీకృతమైందన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బి.ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీరాములు, కౌన్సిలర్లు కావ్య, శైలజ, లావణ్య, మైనార్టీ అధ్యక్షుడు బషీర్, రాజేంద్రనగర్ బీ.ఆర్.ఎస్వి ఇంచార్జ్ శ్రావణ్, మంగళ్యమ్ ఫౌండేషన్ చైర్పర్సన్ డాక్టర్ కీర్తి లత , కుమార్, శ్రీకాంత్, శివగంగా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు వజ్రాయుధం .... కళాజాత బృందాల ప్రచారం



జ్యోతి నగర్, నవంబర్ -03: పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం నియోజకవర్గ పరిధిలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), రామగుండం నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్.ఓ) అరుణశ్రీ ఆదేశాల మేరకు స్వీప్ ఆధ్వర్యంలో మహిళలకు మునిసిపల్ కార్యాలయంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, స్వీప్ జిల్ల నోడల్ అధికారి రవూఫ్ ఖాన్, రామగుండం కమిషనర్ స్వీప్ నోడల్ ఆఫీసర్ స్వరూప రాణి, మీడియా కమ్యూనికేషన్ నోడల్ ఆఫీసర్ రజినీ, ఉత్తమ ప్రతిభ కనపరిచినవారిని ఎంపిక చేశారు.చైతన్య రథంతో కళాజాత బృందం కళాకారులు రామగుండం, పాలకుర్తి మండలాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలను మాతంగికాలనీ, గౌతమినగర్, ఎఫ్.సి.ఐ. గేట్, క్రిష్ణనగర్, ఎఫ్.సి.ఐ. క్రాస్ రోడ్ ,కొత్తపల్లి ,రామారావు పల్లి మరియు పాలకుర్తి లలో ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ సందర్భంగా లిస్వీప్ నోడల్ అధికారిణి స్వరూపరాణి మాట్లాడుతూలి, ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని, ఓటరు నమోదు శాతాన్ని రామగుండం నియోజక వర్గంలో పెంచాలని పిలుపునిచ్చారు.ఓటు వజ్రాయుధం అంటూ కళాకారులు పాటలతో ఓటర్లను ఆలోచింపజేసేలా ఉత్తేజపరిచారు.ఈ కార్యక్రమంలో మెప్మా , మునిసిపల్ సిబ్బంది, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యం : ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 03/ అక్షరం న్యూస్ : కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రజలు సహకరించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. శుక్రవారం రాజేంద్రనగ.ర్ సర్కిల్లోని శాస్త్రీపురం డివిజన్లో ప్రచారం నిర్వహించారు. వట్టినాగుల పల్లి కి చెందిన యువకులు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. మణికొండ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ కంటెస్టెడ్ కౌన్సిలర్ సత్యనారాయణ, మరియు కంటెస్టెడ్ కౌన్సిలర్ బాలు అనుచరులతో కలిసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కస్తూరి నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ప్రజాహితమైన, ప్రజా రంజికమైన పాలన అందించాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి కాంగ్రెస్ పార్టీని గెలిపించి గిఫ్ట్ ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు పక్కాగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.భారతీయ జనతాపార్టీ, బీఆర్ ఎస్ పార్టీలు ప్రజలను మోసగిస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్, ప్రధాని మోడీలు మాయ మాటలతో ఓట్లను సాధిస్తున్నారన్నారు. ప్రజలు ఈ సారి కాంగ్రెస్ పార్టీని విశ్వసిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-మండలంలోని కుమ్మరిపల్లి గ్రామం నుండి ప్రస్తుత బి ఆర్ ఏస్ పార్టీ కుమ్మరిపల్లి గ్రామ ఉపసర్పంచ్ మరియు వార్డు మెంబెర్ మరియు 47 మంది కార్యకర్తలు,స్తంబంపల్లి గ్రామం నుండి ప్రస్తుత బి అర్ ఏస్ పార్టీ వార్డు మెంబెర్, మాజీ టెంపుల్ చైర్మన్ మరియు స్తంబంపల్లి 50 మంది కార్యకర్తలు,రాంనూర్ గ్రామానికి చెందిన జాతీయ దళిత నాయకులు మాజీ సర్పంచ్ లు శుక్రవారం అడ్లూరి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.ఈ సందర్భంగా లక్ష్మన్ కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,సర్పంచ్ లు మెరుగు మురళి గౌడ్, బొప్పు తిరుపతి,రాందేని రమ-కోటయ్య, రామిల్ల గంగయ్య-మంజుల, ఎంపిటిసిలు ఎండి బషీర్,జాడి రాజేశం, జగిత్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ గంద్ర శ్రీకాంత్ రావు,ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, బిసెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్, ధర్మపురి కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ మెరుగు నరేష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ పుదరి రమేష్, వేల్పుల రవి, కాశ శ్రీధర్,గోపతి నరేష్,ఎనగందుల సంతోష్,ఎండి అభి , ధావుల శశి, మన్నే జితేందర్,వేలంక శ్రీను మరియు వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి అర్ ఏస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-ఎండపల్లి మండలం రాజారాంపల్లి కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ కార్యాలయాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రారంభించారు.

## రాజేంద్రనగర్‌లో బీఆర్ ఎస్ గెలుపు ఖాయం : మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 03/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ప్రచారంలో భాగంగా కార్పోరేషన్ పరిధిలోని 18 వ వార్డ్ లోని పలు కాలనీలలో ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి బీ.ఆర్.ఎస్. ఎమ్మెల్యే అభ్యర్థి టి.ప్రకాష్ గౌడ్ ను గెలిపించాలన్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలు కుడా స్వచ్ఛదంగా బీ ఆర్ ఎస్ పార్టీతోనే ఉన్నామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్, కార్పొరేటర్లు చంద్రశేఖర్, శ్రీనాథ, పద్మవతి పాపయ్య యదవ్, అస్లాం బిన్ అబ్దులా, సాగర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బొర్ర రాందాసు, సీనియర్ నాయకులు, గోపాల్ ముదిరాజ్, రజాక్, అగ్రికల్చర్ మర్కెట్ డైరెక్టర్ రాజు, యూత్ ప్రెసిడెంట్ మల్లేశ్ యాదవ్, మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దు చెక్ పోస్ట్ లలో తనిఖీలు పక్కగా చేపట్టాలి

**- రాజన్న సిరిసిల్ల ఎన్నికల వ్యయ పరిశీలకులు మణిగండసామి విస్తృత తనిఖీలు, రిజిస్టర్ ల పరిశీలన**



సిరిసిల్ల 03, నవంబర్(అక్షరం న్యూస్):

శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో వాహనాల తనిఖీలు పక్కాగా చేపట్టాలని రాజన్న సిరిసిల్ల ఎన్నికల వ్యయ పరిశీలకులు మణిగండసామి అధికారులకు సూచించారు. శుక్రవారం రాత్రి జిల్లా సరిహద్దు గ్రామాలైౖ ఫాజుల్ నగర్ , కోదురుపాక గ్రామాల్లో ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ లను ఆకస్మి కంగా తనిఖీ చేశారు. రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాటిక్ సర్వే లెన్స్ బృందాలకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు నగదు, బంగారం, ఇతరత్రా కానుకల పంపిణీ చేసే అవకాశం ఉన్నందున ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. తనిఖీల ప్రక్రియ ను వీడియో చిత్రీకరణ చేయాలన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఫ్లయింగ్స్క్వాడ్, స్టాటిస్టికల్ అకౌంటింగ్, వీడియో సర్వేలెన్స్, వ్యయ పరిశీలకుల బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టా లని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు లేకుండా భారీ ఎత్తున నగదు, బంగారం వంటివి తరలిస్తే వెంటనే సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్ప గించాలన్నారు. సీజ్ చేసిన వస్తువులకు వివరాలు కూడిన రశీదులను అందజే యాలన్నారు. తనిఖీలలో ఎన్నికలవ్యయ పరిశీలకులు వెంట జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి రామకృష్ణ, ప్రత్యేక అధికారిని స్వప్న లు ఉన్నారు.

## ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 3/ అక్షరం న్యూస్ : ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని బందు ని శాలువాలతో సత్కరించారు అనంతరం స్వీట్లు వినిపించి ఘనంగా వారి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎల్లప్పుడూ ఇలాగే మీ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని భగవంతుని కోరుకుంటూ మీరు ఎల్లప్పుడూ పెన్షనర్ల యొక్క సమస్యల పరిష్కారానికి వారి యొక్క సాధక బాధకాలను తీర్చడంలో మీ వంతు కృషి అభినందనీయమని హర్షించారు అనంతరం అందరూ స్వీట్స్ హాట్స్ స్వీకరించి ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్, కోశాధికారి డి కృష్ణమూర్తి. సుబ్బయ్య చౌదరి, టి శివ ప్రసాద్, ఎస్ రాజబాబు, పంపన సత్యనారాయణ, మాదిరెడ్డి రామ్మోహనరావు, ఎం వి ఎస్ నారాయణ, ఐలయ్య, బి రాజు, వేటకాని సత్యనారాయణ, ఐ బాబురావు, డి ఎస్ ఎన్ రెడ్డి, ఐ వి సత్యనారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాతస్తంభాలు తొలగించి, కొత్త స్థంభాలను ఏర్పాటు చేయాలి

**-విద్యుత్ శాఖ ఏడిఈ గోవిందు కు వినతి**



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్03/అక్షరం న్యూస్ :-మండల పరిధిలోపాతస్తంభాలు తొలగించి, కొత్త స్థంభాలను ఏర్పాటు చేయాలి. విద్యుత్ శాఖ ఏడిఈ గోవిందు కు వినతిపత్రం అందజేశారు. అనంతరం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో విద్యుత్ శాఖ కార్యాలయం నందు శుక్రవారం విద్యుత్ వినియోదారుల దినోత్సవం సందర్భంగా కార్యాలయంలో సమావేశం నిర్వహించగా అయిజ పట్టణ వాసులు వివిధ కాలనిలో విద్యుత్ స్తంభంల కొరత ఉన్నందువలన ఏడిఈ గోవిందు కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం అయిజ పట్టణంలో మాలపేట, గాజుల పేట, దేవనగర్,బుడగ జంగం కాలనీ,గత 30 సంవత్సరం క్రితం వేసిన స్తంభాలు శిథిలావస్థకు చేరడం చేత,వాటి స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని మరియు ఎక్లాస్పురం రోడ్డు వైపు ఉన్న 2006లో ఎస్సి, బీసీ మైనార్టీలకు ప్లాట్ల పట్టాలు ఇచ్చారు. అనంతరం ఇప్పుడు ఆ ప్లాట్లలో కొంతమంది గుడిసెలు వేసుకోవడం జరిగింది. కొత్త ఎస్సీ,బీసీ మైనార్టీ కాలనీలో కూడా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కూడా బీఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు మాల మల్లికార్జున మరియు బుడగ జంగం జిల్లా అధ్యక్షులు అశ్వ మరెప్ప ఏడిఈ ను కోరారు. అనంతరం వారు మాట్లాడుతూఅయిజ మున్సిపాలిటి పరిధిలోని 9వ వార్డు మాలపేట, భరత్ నగర్ పరిధిలో కొన్ని చోట్ల 30 సం రాల కిందట వేసిన స్థంబాలు కూలిపోయే పరిస్థితి ఏర్పడింది. అనుకోకుండా ఎదైనా ప్రమాదవశాత్తు జరిగితే ప్రజలకు ఇబ్బందికరమైన పరిస్థితు ఏర్పాడుతాయి.అంతేకాకుండా వాటి స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయలని అంతేగాక పట్టణంలో భరతనగర్, దేవనగర్, గాజుల పేట ప్రాంతల్లో కేత్త అరుతో స్థంబాలు ఏర్పాటు చేయుని ఏడిఈ గోవిందు కు విజ్ఞప్తి చేస్తున్నాము అని వారు అన్నారు. వివిధ విద్యుత్ శాల మండల ఏఈ లు,అమౌంట్ అధికారి,ప్రజలు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు పార్టీలతోనే మన్యానికి మనుగడ

- **భద్రాచలం పట్టణ అభివృద్ధి కోసం సిపిఐఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి**
- **సిపిఐఎం సీనియర్ నాయకులు జిఎస్ శంకర్రావు**




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /నవంబర్ 3 /అక్షరం న్యూస్ : దేశంలో రోజురోజుకీ పెరిగిపోతున్న మతోన్మాద ఉన్మాద సంస్కృతి భద్రాచలం ఏజెన్సీలో విస్తరించకుండా ఉండటంతో పాటు భద్రాచలం నియోజకవర్గం అవినీతి రహిత అభివృద్ధి కోసం సిపిఐ ఎం పార్టీ అభ్యర్థిని రానున్న అసెంబ్లీ ఎన్నికలలో గెలిపించాలని సిపిఐఎం సీనియర్ నాయకులు జిఎస్ శంకర్రావు కోరారు. శుక్రవారం నాడు స్థానిక చందర్రావు భవనంలో ఎన్నికల వ్యూహాలు , ఎత్తుగడలు అనే అంశంపై జరిగిన స్టడీ సర్కిల్ కి ఆయన ముఖ్య వక్తగా వచ్చి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం సిపిఐ ఎం పాలనలోనే అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. 2009వ సంవత్సరంలో కూడా ఒక్క అవకాశం అంటూ అధికార పార్టీకే అధికారం ఉంటే అభివృద్ధి చేస్తుందని మాయమాటలు చెప్పి పదవిలోకి వచ్చిన వారు భద్రాచలం నియోజకవర్గం ప్రజలను ఎన్ని రకాలుగా ఇబ్బందులు గురి చేశారో ఈ ప్రాంత ప్రజలు మరువకూడదని కోరారు. భద్రాచలం ఎమ్మెల్యేలుగా సున్నం రాజయ్య కుంజా బుజ్జి పార్లమెంటు సభ్యులుగా మీడియం బాబురావు పదవీకాలంలో భద్రాచలం నియోజవర్గం విద్య వైద్యం విద్యుత్ తాగు సాగునీరు రంగాలలో ఎంతో అభివృద్ధి జరిగింది అని గుర్తు చేశారు. ప్రశాంతంగా ఉన్న భద్రాచలం మన్యంలో మతోన్మాద చిచ్చులు పెట్టేందుకు బిజెపి దాని అనుబంధ బిఆర్ఎస్ పార్టీలు చూస్తున్నాయని ఆ పార్టీల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండి కమ్యూనిస్టు పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ స్టడీ సర్కిల్ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా జిల్లా కమిటీ సభ్యురాలు మలపాటి రేణుక పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకటరామారావు నాదెండ్ల లీలావతి సంతోష్ కుమార్ సభ్యులు లక్ష్మణ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## భద్రాచలం గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే...

- **తెలంగాణ రాష్ట్రంలో దొరల కుటుంబ పాలన అంతానికి తొలి అడుగు భద్రాచలం నుంచి వేసేది పొదెం వీరయ్యే......**
- **పెయిడ్ ఆర్టిస్టులతో బి ఆర్ ఎస్ నాయకులు, వీరయ్య పై బురదజల్లే ప్రయత్నం చేసిన ఆయన విజయాన్ని ఆపడం ఎవరి తరం కాదు.. టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్...**




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 3/ అక్షరం న్యూస్ : ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటుచేసిన ముఖ్య నాయకుల సమావేశంలో టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ. నవంబర్ 30వ తేదీ జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పొదెం వీరయ్య అత్యధిక మెజారిటీతో విజయం సాధించబోతున్నారని. టిఆర్ఎస్ నాయకులు భద్రాచల నియోజకవర్గంలో ప్రచారానికి వెళితే ప్రజలు తిరగబడి కొట్టే పరిస్థితి వచ్చిందని. అది అర్థమయ్యే బి ఆర్ ఎస్ నాయకులు కొందరు పెయిడ్ ఆర్టిస్టులను పెట్టుకుని, వీరయ్య పై అసత్య ప్రచారాలు చేస్తూ భద్రాచల నియోజకవర్గంలో తిరుగుతున్నారని. ఎన్ని నాటకాలు ఆడిన, ఎన్ని ఎత్తులు వేసిన బి ఆర్ ఎస్ నాయకులను నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని. డిసెంబర్ 30వ తారీఖున జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో పొదెం వీరయ్య మునిపటి కన్నా ఎక్కువ మెజారిటీతో గెలవబోతున్నారని ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్,జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు,బలుసు నాగ సతీష్, బంధం శ్రీనివాస్ గౌడ్,బత్తుల తిరుపతయ్య, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంక శ్రీనివాసరావు,ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరళ వెంకటేష్ యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్, రాస మల్ల రాము,కొలపూడి వరుణ, బసవరాజు,యేసు రెడ్డి, కాపుల శీను మహిళా కాంగ్రెస్ నాయకులు పందాల సరిత, తుమ్మల రాణి, రూపా దేవి, మద్దేటి జయ,వసీమా, హసీనా,గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

## తోకల శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరిన సదాల శ్రీనివాస్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 03/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ పార్టీ గెలుపు ఖాయమని రాజేంద్రనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బీజేపీ రాజేంద్రనగర్ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో టీడీపీ పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ సదాల శ్రీనివాస్ రెడ్డి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ

ప్రధాని మోదీ పై ఉన్న నమ్మకంతోనే పార్టీలో చేరికలు జరుగుతున్నాయన్నారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురుతుందని స్పష్టం చేశారు. బీజేపీలో డబ్బులు ఉండవు కేవలం కాషాయ జెండా మాత్రమే ఉంటుందన్నారు.కేంద్రం నుండి వచ్చిన నిధులతో మాత్రమే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంది తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏం లేదన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని తెలిపారు. ప్రజల నుంచి బీజేపీ పార్టీకి విశేష స్పందన లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాచలంలో అభివృద్ధి శూన్యం..

- **అన్ని పార్టీలు ప్రజలను మోసం చేసాయి.**
- **చిత్తశుద్ధి లేని పాలకులు, ప్రభుత్వాలు.**
- **నియోజకవర్గంలో నిరుద్యోగం విలయతాండవం.**
- **ప్రజలను మోసం చేస్తున్న పార్టీలను నిలదీయండి.**
- **ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ఓట్ల కోసం వచ్చే నాయకులను నిలదీయండి.**
- **నిస్వార్థంగా పనిచేసే వారిని ఆదరించండి.**
- **గిరిజన, గిరిజనేతర సమస్యలను పరిష్కరించే వారికే ఓటు వేయండి.**
- **భద్రాచలం నియోజకవర్గ శాసనసభ స్వతంత్ర అభ్యర్థి ప్రదీప్ కుమార్**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 3/ అక్షరం న్యూస్ : గతం ఎంతో ఘన కీర్తి కలిగిన భద్రాచలం నియోజకవర్గం ప్రస్తుతం అనేక సమస్యలతో విలయ తాండవం చేస్తుందని భద్రాచలం నియోజకవర్గ శాసనసభ స్వతంత్ర అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్ అన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటినుండి భద్రాచలం నియోజకవర్గం నామమాత్రంగానే అభివృద్ధి చెందిందని ఈ నిర్లక్ష్యానికి ఇప్పటివరకు పాలించిన పాలకులే కారణమని ఆయన ఆరోపించారు. అనేక ఒడిదుడుకుల మధ్య ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో భద్రాచలం ప్రాంతం ఎంతగానో నష్టపోయిందని, నష్టపోయిన భద్రాచలం ప్రాంతాన్ని ఏ ఒక్క రాజకీయ నాయకులు, ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడిపించలేకపోయారని ఆయన అన్నారు. భద్రాచలం పట్టణ అభివృద్ధి చెందాలంటే విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలీనం చేసిన ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణ రాష్ట్రంలో కలపాలని అనేక పోరాటాలు నిర్వహించినా ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆయన ఆరోపించారు. చట్టపరిధిలో ఏ పని చేయని రాష్ట్ర ప్రభుత్వం గిరిజన చట్టాలను బూచిగా చూపి గిరిజన, గిరిజనేతర నిరుద్యోగ యువకులను, ప్రజలను మోసం చేశాయని ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే భద్రాచలం పట్టణాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తామన్న నాయకుల హామీలు బుట్ట దాఖలు అయ్యాయని, ఏ ఒక్క అధికార పార్టీ నాయకుడు కూడా జిల్లా కేంద్రంగా ఏర్పాటు ఎందుకు ప్రయత్నించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ, పట్టణ అభివృద్ధికి ఇస్తానన్న డబ్బులు ఇవ్వకుండా శ్రీరాముడిని, ఈ ప్రాంత ప్రజలను ప్రభుత్వం మోసం చేయలేదా అని ఆయన ప్రశ్నించారు. ఈరోజుకు కూడా భద్రాచలం నియోజకవర్గాన్ని అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని, ఎన్నికల సమయంలో అనేక వరాలు కురిపించి, వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామని చెప్పడం ప్రజలను మభ్యపెట్టడమేనని ఆయన మండిపడ్డారు. భద్రాచలం నియోజకవర్గంలో ప్రతి మండలంలో చిన్న, పెద్ద తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయడం వలన అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఉండేవని ఆ విధంగా ఈ ప్రాంత నాయకులు ఎందుకు ఆలోచించలేదని ఆయన అన్నారు. ఎన్ని బలమైన ఏజెన్సీ చట్టాలు ఉన్న అమలులో లోపం కారణంగా చట్టాలు నిర్వీర్యం అవుతుంటే ప్రభుత్వం చోద్యం చూడడం సరికాదన్నారు. దళిత, బిసి, మైనారిటీ, ఓసి అన్ని వర్గాల ప్రజలు ఏజెన్సీ ప్రాంతంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆ సమస్యలను పరిష్కరించే బాధ్యత ఓటు వేసి గెలిపించిన ప్రభుత్వాలు పై ఉందని ఆయన తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులలో ప్రతి మానవుడికి ఉండడానికి ఇల్లు, చేసుకోవడానికి పని కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆ విధంగా చేయకుండా ఉచితాల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుపుతున్నారని ఆయన అన్నారు. భద్రాచలం నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కారం కాకపోగా మరింత జటిలమవుతున్న తరుణంలో ప్రభుత్వాలు ప్రజల అభివృద్ధి కోసం ఏర్పరిచిన అనేక సంక్షేమాలు పథకాలకు గండి పెడుతూ మరింత వెనుకబాటు తనానికి గురి చేస్తుందని ఇది సరైన పద్ధతి కాదన్నారు. రాబోయే ఎన్నికలలో అవినీతి రాజకీయ పార్టీలకు చరమగీతం పాడాలని, నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేసే నాయకుడిని ఎన్నుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ శ్రేణులు



కొడకండ్ల, నవంబర్03(అక్షరం న్యూస్):కొడకండ్ల పట్టణ కేంద్రంలో వెంగల్ దాస్ శ్రీనివాస్ కుటుంబాన్ని ఝాన్సీ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ శ్రేణులు పరామర్శించి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం చేయడం జరిగింది. కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రసాద్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మసురం రవీందర్,సీనియర్ నాయకులు వనంమోహన్, జిల్లా కార్యదర్శి సోమ నరసయ్య,జగన్మోహన్ రెడ్డి, సునీల్ రెడ్డి,మనోహర్, వంశీకృష్ణ, బాలాజీ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కు అండగా యువ విద్యార్థులు

**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవిగౌడ్**



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ నవంబర్ 3 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణ తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ వెంట యువ విద్యార్థులు అండగా ఉంటున్నారని అన్నారు. గతంలో పోలిస్తే సిరిసిల్ల నిరుద్యోగ వర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటయిన నుండి ఎన్నడూ లేనివిధంగా కేజీ టు పీజీ విద్య, నర్సింగ్ కాలేజ్, అగ్రికల్చర్ కాలేజ్, మెడికల్ కాలేజ్, జేఎన్టియు, యునివర్సిటీ తీసుకొచ్చిన ఘనత విద్య వ్యవస్థను మెరుగుపరిచిన ఘనత ఐటి శాఖ మంత్రి కేటీఆర్ కు మరియు కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గం విద్యార్థులు యువత బిఆర్ఎస్ పార్టీకి వెన్నంటుందనీ అన్నారు. రేపు జరగబోయే శాసనసభ ఎలక్షన్లో కేటీఆర్ కు భారీ మెజార్టీతో గెలిపించాలని విద్యార్థులకు యువతలకు బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వి నాయకులు సబ్బం హరీష్ మరియు జిల్లా నాయకులు మట్టే నరేష్, మట్టి తిరుపతి, నవీన్, నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో కరీంనగర్ ఆత్మగౌరవం

- ఓట్ల కోసం పచ్చ జెండా పంచన చేరి దారుస్సలాంకు తాకట్టు పెడుతున్నరు
- గెలిచినా, ఓడినా 'కాషాయ జెండా' వీడని చరిత్ర నాది
- ఓట్ల కోసం జెండాలు మార్చే దుర్మార్గులను గుణపాఠం చెప్పండి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్
- బండి సమక్షంలో బీజేపీలో చేరిన బహదూర్ ఖాన్ పేట బీఆర్ఎస్ నాయకులు

కరీంనగర్ జిల్లా బ్యూరో,03 నవంబర్ (అక్షరం న్యూస్): కరీంనగర్ ప్రజల ఆత్మగౌరవం ప్రమాదంలో పడిందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఓట్ల కోసం బీఆర్ఎస్ జెండాను వీడి పచ్చ జెండా ఎత్తుకున్న సిట్టింగ్ ఎమ్మెల్యే దారుస్సలాంపోయి కరీంనగర్ ప్రజల ఆత్మగౌరవాన్ని ఒవైసీకి తాకట్టు పెడుతున్నారని మండి పడ్డారు. పొరపాటున మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపిస్తే కార్పొరేషన్ ఎన్నికల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై ఎంఐఎం జెండాను ఎగరేసే ప్రమాదం ఉందన్నారు. అదే జరిగితే కరీంనగర్ ప్రజలు బొట్టుపెట్టుకుని, కంకణం కట్టుకుని తిరిగే



అవకాశం కూడా ఉండదని హెచ్చరించారు.

ఈరోజు రాత్రి ఈఎన్ గార్డెన్ ఫంక్షన్ హాలులో జరిగిన బీజేపీ కరీంనగర్ అసెంబ్లీ నియోకజవర్గ నార్త్ జోన్ నాయకులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో బండి సంజయ్ పాల్గొన్నారు .ఈ సమావేశానికి కర్నాటక ఎమ్మెల్సీ కేశవప్రసాద్, లింగసుగర్ ఎమ్మెల్యే మనప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు. నేను ఓడినా, గెలిచినా కాషాయ జెండాను వదల్లేదు. మీరిచ్చిన ధైర్యం, అండతో కాషాయ జెండాను ముద్దాడుతూ హిందూ ధర్మ రక్షణ కోసం, పేదల కోసం పోరాడుతున్న. కరీంనగర్ ఆత్మ గౌరవ పతాకాన్ని దేశమంతా ఎగరేసిన. మీరు ఎక్కడికి వెళ్లినా కరీంనగర్ వాసులమని కాలరెగరేసి చెప్పు కునేలా చేసిన. తెలంగాణలో ఎంఐఎంను లేకుండా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న. కరీంనగర్ ఆత్మగౌరవాన్ని ఒవైసీకి తాకట్టుపెట్టిన నేతలకు బుద్ది చెప్పాలని కోరుతున్నా. అట్లాగే బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నా. నేను పోటీ చేస్తున్నట్లు తెలియగానే బీఆర్ఎస్ అభ్యర్థి ఓట్ల కోసం దారుస్సలాం పోయి ఒవైసీ కాళ్లు పట్టి కరీంనగర్ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిండు. గతం లో టీడీపీ నుండి గెలిచి బీఆర్ఎస్ లోకి పోయిండు. ఆ తరువాత బీఆర్ఎస్ నుండి గెలవగానే పచ్చ జెండాతో ర్యాలీ తీసిండు. ఇప్పుడేమో ఓట్ల కోసం దారుస్సలాం పోయి ఒవైసీకి సలాం చేస్తుండు. అంతకుముందు బహదూర్ ఖాన్ పేటకు చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారందరికీ బండి సంజయ్ కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షులు ఆకుల అంజయ్య, బుర్ర హరీష్, బుర్ర అనిల్, ఆకుల రవి, విజయ్, అంజయ్య, గుర్రం శ్రీనివాస్, సంపత్, ఓదెలు, సురేష్, మహేశ్, సతీష్ కుమార్, అరుణ్, రంజిత్, రాజయ్య తదితరులు బీజేపీలో చేరిన జాబితాలో ఉన్నారు.

## బడుగు, బలహీన పేద ప్రజల బతుకులు మార్చేందుకు ఎన్నికల బరిలో..

### సిరిసిల్ల శాసన సభ అభ్యర్థి రాణి రుద్రమ

రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-03(అక్షరం న్యూస్)బడుగు, బలహీన పేద ప్రజల బతుకులు మార్చేందుకు ఎన్నికల బరిలో నిలిచినట్లు సిరిసిల్ల బీజేపీ అభ్యర్థి రాణి రుద్రమ అన్నారురాబోయే శాసనసభ ఎన్నికల సన్నాహక కార్యక్రమాలలో భాగంగా ముస్తాబాద్ లో బిజెపి కార్యాలయం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని ఆమె అన్నారు. శుక్రవారం ముస్తా బాద్ మండల కేంద్రంలో పోతుగల్ రోడ్ లో భాజపా కార్యాలయం ను ఆ పార్టీ శ్రేణులతో కలిసి కార్యాలయాన్ని ప్రారంభించారు అనంతరం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమరంలో సమాయాత్తం చేయడానికి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిరిసిల్ల ప్రజల ఆశయాలతో రేపు పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని 5 మండలలో ప్రతి గడప, ఇంటింటికి, అన్న, తమ్ముడు, అక్క చెల్లెలు అవ్వలని కలిసి నరేంద్ర మోడీ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సహాయాన్ని పథకాలను



ప్రజలకు వివరిస్తామన్నారు. ముస్తాబాద్ లో అధికార పార్టీ కేవలం నలుగురు చేతిలో కేంద్రీకృతమైందని అభివృద్ధి నిధులు తమ వద్ద పెట్టుకుని వ్యక్తిగత ఆస్తులు సంపాదించుకుంటూ రాచరిక వ్యవస్థను ఏర్పాటు చేశారని మండిపడ్డారు.మండలానికి ఐదుగురు చొప్పున బడా నాయకులు బాగుపడ్డారు తప్ప వేరే ఏమీ అభివృద్ధి చెందలేదని ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీలో ఉన్న కార్యకర్తలను బానిసలుగా చూస్తున్నారని అన్నారు టిఆర్ఎస్ పార్టీలో ఉన్న కార్యకర్తలు భాజపా పార్టీని ఆశీర్వదించి గెలిపిస్తే తమ పార్టీ కార్యకర్తలతో సమానంగా గౌరవిస్తామని చెప్పుకొచ్చారు. తనను ఆశీర్వదించి ఒకసారి అవకాశం ఇవ్వాలని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రజాస్వామ్య పరిపాలన ఎట్లా ఉంటుందో చూపిస్తామన్నారు. ఓటు చాలా విలువైనదని సిరిసిల్లలో గెలుపు చరిత్రలో లిఖించదగ్గ అంశమని కావున ప్రజలందరూ తమకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారుతమ బిజెపి కార్యకర్తలను అదిరిపించి బెదిరిపించి డబ్బులతో లొంగదీసుకునే ప్రయత్నం చేసిన ఎలాంటి వాటికి లొంగకుండా పార్టీ సిద్ధాంతం కొరకు పనిచేస్తారని ఆమె అన్నారు వీరి వెంట మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కస్తూరి కార్తీక్ రెడ్డి, మల్లారపు సంతోష్ రెడ్డి సౌళ్ళ క్రాంతి,మెరుగు అంజాగౌడ్, చీట్నేని శ్రీనివాస్ రావు ,సుధాకర్ రెడ్డి, బాద నరేష్,గిరి,పద్మ, మీసా శంకర్ మీసా సంజీవ్ చిగురు వెంకన్న,,జనార్ధన్,శ్రీకాంత్,బాల్ రెడ్డి,ఉరడి రాజు జిల్లా స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మంటేనే కాంగ్రెస్ కాంగ్రెస్ అంటేనే భరోసా

ఆరు గ్యారంటీలతో ఆకట్టుకుంటున్న కాంగ్రెస్

రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-03(అక్షరం న్యూస్)

ముస్తా బాద్ మండల కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లతో విస్తృతంగా ప్రజల్లోకి వెళుతున్నారు. ముస్తాబాద్ మండల కేంద్రం తో పాటు మోహినికుంట గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళుతూ ప్రజల్లో మమేకమవుతూ ప్రచార కార్యక్రమాన్ని ముందుకు నడిపించారని అన్నారు.

ప్రతి ఎకరాకు నీరు అందిస్తాము అని చెప్పిన కేసీఆర్ ప్రజల్ని మోసం చేస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి లక్ష కోట్ల తెలంగాణ ధనాన్ని దోచుకున్నారు అన్నారు

కేసీఆర్ ప్రభుత్వం ఏ ఒక్క వర్గాన్ని వదిలిపెట్టకుండా అందరిని మోసం చేస్తూ దోసుకున్న ప్రభుత్వం అన్నారు మళ్లీ కేసీఆర్ ను గెలిపిస్తే ఇక మనకు మిగిలేది చిప్పే అని, ఉన్న భూములు కూడా లాక్కుంటారనని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యాన్ని మళ్లీ స్థాపించుకుంటే ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ జాగాతోపాటు ఐదు లక్షల రూపాయలు వస్తాయి అన్నారుఇందిరమ్మ రాజ్యంలో మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు రు 2500 రూపాయలు ,రు. 500 కే గ్యాస్ సిలిండర్ వస్తుంది అన్నారు రైతు బంధు పేరుతో దొరలకు బడా బాబులకు దోచిపెడుతూ చిన్న సన్న కారు రైతులను నట్టేట ముంచిన



ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతు భరోసా పథకం కింద ప్రతి ఏటా రైతులకు మరియు కౌలు రైతులకు 15వేల రూపాయల భృతి మరియు వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు వరి పంటకు 500 రూపాయల బోనస్ ఇస్తాము అన్నారు టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ తో 30 లక్షల నిరుద్యోగుల జీవితాలతో చెలగాటవాడిన ఈ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిరుద్యోగ యువత ఏకమై బొంద పెట్టాలి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యువవికాసం పేరిట విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు మరియు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ మరియు ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేస్తాము అన్నారు ప్రతి పేద మధ్య తరగతి కుటుంబాల్లో వెలుగులు నింపడానికి గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తామని అన్నారు ఈ ప్రభుత్వం ఇప్పటివరకు కొత్త రేషన్ కార్డు కొత్త పింఛన్లు ఇచ్చిన దాఖలాలు లేవు అని ఇచ్చిన పింఛన్లు కూడా ప్రతి నెల ఆఖరి తేదీ వరకు కూడా వెయ్యట్లేదన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సర్వే చేపట్టి కొత్త రేషన్ కార్డులు , పింఛన్లు ఎన్ని అవసరమవుతాయో చూసి వృద్ధులకు చేయూత పథకం కింద ప్రతి నెల 4000 రూపాయల పింఛన్ 10 లక్షల ఆరోగ్య శ్రీ బీమా అందజేస్తామన్నారు ఇందిరమ్మ అంటేనే నమ్మకం హస్తం అంటేనే భరోసా అన్నారు. ప్రజల్లో నుండి విశేష స్పందన వస్తుంది కచ్చితంగా ఇందిరమ్మ రాజ్యం డిసెంబర్ 9వ తారీఖున ఏర్పడుతుంది అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కొండం రాజిరెడ్డి మిర్యల్కార్ శ్రీనివాస్ ఎస్సీ సెల్ జిల్లా కో కన్వీనర్ రమేష్ పాక్స్ వైస్ చైర్మన్ నిమ్మల రవి మోహిని కుంట కొండాపూర్ మద్దికుంట నామాపూర్ చీకోడు మొర్రయిపల్లే గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు శీలం రాజనర్సు గాంత రాజు దోనుకుల కొండయ్య గన్నే భాను రెడ్డి బుగ్గ రమేష్ కుమార్ సడిమెల బాలయ్య మండల ఉపాధ్యక్షులు కొమురయ్య క్యారం రాజు మండల ప్రధాన కార్యదర్శి వంగ మోహన్ రెడ్డి సీనియర్ నాయకులు వేల్ముల రాంరెడ్డి మాదాసు అనిల్ ఉచ్చిడి బాల్ రెడ్డి సారుగు రాకేష్ జంగిటి బాలరాజు పోతారం నవీన్ ప్రవీణ్ వంశీ నవీన్ బన్నీ కళ్యాణ్ మారుతి భరత్ సాయిచరణ్ మేరా శ్రీనివాస్ బండి లక్ష్మీపతి వరాల దేవయ్య పుట్ట కృష్ణ సర్గం శ్రీనివాస్ ఎడ్ల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాకను ఆదర్శంగా తీర్చిదిద్దుతా.. రఘునందన్ రావు

దుబ్బాక/సిద్దిపేట,నవంబర్ 03(అక్షరం న్యూస్)దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా దౌల్తాబాద్ మండలం శౌరిపూర్, మల్లేశంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దుబ్బాక ప్రగతి పథంలో నడవాలంటే బిజెపికి ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఎన్నుకుంటే ఐదేళ్లలో దుబ్బాకను మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మొద్దు అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు కిషన్,అసెంబ్లీ కన్వీనర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, అందే అనిల్ రెడ్డి, రామస్వామి, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సతీష్ కుమార్ ను మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం

### ప్యాక్స్ చైర్మన్ దేవేందర్రావు



కోహెడ/సిద్దిపేట,నవంబర్ 03(అక్షరం న్యూస్) హుస్నాబాద్ నియోజకవర్గంలో వోడితల సతీష్ కుమార్ ను మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించుకొని నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని ప్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు పిలుపునిచ్చారు. కోహెడ మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి కోహెడ మండల యువత అధ్యక్షులు జాలిగం శంకర్, కోహెడ గ్రామ యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ 3 వ సారి ఎమ్మెల్యే గా గెలవడానికి యువత ముందుండి కృషి చేయాలని,బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ, నిత్యం అందుబాటులో ఉండాలని, ప్రతి గడప గడప కు వెళ్లి కారు గుర్తును గెలిపించడం లో యువత ముందుండాలని కోరారు. అనంతరం కోహెడ లోని షేర్ బజార్ నుండి అంబెద్కర్ చౌరస్తా వరకు యువత ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆవుల మహేందర్, మండల కో?ఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖదీర్, వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి , మాజీ జడ్పీటీసీ సభ్యులు పొన్నాల లక్ష్మయ్య, ఉప సర్పంచ్ యాద అశోక్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు తిప్పారపు నాగరాజు, కోహెడ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుల శంకర్, కోహెడ గ్రామ యువత అధ్యక్షులు పెసరు సుధాకర్, బస్వరాజు రాకేష్, ముంజ కుమార్, వేముల రమేశ్, జాలిగం రాజు, బస్వరాజు రాజశేఖర్,బబ్బురు శ్రీనివాస్ , సంధాని, మధుకర్, తడెం మహేష్,ఆవేజ్, శంఖం రాజేష్,అనిల్, నాగరాజు,గడ్డం మహేష్, ఒగ్గు, రాకేష్, కుమార్, రమేష్, సంపత్, అరవింద్, శ్రీకాంత్,రాజకుమార్ ,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఆర్డీవో



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 03

(అక్షరం న్యూస్) ఓదెల మండల కేంద్రంలో ఐకెపి ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించిన పెద్దపల్లి ఆర్డీవో శ్రీధర్ ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీధర్ మాట్లాడుతూ రైతులు ఎలాంటి చెత్తాచెదారం చాలు లేకుండా ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిపిఎం రవి తాసిల్దార్ యాకన్న తోపాటు వ్యవసాయ అధికారి నాగార్జున ఏపిఎం లతా మంగేశ్వరి రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేందర్ ఏఈఓ సంధ్య ఐకెపి అకౌంటెంట్ భవాని సీసీలు విజయ మారెళ్ళ శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు

## చిప్పల పల్లి లో బీ ఆర్ ఎస్ ప్రచారం



రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-03(అక్షరం న్యూస్)

ఎన్నికల ప్రచారంలో భాగంగా ముస్తాబాద్ మండలం చిప్పపల్లి గ్రామంలో గ్రామ పార్టీ ఇన్ చార్జీలు యినా సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, చీటి వెంకట్ నర్సింగరావు ఆధ్వర్యంలో బీఆర్ ఎస్ శ్రేణులు కలిసి మేనిఫెస్టో ను విడుదల చేసి కల్వకుంట్ల తారరామారావు ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేశారు.బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు జోరుగా ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ, మ్యానిఫెస్టోలోని పథకాలు ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించారు. ప్రజలు ఏ ప్రభుత్వం మంచి చేసింది.. చేస్తుందో ఆలోచన చేసి ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పులపల్లి గ్రామ బీ అర్ ఎస్ పార్టీ ఇంఛార్జీలు సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చీటీ వెంకట నర్సింగరావు , జడ్పీటీసీ గుండం నర్సయ్య , బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భోంపెల్లి సురేందర్ రావు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు,తడెపు ఎల్లం గాడిచెర్ల దేవయ్య , రాజమల్లు ,మాచెట్టి లక్ష్మణ్,గ్రామ శాఖ అధ్యక్షుడు కంచర్ల రాజ లింగము గౌడ్, చిప్పలపల్లి పార్టీ నాయకులు,యువకలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జెడ్పిటిసి జన్మదిన వేడుకలు

చిగురుమామిడి,నవంబర్ 03(అక్షరం న్యూస్)



చిగురుమామిడి మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో చిగురుమామిడి జడ్పిటిసి గీకురు రవీందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేపించి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జిల్లా నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు తిరుపతి, వైస్ ఎంపీపీ బేతిరాజి రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు అందే సుజాత, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అంజయ్య సర్పంచ్ రవి, బోయినీ శ్రీనివాస్,సన్నీల వెంకటేశం, పార్టీ ప్రధాన కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అందే పోచయ్య, పార్టీ నాయకులు నాగెల్లి రాజిరెడ్డి, చెల్పూరి విష్ణుమాచారి, బుర్ర తిరుపతి, పెసరు శ్రీనివాస్ వివిధ గ్రామల శాఖ అధ్యక్షులు, మాల సంఘం అధ్యక్షుడు బోల్లుమల్ల రవీందర్, కార్యకర్తలు, మరియు అభిమానులు,రాకం అనిల్ కుమార్, కొప్పుల భాస్కర్, తరల సంజీవ్, జిల్లాల నాంపెల్లి, కృష్ణ, రాజు, పార్టీ నాయకులు, బొల్లుమల్ల వెంకటేష్, గాజుల జేరాజు,నిలుగొండ దశరథ%శీ% తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు...

- నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతనే అభివృద్ధి జరిగింది,
- సబ్బండ వర్గాలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఎవరి పాలయే,
- ఇంటికొక ఉద్యోగం ఇటువాయే,
- మీ ఓటు బిజెపికి వేసి గెలిపించండి,
- దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు



దుబ్బాక/సిద్దిపేట,నవంబర్ 03(అక్షరం న్యూస్)

పద్మ నాభుని పల్లి, తిమ్మాపూర్ గ్రామలలో ఒక్క దళితునికి కూడా దళిత బంధు అందలేదని రఘునందన్ విమర్శించారు.దుబ్బాక మండలం లోని పద్మ నాభుని పల్లి, తిమ్మాపూర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారంనిర్వహించారు.నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతనే అభివృద్ధి కార్యక్రమాలు జరిగిందని తెలిపారు అసెంబ్లీలో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎన్నోసార్లు ప్రస్తావించానని దానివల్లే దుబ్బాకలో నూతన బస్టాండ్ 100 పడకల ఆసుపత్రి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. దుబ్బాకలో బిజెపి పార్టీ గెలవకముందు భూంపల్లి అక్బర్ పేట మండలం ఏర్పాటు చేస్తామని ఎన్నోసార్లు చెప్పారు కానీ బిజెపి పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతనే అక్బర్ పేట భూంపల్లి మండలం కళ సాకారం అయిందని స్పష్టం చేశారు అదే కాకుండా ప్రతి గ్రామాన తా రోడ్డు వేసి అభివృద్ధికి బాట వేశానని అభివృద్ధి కాలేదు అన్న వాళ్లకి సమాధానం కనబడతలేదా ఐఓసీ భవనం, దుబ్బాక బస్టాండ్, డబుల్ బెడ్ రూములు, వంద పడకల ప్రభుత్వ హాస్పిటల్, ప్రభుత్వ హాస్పిటల్ లో సిబ్బంది లేకుంటే మంత్రి హరీష్ రావుకి సిబ్బంది ఇబ్బందిగా ఉందని కోరడంవలనే ఈరోజు 70 మంది సిబ్బందితో ప్రభుత్వం స్పందించి నియామకాలకు మార్గం సులువైంది.

కేసీఆర్ కి బీసీలను సీఎం చేసే దమ్ముందా? అని ప్రశ్నించారు. ముదిరాజ్ లకు ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కేటాయించని కేసీఆర్.. ప్రతిపక్షాలను మాత్రం విమర్శించడం బాగా తెలుసని ఎద్దేవా చేశారు.కళాకారుడా ని పాటలతో దళిత బందు ఎదని ప్రశ్నించు అన్నారు.పద్మనాభం పల్లి గ్రామాన్ని అధికార పార్టీ కి చెందిన ఓ ప్రజా ప్రతినిధి దత్తత తీసుకుని అభివృద్ధి మరిచారన్నారు.1600కోట్లతో మెదక్ ఎల్కతుర్తి జాతీయ రహదారి ని తీసుకోచ్చామన్నారు.. రైతులకు క్రాప్ లోన్ మాఫీ చేస్తామని చెప్పి మోసంకెసిఆర్ మోసం చేసారన్నారు. తిమ్మాపూర్ లో డబల్ బెడ్ రూమ్ లు పంచిన ఘనత రఘునందన్ రావు దే అన్నారు.కొత్త ప్రభాకర్ రెడ్డి ని గెలిపిస్తే సిద్ధిపేట పెత్తనమే దుబ్బాక లో ఉంటుందన్నారు.రేషన్ కార్డు, కొత్త పింఛన్ల కోసం అసెంబ్లీ లో ప్రశ్నించమన్నారు.గ్రామాలలో మద్యం ఎరులై పారుతుందాన్నారు.కెసిఆర్ పాలనలో లిక్కర్ ఆదాయం 50,000వేల కోట్లకు పెరిగిందన్నారు. సబ్బాండ వర్గాల పోరాటం తో తెలంగాణ తెచ్చుకుంటే ఒక్కరికి కొలువు ఇవ్వలేదన్నారు. బీసీ బందు బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇచ్చి అసలైన అర్హులను మోసం చేసారన్నారు.ఈ ఎన్నికల్లో ఎవరు డబ్బులిచ్చిన కాదనకండని ఓటు మాత్రం తనకే వేయాలని రఘునందన్ ప్రజలను కోరారు. ప్రశ్నించే గొంతును అసెంబ్లీకి పంపితే సమస్యలపై పోరాటం జరుగుతుందని.. దొరల పాలనలో మన్నుతిన్న పాముల్లా తయారు అయిన నేతలని ఎన్నుకుంటే మిగిలేది బానిస బతుకులు అని వివరించారు.తాను చేసిన అభివృద్ధి గుర్తించి గెలిపించాలని రఘునందన్ ఓటర్లను కోరారు..

## బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం : జడ్పీటిసి కడతల రవీందర్ రెడ్డి



దుబ్బాక/సిద్దిపేట,నవంబర్ 03(అక్షరం న్యూస్)

దుబ్బాక మండలం దుండగులు చేతిలో హత్యా యత్నంలో బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాబట్టి ప్రతి కార్యకర్త తానే ఎమ్మెల్యే అభ్యర్థి అనుకుని ప్రచారం నిర్వహించాలని దుబ్బాక మండల ఎన్నికల పరిశీలకులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యెల్లు రవీందర్ రెడ్డి, దుబ్బాక జెడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డి సూచించారు. దుబ్బాక మండల పరిధిలోని చీకొడ్, కమ్మర్ పల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దుబ్బాక ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పై స్వల్ప ఓట్ల మెజారిటీతో గెలిచిన బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ రావు దుబ్బాక నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. రెండు పర్యాయాలు మెదక్ ఎంపీగా గెలిచి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. గతంలో జరిగిన తప్పులను చేయకుండా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ప్రజలు ఇతర పార్టీల నాయకులు చెప్పే మాయమాటలు విని మోసపోవద్దని అన్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చీకోడ్ సర్పంచ్ తౌడ శ్రీనివాస్, ఎంపీటీసీ లచ్చుమ్మగారి రాంరెడ్డి, దుబ్బాక మండల అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, నాయకులు కొత్త కిషన్ రెడ్డి, గంభీర్ పూర్ మాజీ సర్పంచ్ పర్శరాములు, మైనార్టీ మండల అధ్యక్షుడు మహ్మద్ మక్బూల్, పలు గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రచారానికి బ్రహ్మరథం పట్టిన హరిపురం ప్రజలు



ఓదెల /పెద్దపల్లి నవంబర్ 03 (అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరామరావు గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ప్రజలంతా భారీ ఎత్తున బ్రహ్మరథం పట్టారు ఈ సందర్భంగా ఐలయ్య ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు చేరడంతోటి దాదాపు కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అయిందని అన్నారు ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ విజయ రమణారావు కాంగ్రెస్ పార్టీ గెలిపి ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలని అహంకార అధికార పార్టీని గద్దె దించడానికి ప్రతి ఒక్కరు ఒక సైనికులాగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అధికార పార్టీ నాయకులు మళ్లీ మోసం చేయడానికి మీ దగ్గరికి వస్తున్నారని వాటిని తిప్పి కొట్టాలని అన్నారు తెలంగాణ ఉద్యమకారుల సత్తా ఏమిటో పెంచాలని తెలియజేశారు మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ నాయకులు బైర్ రవి భాస్కర్ రెడ్డి ఆళ్ల సుమన్ రెడ్డి సోషల్ మీడియా కోఆర్డినేటర్ రెడ్డి రజనీకాంత్ నాగపురి రవి పడాల రాజు అంబాల కొమురయ్య చింతం కుమార్ స్వామి కటుకూరి సమ్మిరెడ్డి సంతోష్ భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు

## భారత సతీష్ కు డాక్టరేట్...



హనుమకొండ /నవంబర్ 03,అక్షరం న్యూస్.

బొల్లికుంట వాగ్దేవి కళాశాల ఈసిఈ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ భారత సతీష్ సమర్పించిన గ్రంథానికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు జేఎన్టీయూ పరీక్షల మూల్యాంకన సంచాలకులు వెంకటేశ్వరరావు తెలిపారు. "డిజైన్ ఇన్ పవర్ లిమిటెడ్ స్కేలింగ్ రిజిమ్ ఫర్ ఏ ఏ ఎం ఎస్ ర్యామ్ సెల్స్ యూజింగ్ ఫిన్ ఫిట్ టెక్నాలజీ" అనే అంశంపై సతీష్ ఈ పరిశోధన పూర్తి చేశారు. ఈ డాక్టర్ రేటును ఇటీవల మరణించిన తన భార్య శ్రీదేవికి అంకితం చేశారు.

## పరామర్శ..



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్-03(అక్షరం న్యూస్)**

గంభీరావుపేట మండలం శ్రీగాద గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు అన్నమనేని రామ్మోహన్ రావు అత్తమ్మ గౌరినేని వజ్రమ్మ గురువారం రోజున ఉదయం మరణించడంతో శుక్రవారం ముస్తా బాద్ మండల ప్రజాప్రతినిధులు శ్రీగాద కు వారి ఇంటికి వెళ్ళి మాణిక్యరావు ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు .పరామర్శించి న వారిలో జడ్పిటిసి గుండం నర్సయ్య, రైతు బంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు,, పోతుగల్ సింగిల్ విండో చైర్మన్ తన్నీరు బాపురావు సెస్ డైరెక్టర్ సందు పట్ల అంజి రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చీటీ వెంకట నర్సింగరావు , మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తుల అంజయ్య రాజం రాజేశం యాదవ్ సోషల్ మీడియా వారియర్స్ పరిధిపేట వెంకటేష్ నల్లచారి, జంపెల్లి దేవయ్య పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్

### ఏకగ్రీవంగా ఆమోదం తెలుపుతున్న కుల సంఘాలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్/నవంబర్-03(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో బట్టు కుర్మా సంఘము, కల్వకుంట్ల తారకరామారావు గారికి, మద్దత్తుగా భారీ మెజార్టీతో ఓటు వేసి గెలిపిస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు,అనంతరం బీ ఆర్ ఎస్ పార్టీ మ్యానిఫెస్టో విడుదల చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను గత పదేండ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారాని అన్నారు.మరోసారి భారీ మెజార్టీతో కేటీఆర్ ను గెలిపించాలని ప్రజలను కోరారు.ఎన్నికలు రావడంతో కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాయమాటలు చెబుతున్నారని, వారిని నమ్మి మోసపోవద్దన్నారుఈ కార్యక్రమంలో గూడెం బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ లు సింగిల్ విండో చైర్మన్ తన్నీరు బాపురావు , మాజీ ఏ ఎం సి చైర్మన్ బత్తుల అంజయ్య జడ్పీటీసీ గుండం నర్సయ్య ,రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు ,ఏ ఎం సి చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్ , సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు భోంపెల్లి సురేందర్ రావు ,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చీటి నర్సింగా రావు ,మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య ,మాజీ ఏ ఎం సి చైర్మన్ అంజన్ రావు మజీ సర్పంచ్ అవునూర్ ఎల్లం ,ఎంపీటీసీ బొప్పా శ్రీదర్, ఉప సర్పంచ్ శాడా శ్రీనివాస్, తాటిపల్లి శంకర్,గ్రామ శాఖ అధ్యక్షుడు కిషన్ , మాజీ ఏ ఎం సి డైరెక్టర్ కోలా పర్శారాములు గౌడ్, మహిళా నాయకురాల కుర్ర సావిత్రి తిరుపతి పార్టీ నాయకులు బట్టుకుర్మా సంఘ సభ్యుల మహిళలు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హ్యాట్రిక్ విజయమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రచార హోరు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్-03(అక్షరం న్యూస్)

ఎన్నికలు సమీపిస్తున్న వేళ భారత రాష్ట్ర సమితి పల్లె, ప్రాంతాల్లో ప్రచార జోరు పెంచింది. తొమ్మిదినరేళ్ల ప్రగతిని వివరిస్తూ బీఆర్ఎస్ నేతలు మరోమారు అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరుతున్నారు. పొరపాటున విపక్షాలకు అవకాశమిస్తే రాష్ట్ర పురోగతి అంధకారమేనని హెచ్చరిస్తున్నారు. హ్యాట్రిక్ సాధించి అధికార పీఠం కైవసం చేసుకునేలా ఇంటింటికి వెళుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు.ఈ క్రమంలోఎన్నికల ప్రచారంలో భాగంగా ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా గ్రామంలో ముదిరాజ్ సంఘము కల్వకుంట్ల తారకరామారావు కు, మద్దత్తుగా భారీ మెజార్టీతో ఓటు వేసి గెలిపిస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు,ఈ కార్యక్రమంలో సేవాలాల్ తాండ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ లు ఏ ఎం సి చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్ , మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య , మాజీ ఏ ఎం సి చైర్మన్ యాది మల్లేష్ ,చందర్ , ఫ్యాక్స్ డైరెక్టర్ కట్ట బాపురావు ,గ్రామ శాఖ అధ్యక్షుడు రెడ్డి నాయక్, ఉపసర్పంచ్ మహేష్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ముదిరాజ్ సంఘం సభ్యులు మహిళలు సేవాలాల్ తాండ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గెలుపే లక్ష్యంగా జోరందుకున్న బిఆర్ ఎస్ ప్రచారం..

ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలి - మేడిదరజిత



మహబూబాబాద్/పెద్దవంగర/నవంబర్03/ అక్షరం న్యూస్/. ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిఆర్ఎస్ పార్టీ ప్రచారం జోరుగా సాగుతుంది. గ్రామ సర్పంచ్ మేడిద రజిత సమ్మన్న అధ్యక్షతన ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి ఎర్రబెల్లి తోనే సాధ్యమవుతుందని, ఎర్రబెల్లికి ప్రత్యామ్నాయం ఉండబోదని మరోసారి గెలిపించి పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో భాగంకావాలని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ కమిషన్లకు పరిమితిమయ్యిందని, పక్క రాష్ట్రమైన కర్ణాటకలో గెలిచి ఉచిత కరెంటు, ఉచిత బస్సు సౌకర్యం అని నమ్మబలికి గెలిచిన తర్వాత మొహం చాటేస్తున్నారని అనిఅన్నారు. బిఆర్ఎస్ వల్లనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి జరిగిందని మరోసారి బి ఆర్ఎస్ ను గెలిపించి హ్యాట్రిక్ విజయనందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు రామ్ రెడ్డి, ఉప సర్పంచ్ చిన్ని, ఇన్చార్జి సురేష్,ఎంపిటిసి మౌనిక అశోక్ ,కార్యదర్శి నునావత్ ఉపేందర్, రైతు కోఆర్డినేటర్ కర్ణాకర్, వార్డ్ మెంబర్లు ధరావత్ కొరియా, సంపత్, రమా ,వెంకన్న బిచ్చ విజయ్ యూత్ సభ్యులు దేవేందర్ శ్రీకాంత్ యాకయ్య భాష తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన తుమ్మల....




ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్ / నవంబర్3 అక్షరం న్యూస్ :/

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తొలి నామినేషన్ దాఖలైంది. ఖమ్మం నుంచి కాంగ్రెస్ తరపున బరిలోకి దిగిన తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ వేశారు . ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆశీస్సులతో నామినేషన్ దాఖలు చేశానని అన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ గెలిపించి సోనియాగాంధీ రుణం తీర్చు కోవాలని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉన్న ఆరు గ్యారంటీలతో ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. నిరంకుశ అవినీతి పాలనకు వ్యతిరేకంగా ఖమ్మం జిల్లాతో పాటు యావత్ తెలంగాణ ప్రజానీకం చారిత్రిక తీర్పు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సాదు రమేష్ రెడ్డి, కార్పొరేటర్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ భూక్య గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

## షర్మిల మద్దతుతో కాంగ్రెస్ బలం రెట్టింపు....పొంగులేటి ప్రసాద్ రెడ్డి..



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ నవంబర్ 3 అక్షరం న్యూస్ :/ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటిచడంతో కాంగ్రెస్ బలంరెట్టింపు అయిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. షర్మిల మద్దతు ప్రకటించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ముందునుండీ షర్మిల పాలేరు నియోజకవర్గం నుండి పోటీ చేస్తానని చెప్పిందని, కానీ కేసీఆర్ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలంటే తాను కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడమే సమంజసమనినిర్ణయించుకునంట్లు ప్రకటించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం పరితపించే వైఎస్ కుటుంబం ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వారికి ఎప్పుడూ వ్యతిరేకంగానే ముందుకు సాగుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపినందుకు షర్మిలకు ప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దరావత్ బాబు, దరావత్ రూప్ సింగ్, నాగళ్ల శ్రీనివాసరావు, గుడిచుట్టూ వెంకన్న, హరినాథబాబు, పాపా తదితరులు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి..చెరుకుపల్లి నాగేశ్వరావు బి.ఎస్.పి జిల్లా ఉపాధ్యక్షులు



ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్ / నవంబర్ 3 అక్షరం న్యూస్ :/

ఖమ్మం జిల్లాలో ఉన్న ఐదు అసెంబ్లీ నియోజకవర్గ స్థానాలలో బిఎస్ పి అభ్యర్థులను గెలిపించాలని ఖమ్మం నగరంలోని రమణ గుట్టలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జనాభాలో 52 శాతం ఉన్న బీసీ సమాజానికి సుమారు 60 నుండి 70 అసెంబ్లీ నియోజకవర్గ సీట్లు కేటాయిస్తామని బి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు ఇప్పటికే ప్రకటించడం జరిగింది. ఇచ్చినమాట ప్రకారం ఖమ్మం జిల్లాలో జనరల్ స్థానాలైనా ఖమ్మం మరియు పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ స్థానాలకు బిసి అభ్యర్థులను నిలబెట్టడం జరిగింది. కావున ఆయా నియోజకవర్గాలలో ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ మత మైనారిటీలు మరియు అగ్రవర్ణ పేదలు కలిసి ఈ సారి బహుజన్ సమాజ్ పార్టీ నిలబెట్టిన బిసీఅభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పార్టీ గెలుపుకు అహర్నిశలు కష్టపడి పనిచేసి పార్టీ అభ్యర్థులను అసెంబ్లీకి పంపాలి అని అన్నారు.బి.యస్.పి పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య, ఉచిత వైద్యం, నిరుద్యోగులకు ఉపాధి కల్పన తో పాటు భూమిలేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఒక ఎకరం భూమిని పంచి పెడతామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు, జిల్లా కార్యదర్శి పల్లెపొంగు విజయ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సుభాష్ చంద్రబోస్, బచ్చలకూరి బాలరాజు,ఖమ్మం అసెంబ్లీ అధ్యక్షులు నాగేశ్వరావు,పాలేరు నియోజకవర్గ నాయకులు జిన్నేక రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సాయుధ బలగాలతో సమావేశం నిర్వహించిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి



కరీంనగర్ జిల్లా బ్యూరో,03 నవంబర్ (అక్షరం న్యూస్):

కరీంనగర్ కమిషనరేట్ ట్రైనింగ్ సెంటర్ నందు జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహించుటకు వచ్చిన కేంద్ర సాయుధ బలగాలతో శుక్రవారం నాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రక్రియకు సమయం తక్కువగా ఉన్నందున రెట్టించిన ఉత్సాహం తో పని చేయాలన్నారు. జిల్లా లో వున్న సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తామన్నారు. ఫ్లాగ్ మార్చ్ లో స్థానిక ప్రజలతో మాట్లాడి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా విధులు నిర్వహించుటకు సహకరించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో విధులు కేటాయించ బడుతాయని ఎన్నికల వేళ అట్టి ప్రాంతాలను సమస్యాత్మక ప్రాంతాలుగా నిర్ణయించుటకు గల కారణాలు తెలుసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల గొడవలు సృష్టించి, అల్లర్లు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ప్రజలను లేదా ఓటర్లను ప్రభావితం చేసే సంఘవిద్రోహ వ్యక్తుల గురించి పూర్తి సమాచారం సేకరించుకొని, అవసరమైతే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. వాహన తనిఖీ విధుల్లో పాల్గొన్నపుడు, ప్రతి వాహనాన్ని, పోలీస్ వాహనాలు, ప్రభుత్వ వాహనాలన్నిటిని సైతం వదల కుండా క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. విధులు నిర్వహించటంలో పూర్తి స్వేచ్ఛను కలిపిస్తామన్నారు. ఎన్నికల ప్రక్రియ నిస్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణం లో ముగిసేలా తీసుకునే చర్యల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాఫ్ అసిస్టెంట్ కమాండెంట్ లు మురుగవేల్, అనుజ్ కుమార్ ,సంజయ్ కుమార్, ఏసిపి (ఏఆర్ ) సి. ప్రతాప్, కాఫ్ ఇన్స్పెక్టర్ లు విపిన్ సింగ్ , అభయ్ సింగ్ మరియు కమిషనరేట్ లోని ఆర్ ఐ కుమారస్వామి, సురేష్, ఇన్స్పెక్టర్ నాగార్జున రావు, ఎస్సై లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల ప్రచరణ నిమిత్తం కరపత్రం ఆవిష్కరణ. డాక్టర్ కె వి కృష్ణారావు.....



ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్ / నవంబర్ 3 అక్షరం న్యూస్ :/

తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల ప్రచరణ నిమిత్తం కరపపత్రాన్ని స్థానిక తెలంగాణ ఉద్యమకారుల జిల్లా కార్యాలయంలో డాక్టర్ కేవీ కృష్ణారావు నాయకత్వంలో ఆవిష్కరించడం జరగింది. ఈ సంధర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో పార్టీల మేనిఫెస్టోలలో కాంగ్రెస్ పార్టీ ఒక్కటే ఉద్యమకారుల పట్ల చిత్తశుద్ధి ప్రదర్శించి ప్రతి తెలంగాణ ఉద్యమకారులకు 250 చ,, గజాలు ప్రకటించింది, దీన్ని ఉద్యమకారులుగా స్వాగతిస్తున్నాము . తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ కావునా ఆమెకు కృతజ్ఞత భావంతో రిటర్న్ గిఫ్టుగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టాలని ఉద్యమకారులు కాంక్షిస్తూన్నారు. రెండు సార్లు అధికారంలో ఉన్న కేసీఆర్ తెలంగా ఉద్యమకారులను విస్మరించారు. కావునా తెలంగాణ రాష్టంలో సామాజిక న్యాయం కోసం ప్రతిపౌరుడు కాంగ్రెస్ పార్టీకి ఓటు వెయ్యాలని మనవి . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జిల్లా కన్వీనర్ బచ్చాల పద్మాచారి ఉద్యమకారులు మస్తాన్, నరసింహరావు, మీరా, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి షాక్...




ఖమ్మం జిల్లా / రఘునాథపాలెం మండలం / నవంబర్ 3 అక్షరం న్యూస్ :/

.తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు.

ఖమ్మం నియోజవర్గం రఘునాథపాలెం మండలంలో కోయచలక గ్రామ ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు ఎంపీటీసీ బలుసు సుజాత రేగుల చాలక మాజీ ఉప సర్పంచ్ ఎండపల్లి సత్యం, వార్డ్ మెంబర్లు అమర అప్పారావు మాదంశెట్టి హనుమంతరావు, మేడి కరుణ, పలుకుటుంబాలు ఖమ్మం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థితుమ్మల నాగేశ్వరరావుసమక్షంలో కాంగ్రెస్, లో చేరారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీ వలన పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని అని అన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ నాగుల మీర, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ సెంటర్లను పరిశీలించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి




కరీంనగర్ జిల్లా బ్యూరో,03 నవంబర్ (అక్షరం న్యూస్):

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా శుక్రవారం నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైనందున కరీంనగర్ మరియు చొప్పదండి నియోజకవర్గ నామినేషన్ సెంటర్లను శుక్రవారం నాడు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి పరిశీలించారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో గల నామినేషన్ సెంటర్ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో పోలీస్ పరంగా తీసుకున్నటువంటి చర్యలను ఆయన మీడియా ముఖంగా తెలిపారు. నామినేషన్ సెంటర్ కు అభ్యర్థు లతో వచ్చే నాయకులను కట్టడి చేయడానికి 100 మీటర్ల దూరంలో బారికేడ్లు ఏర్పాటు చేసామన్నారు. అభ్యర్థితోపాటు నలుగురికి మాత్రమే సెంటర్లోకి వెళ్లేందుకు అనుమతి కలదని తెలిపారు. నామినేషన్ సెంటర్ల వద్ద కూడా డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లను ఏర్పాటుచేసి అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసే లోపలికి పంపేలా చర్యలు తీసుకున్నామన్నారు. నామినేషన్ సెంటర్ల వద్ద ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల ద్వారా నామినేషన్ ప్రక్రియలో భద్రతా చర్యలు పర్యవేక్షిస్తామన్నారు. ప్రశాంత వాతావరణంలో అభ్యర్థులు నామినేషన్లు వేసుకునేలా భద్రత చర్యలు చేపట్టడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. రానున్న రోజుల్లో నామినేషన్లు వేసే అభ్యర్థుల సంఖ్య పెరగనున్నందున అందుకు తగినట్లుగా సిబ్బందిని పెంచి భద్రత మరింత పటిష్టం చేస్తామన్నారు. అల్లర్లు గొడవలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు వేసుకునేలా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఇందుకు జిల్లా ప్రజలు, మీడియా సహకరించాలని కోరారు.

## నా కళ్ల ముందే కాంగ్రెస్ గెలుపు... నా మెజారిటీ కనబడుతుంది. పొంగులేటి

- పాలేరులో నాకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కి అధికారం ఖాయం.
- మీ దగ్గర దోచుకున్న డబ్బే మీకు పంచేందుకు కందాల సిద్ధమయ్యాడు.
- అవి మీరేతీసుకొని హస్తానికి ఓట్లు వేయండి.
- కూసుమంచి మండలం ఎన్నికల ప్రచారంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి.



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 3 అక్షరం న్యూస్ :/

నా కళ్ల ముందే తెలంగాణలో కాంగ్రెస్ గెలుపునా మెజారిటీ కనబడుతుంది. ప్రజల ఆశీస్సులు, దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలంలోని మునిగేపల్లి, అగ్రహారం, నేలపట్ల, వెంకటాపురం, కోక్యాతండా, లోక్యా తండా, తురకగూడెం, కిష్టాపురం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన పొంగులేటికి ప్రతి గ్రామంలోనూ డప్పు చప్పుళ్లు, కోలాటం నృత్యాలతో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ఎన్నికలు దగ్గరపడుతున్నా కొద్ది బీఆర్ఎస్ పార్టీ అధికారానికి దూరమవుతూ వస్తుందని విమర్శించారు. ప్రజల ఆశీస్సులు, దీవెనలతో పాలేరులో తానురాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టబోతుందన్నారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని జోస్యం చెప్పారు.

ఇందిరమ్మ రాజ్యం వచ్చాక సోనియమ్మ ప్రకటించిన ఆరు హామీలను అమలు చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికలు అనగానే బీఆర్ఎస్ పార్టీ నేతలు డబ్బు సంచులతో బయలుదేరారని విమర్శించారు. అదే కోవలో కందాల కూడా డబ్బులతో పాలేరు వాసులను మభ్యపెట్టేందుకు సిద్ధమయ్యాడని విమర్శించారు. అవి మీవే... వాటిని తీసుకొని హస్తానికి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కేసీఆర్... పాలేరులో కందాల చెంప చెల్లుమనిపించేలా తీర్పుండాలన్నారు. దళితులను, బీసీలను, గిరిజనులతో పాటు అన్ని వర్గాల వారిని మభ్యపెట్టిన హీనుడు కేసీఆర్ అని విమర్శించారు. మహిళలకు, వృద్ధులకు, నిరుద్యోగులకు, వికలాంగులకు, రైతులతో పాటు అన్ని వర్గాల వారికి న్యాయం ఇందిరమ్మ రాజ్యంలో తప్పకుండా జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవిలో ఉన్నవారు, మరికొంతమంది నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, రాయల నాగేశ్వరరావు, రాంరెడ్డి చరణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ కు మంచి చేసింది సిఎం కేసీఆర్..

- మానవీయ కోణంలో ఆలోచన చేసే మనసున్న మారాజు సీఎం కేసీఆర్.
- కాంగ్రెస్ ను నమ్మితే అరిగొస తప్పదు.
- నా ఆడబిడ్డల ఆరోగ్య రక్షణ కోసం మెడికల్ కళాశాలను ప్రారంభింపజేశా.
- ఆరు నెలలకు ఒకసారైనా మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి.
- ఎన్నికల్లో ఆదరించండి కార్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.
- రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 3/అక్షరం న్యూస్:

తెలంగాణ కు మంచి చేసింది సిఎం కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచన చేసే మనసున్న మారాజు సీఎం కేసీఆర్ రని రామగుండం శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.శుక్రవారం సాయంత్రం నుండి రాత్రి వరకు పాలకుర్తి మండలం వెంనూర్, తక్కళ్ళపల్లి, పాలకుర్తి గ్రామాల్లో ప్రజా అంకిత యాత్రలో భాగంగా నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో రామగుండం ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ తో పాటు ఎన్నికలు ఇంచార్జ్ నారదాసు లక్ష్మన్ రావు, నాయకులు కౌశిక హరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ను నమ్మితే అరిగొస పడుతామని అన్నారు.ఈ ప్రాంత ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలువాలని మీ రుణం తీర్చుకోవడానికి మెడికల్ కళాశాల ఎర్పాటు చేయుంచానని అన్నారు. జిల్లా కెంద్రాల్లో మెడికల్ కళాశాలలు ప్రభుత్వం మాంజూరు చేసిన సందర్భంలో సిఎం కేసీఆర్ ని ఓప్పించి మెప్పించి మెడికల్ కళాశాలను 500 కోట్ల తో ప్రారంభించి కార్పోరేట్ వైద్యం పేద కుటుంభాలకు అందుబాటులోకి తెచ్చామన్నారు.నా ఆడబిడ్డలంతా ఆరోగ్యాల పట్ల శ్రద్ధ వహించాలని నా కుటుంబంలో జరిగిన విధంగా మరే కుటుంభంలో జరుగవద్దన్నారు. 6నెలలకోసారి మహిళలు వైద్య పరిక్షలు చేయుంచు కోవాలనీ మెడికల్ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ పేరిట పథకం తీసుకువచ్చిందన్నారు. రామగుండం లో జరిగిన అభివృద్ధి చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గమైన ప్రచారాలు చేస్తుందన్నారు తెలంగాణ భవితకు భరోసా గా సబ్బండ వర్గాలు లబ్ధి చేకూరేలా టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రూపోందిచారని ప్రజా ఆమోద యోగ్యమైన మేనిఫెస్టోలో ప్రకటించిన దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజహిత మ్యానిఫెస్టో రూపొందించారని

రైతు బంధు ఎకరాకు ఏడాదికి రూ.16,000, తెల్ల కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా పథకం, ఒక కుటుంబానికి 4000 రూపాయలు భీమా చెల్లించి ఐదు లక్షల రూపాయల బీమాసౌకర్యం కల్పన,తెలంగాణ అన్నపూర్ణ పథకం ద్వారా ప్రతి రేషన్ కార్డు దారునికి సన్న బియ్యం పంపిణీ, ఆసరా పింఛన్లు రూ.5 వేలకు పెంపు, వికలాంగుల పింఛన్ 6 వేలకు పెంపు,సౌభాగ్య లక్ష్మీ పథకం అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ.3 వేలు అర్హులైన లబ్ధిదారులకు రూ. 400 రూపాయలకే సిలిండర్ ఆరోగ్యశ్రీ పరిమితి 15 లక్షలకు పెంపు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరు మళ్లీ తమకు మద్దతూగా నిలువాలనీ కారు గుర్తు కు ఓటు వేసిగెలిపించాలన్నారు. వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి,సర్పంచ్ కొల లత,దుర్గం జగన్, మండల బీ.ఆర్.ఎస్ అధ్యక్షులు ఇంజపురి నవీన్, కుమార్,నాయకులు అల్లం రాజన్న,గూళ్ల శ్యాం, కొంరయ్య,మాదాసు అరవింద్,శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ,చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని విజవంతం చేయండి



కరీంనగర్ /చిగురుమామిడి/ నవంబర్ 03 /అక్షరం న్యూస్

చిగురుమామిడి మండలంలోని, నవాబు పేట్, గాగి రెడ్డి పల్లె, ఓగులాపూర్, ఇందుర్తి, గునుకుల పల్లె, లంబాడి పల్లె, సీతారాంపూర్ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీష్ కుమార్, శనివారం జరిగే ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి గికురు రవీందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం రోజు బిఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షులు మామిడి అంజయ్య అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా వారు హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. చిగురుమామిడి మండలము, మరియు నియోజకవర్గ అభివృద్ధి మరింత రెట్టింపు అవ్వాలంటే మన అభ్యర్థి మళ్ళీ గెలవాలని. ఆయనని గెలిపించె బాధ్యత మనందరిపైన ఉందని అన్నారు. ప్రతిపక్షాలు చెప్పే అబద్దలని ఎక్కడిక్కడ తిప్పి కొడుతూ మన ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకలాని, ప్రతి గడపగడపకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణరెడ్డి, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రైతుబందు సభ్యులు సాంబారి కొమురయ్య,మండల రైతు బంధు సమితి అధ్యక్షులు పెనుకుల తిరుపతి,వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అందె సుజాత,మాజీ మండల పార్టీ అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి,సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు జక్కుల రవీందర్, సర్పంచ్ బోయిని శ్రీనివాస్,సన్నీళ్ల వెంకటేశం,గ్రామశాఖ అధ్యక్షులు కలువల సంపత్ రెడ్డి నాయకులు అందె పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిగురుమామిడి జెడ్పిటిసి జన్మదిన వేడుకలు



కరీంనగర్ /చిగురుమామిడి/ నవంబర్ 03 /అక్షరం న్యూస్బీ

చిగురుమామిడి మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో చిగురుమామిడి జడ్పిటిసి గీకురు రవీందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేపించి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జిల్లా నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు తిరుపతి, వైస్ ఎంపీపీ బేతిరాజి రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు అందే సుజాత, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అంజయ్య సర్పంచ్ రవి, బోయినీ శ్రీనివాస్,సన్నీల వెంకటేశం, పార్టీ ప్రధాన కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అందే పోచయ్య, పార్టీ నాయకులు నాగెల్లి రాజిరెడ్డి, చెల్పురి విష్ణుమాచారి, బుర్ర తిరుపతి, పెసరు శ్రీనివాస్ వివిధ గ్రామల శాఖ అధ్యక్షులు, మాల సంఘం అధ్యక్షుడు బోల్లుమల్ల రవీందర్, కార్యకర్తలు, మరియు అభిమానులు,రాకం అనిల్ కుమార్, కొప్పుల భాస్కర్, తరల సంజీవ్, జిల్లాల నాంపెల్లి, కృష్ణ, రాజు, పార్టీ నాయకులు, బొల్లుమల్ల వెంకటేష్, గాజుల జేరాజు,నిలుగొండ దశరథ%శీ% తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



కరీంనగర్ /చిగురుమామిడి/ నవంబర్03/ అక్షరం న్యూస్

చిగురుమామిడి మండల కేంద్రంలో మరియుఇందుర్తి, బొమ్మనపల్లి గ్రామాలలో సేర్ప్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిచారు.చిగురుమామిడిలో తహసీల్దార్ ఇప్ప నరేందర్,ఎంపిడిఓ మామిడాల నర్సయ్య, వ్యవసాయ అధికారి రంజిత్ రెడ్డి, ఏపీఎం మట్టెల సంపత్ వరిధాన్యం కొనుగోలును కేంద్రాన్ని ప్రారంభించారు.ఇందుర్తిలో విఓ అధ్యక్షురాలు బందెల మల్లవ్వ,బొమ్మనపల్లిలో విఓ అధ్యక్షురాలు కాంపెల్లి అరుణ ప్రారంభించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ ఇ నరేందర్ మాట్లాడుతూ రైతులు ధాన్యం ఆరబెట్టి తాలు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు.ప్రభుత్వ మద్దతు ధర “ఎ” గ్రేడ్ వడ్లకు 2203 రూపాయలు కామన్ గ్రేడ్ వడ్లకు 2183 రూపాయలు రైతులు మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీసీలు సత్యనారాయణ,వెంకటేశ్వర్లు,వెంకట మల్లయ్య, చిగురుమామిడి విఓ అధ్యక్షురాలు పోలోజు చైతన్య ఆయా గ్రామాల వివోఏలు, కమిటీ సభ్యులు రైతులు,హమాలీలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609